జిల్లెళ్ళ వారి వంశంలో భానోజీరామర్సు పంతులుగారు ఎంతో ప్రఖ్యాతి చెందిన మహానుభావులు, నిరతాన్నదాతగా ధర్మ ప్రభువుగా, వేదశాస్త్రాభిమానిగా విశ్వవిఖ్యాతి చెందారు. వీరిని పెద్ద పంతులుగారు అని పిలిచేవారు. వీరి పూర్వులు కామాయన విశ్వామిత్ర గోత్రులయిన మహారాష్ట్ర బ్రాహ్మణులు, మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతా న్నుండి వచ్చినవారు. వీరిలో యాబన్న పంతులు, కర్ణోయాబర్సు అనే వారు సుప్రసిద్ధులు. శ్రీ భానోజీరామర్సుగారి నివాసం పేరూరు. ఆనాడు పెద్దాపురం సంస్థాన పరిసరాలలో అసాధ్యంగా పరిణమించిన శిస్తు వసూలు కార్యక్రమాన్ని సుసాధ్యం చేసిన వీరి పూర్వీకుల ఘనతను గుర్తించిన 'నిజాం నవాబు' ఢిల్లీ పాదుషా వీరికి జమిందారిని ఇస్తూ "జబ్దతుల్ ఏకరాన్" "బాషిద్" "భాషియత్" వంటి బిరుదులతో సత్కరించారు. పంతులుగారి వితరణను గుర్తించిన "విక్టోరియా మహారాణి" పరిపాలనలోని అధికారులు వీరిని అనేక బిరుదులతో గౌరవించారు. అంతటి ఉదాత్త వ్యక్తి, వితరణశీలి, మహాజ్ఞాని, ఆధ్యాత్మికవేత్త అయిన భానోజీరామర్సు పంతులుగారి పేరిట శ్రీ కోనసీమ భానోజీరామర్సు కళాశాల ఆవిర్భవించింది. ఆ భానోజీరామర్సు పంతులుగారు మన 'రామర్సు' గారిని దత్త పుత్రునిగా స్వీకరించిన జిల్లెళ్ళ రామోజీ భానో గారి తండ్రిగారు.

**వివిధ పదవులలో :**

కళాశాల యేర్పడిన తర్వాత పాలకవర్గ ఆనువంశిక సభ్యులైన శ్రీ 'రామర్సు' ఉపాధ్యక్ష కోశాధికారి పదవులను నిర్వహించారు. ఆయన ఇతర విద్యా సంస్థలకు కూడ సహాయపడిన వితరణ శీలి.



Scanned with OKEN Scanner

కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాల, నర్సాపురం 'వై.యన్.యమ్' కళాశాలలకు ఆయన ఆర్థికంగా తోడ్పడ్డారు. పేరూరు ఉన్నత పాఠశాల నిర్మాణానికి కూడ ఉదారంగా విరాళమిచ్చారు.

విద్యా రంగానికి శ్రీ రామర్సు చేసిన గణనీయమైన సేవలకు గుర్తింపుగా ఆయనను రెండు పర్యాయములు ఆంధ్రవిశ్వవిద్యాలయము 'సెనేట్' సభ్యునిగా నియమించుకొని గౌరవించింది. ప్రజాస్వామ్యం పట్ల, విద్యా విధానంలో సనాతన విధానాలపట్ల అత్యంత విశ్వాసం గల శ్రీరామర్సు మూడవ పర్యాయం పట్టభద్రుల నియోజక వర్గం నుండి మరల సెనేట్ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1954 నుంచి జీవితాంతం శ్రీ రామర్సు ఈ పదవిలో ఉన్నారు.

**సాంఘిక సేవా కార్యక్రమాలలో :**

శ్రీరామర్సు పేరూరు గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా చాలా కాలం గ్రామానికి అమూల్యమైన సేవలందించారు. అల్లవరం నాన్ బ్లాక్ ఏరియా సమితి ప్రెసిడెంట్‌గా కూడ ఒక పర్యాయం ఎన్నికయ్యారు. అమలాపురం రోటరీక్లబ్‌కు శ్రీరామర్సు వ్యవస్థాపక అధ్యక్షులు.

**ఉత్తమ కృషీవలుడు :**

పేరూరు జమీన్‌దారుగార్కి పేరుకి తగినట్టు వ్యవసాయంపై అమితమైన శ్రద్ధాసక్తులు వుండేవి. ఖర్చుకి వెనకాడకుండా భారీయెత్తున సొంతంగా వ్యవసాయాన్ని పశుపోషణని పర్యవేక్షించేవారు. పశు ప్రదర్శనకు సంబంధించి ఆయనకు ఎన్నో బహుమతులు లభించాయి.

ఆయన అభిరుచిగల 'హార్టికల్చరిష్టు' కూడా. తన గృహ ప్రాంగణంలోని తోటల్లో ఆయన పెంచిన రకరకాల పూలమొక్కలు చూపరులను విశేషంగా ఆకట్టుకునేవి.

**క్రీడాభిమాని :**

రామర్సుగార్కి ఆటల పట్ల కూడా మక్కువ ఎక్కువే. ఆయన స్వయంగా సమర్థుడైన బేడ్మింటన్, టెన్నిస్ ఆటగాడు. పేరూరులో ఆయన ఆటల పోటీలను కూడా నిర్వహించేవారు.

**సనాతన ధర్మ పరాయణులు :**

ఆర్ష ధర్మాలను, ఆచారాలను ఆయన అభిమానించి అనుష్ఠించేవారు. అనునిత్యం తన యింట అభిషేకాలను, పూజలను జరిపించేవారు. దేవతార్చన కోసం వేతనాలిచ్చి పూజారులను పోషించేవారు. వేద పండితులచేత వేద పారాయణాన్ని పౌరాణికులచేత పురాణపఠనాన్ని నిర్వహింపజేసి చాలమంది భోక్తలను నిత్యం సంతుష్టులను చేసేవారు. వేదాలను చదువుకొనే పేద విద్యార్థులకు నెలవారీ ఉపకార వేతనాలను యిచ్చేవారు.

**రసహృదయులు :**

పేరూరు జమిందారుగా ప్రసిద్ధికెక్కిన శ్రీ రామర్సు వ్యక్తిగత జీవితం అత్యంత నిరాడంబరంగా గడిచింది. అహానికి దూరంగా, స్నేహానికి దగ్గరగా, ఆడంబరానికి చోటివ్వక ఆప్యాయతను ఆసరాగా చేసుకొని జనజీవనంలోకి చొచ్చుకుపోయిన జమిందారాయన. గొప్ప విద్యావేత్తగా, మానవతావాదిగా పేరొందిన శ్రీ పెద్దాడ రామచంద్రరావును కళాశాల తొలి ప్రిన్సిపాల్‌గా తీసుకురావడంలో శ్రీ రామర్సు శ్రద్ధ చూపారు. అంతేగాక విద్యారంగంలో తమదైన చరిత్రను సృష్టించిన కవులు, పండితులు, మేధావులుగా వన్నెకెక్కిన శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, శ్రీ కొల్లు పద్మనాభశాస్త్రి, శ్రీ వారణాశి రాఘవులు, శ్రీ పేరి సుందరరామయ్య, శ్రీ కూచిమంచి వెంకట సుబ్బారావు వంటి వారితో ఆలోచనలను పంచుకున్న అదృష్టశాలి శ్రీరామర్సు. సాహితీ పిపాసతో సాహిత్య ప్రపంచంలోని మేధావులను, కవులను పండితులను ఆదరించి వారి రచనా ప్రక్రియలకు జీవాన్ని పోసి, ప్రోత్సాహాన్నిచ్చిన ఆదర్శపురుషుడు శ్రీ రామర్సు. న్యాయమీమాంస శాస్త్రంలో నిష్ణాతులైన బ్రహ్మశ్రీ మరువాడ శంభన్న శాస్త్రిగారు ఆయన ఆస్థాన విద్వాంసులు. శ్రీ "మరువాడ శంభన్న శాస్త్రి" తాను తెలుగులోనికి అనువదించిన "పద్మపురాణము" అను గ్రంథాన్ని "శ్రీరామర్సు" గారికి అంకితమిచ్చారు. ఆధునిక కవిత్వంలో యువకులకు కోనసీమలో స్ఫూర్తినిచ్చిన 'కళాసాగర్' బిరుదాంకితుడు, మన కళాశాలలో చిరకాలం తెలుగు విభాగం అధిపతిగా పనిచేసిన "డాక్టర్ వక్కలంక లక్ష్మీపతిరావు" తాను రచించిన కావ్యం "పారిజాత సౌరభము" ను శ్రీరామర్సు వారికి అంకితమిచ్చారు.

**అజరామర కీర్తిధారి :**

శ్రీ కోనసీమ భానోజీ రామర్సు కళాశాల స్థాపకునిగా నిరక్షరాస్యుల పాలిటి జ్ఞానజ్యోతిగా, పాలకవర్గ సభ్యునిగా జీవితకాలం ఎన్నో సేవలందించిన శ్రీ రామర్సు ఇతర పాలకవర్గ సభ్యులతో ఎంతో స్నేహపూర్వకంగా మెలిగే వారట. 1969 జూన్ 27వ తేదీన సుమారు 50 ఏళ్ళ వయసులో ఆయన భౌతికంగా దూరమైనా ఆయన యశశ్శరీరం అజరామరం.



Scanned with OKEN Scanner

అమరు నమలాపురోపకంతమున యందు అందుజిల్లేళ్ళ భానుజీయనెడు పేర
విద్యలకు నాలవాలయై విప్రవరుల నొక జమీందారుడుండు మున్నుర్వీసురుడు
కునికి పట్టయి పేరూరు పనతమగుచు కవుల పాలిటి కాతడు కల్పవృక్ష
దాని వైభవమెన్నంగ దగినదగును మెల్ల కళలను బోషించెనిచ్ఛజేసి

– మహాకవి, పూర్వాంధ్రాస్థానకవి, కీ॥శే॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
(ఆంధ్రాభ్యుదయము, కావ్యం నుండి)

భానుజీరామర్సు పార్థివులక్షరూప్యముల వర్షమ్మున కంకురించెc
జివురుపెట్టెను గోనసీమc బ్రసిద్ధులౌ ధనదాతల యుదారతామహత్తc
గోరకింతబయ్యె మేరువులట్టి ప్రసాదరాజముల వాసమ్ముగాంచి
పుష్పించె విద్యాప్రబోధ ప్రవీణులౌ నాచార్యవరుల శ్రద్ధాధికతను
పరిమళంబులు దశదిశావధులు దాట మెఱసె స్వర్ణోత్సవాప్తి నిత్తఱిని రామ
భద్రరాజు నిష్కామ నిర్ణిద్రసేవ మాకళాశాల కల్పద్రుమప్రభావ

– కీ.శే. శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి

ఆ.వె. విద్య యెంత యున్న వితరణమున్నను వినయమున కతండు పేరు గాంచె !
మెత్తదనము చూసి మొత్తెడుజగతిలో గుణము చూచువారు కొద్దిమంది !

తే.గీ. ఈకళాశాల స్థాపించి యేబదేండ్లు దాటినను వన్నె లీనుచు తళుకు లొలుకు !
నవనవోన్మేషకళలతో నవక మంది బ్రహ్మవాణి అధ్యాపకవాణి పలుకు !

గేయం : వాణిహాసమ్ములో భానోజిరామర్సు మందహాసద్యుతుల్ సందడించుచు నుండు !
పలుకుపూబోణి అందెలఘలంఘులలలో పేరూర్ జమాందారుపేరు వినబడుచుండు !

– డా॥ వక్కలంక లక్ష్మీపతిరావు,
*Retd. Head of the Dept. of Oriental Languages, S.K.B.R. College.*

"పేరూరు జమీందారు గారు మిత భాషి, స్మితభాషి, మృదుస్వభావి. దయార్ద్ర హృదయులు. ఆయన వ్యక్తిత్వం అందరికీ ఆదర్శప్రాయం"

– శ్రీ పాలగుమ్మి సూర్యారావు, న్యాయవాది.

"పంచాయితీ ప్రెసిడెంటుగా అందరి కష్ట సుఖాలను తెలిసికొంటూ అందరితో ఆప్యాయంగా మాట్లాడేవారు. పొలం వెళ్లనిరోజు వుండేది కాదు. ఆయన పశు సంపద గురించి అందరూ గొప్పగా చెప్పుకొనేవారు"

– డా॥ శిష్టా లక్ష్మీ నరసింహ సోమయాజులు.



Scanned with OKEN Scanner

## వ్యవస్థాపక అధ్యక్షులు

# నడింపల్లి రామభద్రరాజుగారు

"నీ ధర్మం నీ సంఘం నీదేశం నీవు మరువొద్దు, జాతిని నడిపే నీతిని నిలిపిన మహనీయులనే మరవొద్దు." అన్నారు, ఒక ప్రబోధాత్మక చలన చిత్ర గీతంలో డా॥ సి. నారాయణరెడ్డి. అలాంటి మహనీయుల కోవకి చెందిన సజీవ ఉదాహరణం మన పాలకవర్గం అధ్యక్షులు నడింపల్లి రామభద్రరాజుగారు. మన కళ్ళ ముందున్న రాజుగారి గురించి మనకు అంతగా తెలియదు. కాని టంగుటూరి ప్రకాశం పంతులుగారు మొదలుకొని ఎన్.టి.రామారావుగారి వరకు ఎందరో ముఖ్యమంత్రులు, నాయకులు మెచ్చిన, వర్తమానంలో పద్మభూషణ్ డా॥ కొంగర జగ్గయ్య, స్థానిక శాసన సభ్యులు డా॥ మెట్ల సత్యనారాయణరావు వంటి ప్రముఖులు ప్రశంసిస్తున్న మహోన్నత వ్యక్తిత్వం రాజుగారిది. నీతికి, నిజాయితీకి ప్రతీక, మాట తప్పని మనిషి అయిన రాజుగారి జీవితం నుంచి ఈ తరం నేర్చుకోవలసిన ఆదర్శాలను పరికిద్దాం.

**బాల్యం - విద్యాభ్యాసం :**

9-11-1916 న కార్తీక పౌర్ణమి పర్వదినాన కోడూరుపాడులో శ్రీ నడింపల్లి రామభద్రరాజు జన్మించారు. ఆయన శ్రీమతి మంగమాంబాదేవీ నడింపల్లి సుబ్బరాజు దంపతుల తృతీయ పుత్రులు, నడింపల్లి సుబ్బరాజుగారు ప్రముఖ స్వాతంత్ర్యయోధులు. 1936 నుండి 2 $^{1}/_{2}$ సం॥రాలు జిల్లా బోర్డు అధ్యక్షులుగాను, 1937 నుండి 9 సం॥రాలు మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగాను, శ్రీ కోనసీమ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకి 20 సం॥రాలు అధ్యక్షులుగాను ఉన్నారు.

శ్రీ రామభద్రరాజు ప్రాథమిక విద్యాభ్యాసానంతరం మద్రాసు జి.యస్. ఉన్నత పాఠశాలలో స్కూల్ ఫైనల్ వరకు చదివారు.

**అపరాధ రుసుం కట్టడం - తప్పును అంగీకరించడమే !**

1940లో డిశంబరు 7వ తేదీన 53 యేళ్ల వయసులో నడింపల్లి సుబ్బరాజుగారు మరణించగా ఆయన తన నిర్ణయాన్ని ప్రకటించవలసిన వ్యక్తి సత్యాగ్రహం మీద రామభద్రరాజుగారి దృష్టి పడింది. 1941 జనవరిలో అప్పటి జాతీయ కాంగ్రెసు రాష్ట్ర కార్యదర్శి కళావెంకటరావుగారి ద్వారా వ్యక్తి సత్యాగ్రహం చేయడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేయగా మహాత్మాగాంధి ఆమోదించారు. 21-2-41న అల్లవరంలో సత్యాగ్రహవేదిక నుండి బ్రిటిషు వారినెదుర్కొనడానికి ఇతర సాధనాల కంటే సత్యాగ్రహమే మేలైనదని పిలుపునిచ్చి రామభద్రరాజుగారు అరెస్టయ్యారు. పిన్న వయస్కులు కావడం చేత కోర్టువారు కోర్టు లేచేవరకు మాత్రం రాజుగార్ని నిర్బంధించారు. అప్పుడు రాజుగారు తనకు విధించిన 100 రూ॥ల జరిమానా కట్టడానికి నిరాకరించి జైలు శిక్షకు సిద్ధమయ్యారు. ఆయన ఋజుత్వానికి మెచ్చిన కోర్టువారు ఆయనకు జైలు శిక్ష విధించలేదు. తను చెయ్యని తప్పుకు "జరిమానా" ఎందుకు కట్టాలని రాజుగారి సిద్ధాంతం.

**మాట తప్పని మనీషి !**

1942లో క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా రాజుగారు రెండోసారి అరెస్టయ్యారు. అప్పటి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పి.యల్. అండర్ వుడ్ జిల్లా మెజిస్ట్రేట్‌కి రాజుగారి గురించి ఓ ఉత్తరం వ్రాసారు. ఆయన సంపన్న కుటుంబం నుంచి వచ్చిన పలుకుబడి గల వ్యక్తి అనీ, కళా వెంకటరావు గార్కి సన్నిహితుడనీ... నిర్బంధంలో వున్న వెంకటరావుగారి స్థానంలో ఆయన నాయకత్వం వహించి ప్రభుత్వ కార్యాలయాల్ని పికెటింగ్ చేసి పౌర శాసనోల్లంఘనోద్యమాన్ని ప్రేరేపించే అవకాశం వుందనీ ఆలేఖ సారాంశం. మెజిస్ట్రేట్ 18-9-42న 144 సెక్షను విధించి నిషేధపుటుత్తర్వులను జారీచేసి రామభద్రరాజుగారి కదలికలమీద కన్నువేసి వుంచారు. అయినా రాజుగారు ప్రభుత్వానికి చిక్కలేదు. కాని ప్రభుత్వం కన్ను గప్పి ఎక్కువ కాలం తిరగడం కష్టమని భావించిన రాజుగారు 1942 అక్టోబరు 21న తనేక్షణాన్నైనా అరెస్టు అయ్యే అవకాశం వుందని తన శ్రీమతితో చెప్పారు. ఆయన అంచనా నిజమైంది. అదే రోజు శ్రీ వత్సవాయి సత్యనారాయణ వర్మతో కలసి తెల్ల గుర్రపు బండిలో ప్రయాణిస్తుండగా ఆయన బండిని పసికట్టిన పోలీసు అధికారులు అమలాపురంలో గడియార స్తంభం దగ్గర బండిని ఆపుచేసారు. అయితే వారు మరునాడు సెంట్రల్ బ్యాంక్ దగ్గర లొంగడానికి ఆయనను అనుమతించారు. స్నేహితులూ, కుటుంబ సభ్యులూ ఆయనను తప్పించుకుపొమ్మని ఎంత ప్రోత్సహించినా ఆడిన మాట తప్పడం ఇష్టంలేని రాజుగారు మరునాడు చెప్పిన సమయానికి అదే చోట పోలీసులకు



Scanned with OKEN Scanner

లొంగిపోయారు. 'భోజ రాజకీయం' లోని 'ఆవు-పులి' కథను తలపించే ఈ సంఘటన రాజుగారి సత్య సంధతకు నిదర్శనం. సత్యవాక్పాలన ఇవ్వటికీ తన నియమాల్లో ఒకటని ఆయన గర్వంగా చెప్పుకొంటూంటారు.

**ప్రలోభాలకు లొంగలేదు, సొంత లాభం చూడలేదు !**

రామభద్రరాజుగారు 1946లో మద్రాసు రాష్ట్ర కౌన్సిలు సభ్యత్వానికి ఏకగ్రీవంగా ఎన్నికయి 1951 వరకు 'ఎమ్మెల్సీ' గా కొనసాగారు. అప్పుడు కుమార స్వామి రాజా ముఖ్యమంత్రిగా వుండే కేబినెట్‌లో రాజుగార్కి మంత్రి అయ్యే అవకాశం వచ్చింది. అయితే డా॥ సుబ్బరాయన్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్రాలు కావాలని పోరాడిన రాజుగారు ఉమ్మడి శాసన సభలో మంత్రి పదవికోసం ప్రలోభపడలేదు. ఆంధ్రప్రదేశ్ అవతరించిన తర్వాత గౌ॥ బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా కూడా ఫిరాయింపు ధోరణి యిష్టంలేకనే రాజుగారు మంత్రి పదవిని వదులుకున్నారు. ఈ నాటి రాజకీయాల్లో ఇంత నిస్స్వార్థంగా సిద్ధాంతాల కోసం నిలబడే వారెందరు.?

**సిద్ధాంత నిబద్ధత !**

1951లో ప్రకాశం పంతులుగారి నాయకత్వంలో పాలకవర్గంలో గల బంధుప్రీతినీ, అవినీతినీ నిరసిస్తూ కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ ఆవిర్భవించింది. 1952లో జరిగిన శాసనసభ ఎన్నికలలో ఆ పార్టీ అభ్యర్థిగా రాజుగారు అపర చాణక్యుడని పేరు పొందిన కళావెంకటరావుగారి మీద పోటీ చేసి ఘన విజయాన్ని సాధించారు. అప్పుడు తనకు సన్నిహితుడైన వెంకట్రావుగారి మీద పోటీకి సిద్ధపడ్డానికి కారణం ప్రజాపార్టీ సిద్ధాంతాల పట్ల రాజుగారికి వుండే నిబద్ధతే !

**అంకిత భావం :**

1951లో జూలై 2వ తేదీన ప్రారంభమైన అమలాపురంలోని శ్రీ కోనసీమ భానోజీరామర్సు కళాశాలకు వ్యవస్థాపక అధ్యక్షులైన రామభద్రరాజుగారు ఈనాటికీ ఆ అధ్యక్షపదవిలో కొనసాగడం అనుబంధ కళాశాలల చరిత్రలో అరుదైన విషయం! పదవిలో కొనసాగడం ఒక వంతయితే అంకితభావంతో అహర్నిశం దాని అభివృద్ధి కోసం కృషిచేయడం మరో వంతు. అధ్యాపకుల నియామకం సందర్భంలో కాని, విద్యార్థుల అడ్మిషన్ల సమయంలో కాని ఆయన నేతృత్వంలోని పాలకవర్గంలా డబ్బుకీ, సిఫారసులకూ లొంగని యాజమాన్యాలెన్ని? కులమతాల గురించి ఆలోచించకుండా ప్రతిభావంతులైన అధ్యాపకులకు మాత్రం ఉద్యోగాలిచ్చి రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకమైన కళాశాలగా మన కళాశాలను తీర్చిదిద్దిన ఘనత రాజుగారికి దక్కుతుంది. రామ వాక్యాన్ని శిరోధార్యంగా భావించే లక్ష్మణుడిలా మన కరస్పాండెంట్, కార్యదర్శి శ్రీ జె.వి.జి.ఆర్. భానో ఆయన సంకల్పానికి తోడుగా వుండడం మన కళాశాల సుకృతం. రామలింగరాజుగారి మరణానంతరం కోనసీమ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షపదవి చేపట్టిన రామభద్రరాజుగారి అంకితభావం వల్లనే అప్పుడు ఆ బ్యాంక్ రెండు నెలల వ్యవధిలో లక్షల ఋణంనుంచి బయటపడింది.

**ఏకపత్నీవ్రతం :**

రామభద్రరాజుగారు 1938లో ప.గో. జిల్లా ఆలమూరు వాస్తవ్యులు పెన్మెత్స సత్యనారాయణరాజుగారి కుమార్తె సీతాదేవిని వివాహం చేసుకున్నారు. అనుకూలవతి అయిన ఆమె రాజుగార్కి 35 సం॥రాల వయస్సులో 1951లో ఆకస్మికంగా కన్నుమూసారు. ఆవిడ అనురాగ స్మృతిని మరువలేని రాజుగారు సకల సంపదలూ, వయసూవున్నా, బంధువులందరూ బలవంతం పెట్టినా ద్వితీయ వివాహానికి అంగీకరించలేదు. రాజుగారి తల్లి ద్వితీయ వివాహం చేసుకోమని మూడు రోజుల పాటు నిరాహార దీక్ష కూడా చేశారట. అయినా ఆయన తన నిశ్చలమైన నిర్ణయాన్ని మార్చుకోలేదు.

**గోపాలరాముడు :**

గోపాలన భూపాలన స్వయంగా వర్యవేక్షించడం రామభద్రరాజుగారి ప్రత్యేకత. 'మానవ సేవే మాధవ సేవ' అనే ధర్మంతో పాటు పశుపోషణే పశుపతి తోషణగా భావించడం ఆయన విశిష్టగుణం గోమాతను, భూమాతను దేవతలుగా కొలిచే రైతే దేశాభివృద్ధికి సిసలైన నేత అని ఆయన నమ్మడం. ఎనభయ్యలోపడి ఎవరికీ తలవంచని ఆయన ప్రకాశ వికాసాలను, సేవనిరతి నిబద్ధతలను పశుపోషణ ప్రావీణ్యాన్ని గుర్తించిన పశు సంవర్ధక శాఖ డా॥ సి. కృష్ణారావు ఎండోమెంట్ ట్రస్ట్ తరపున రాజు గార్ని రాష్ట్రస్థాయి అభ్యుదయ కృషీవల పురస్కారానికి ఎంపిక చేసి 17-2-2001 రాష్ట్ర రాజధానిలో స్వర్ణ పతాకంతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు 5-4-2000న పత్తిపాడులో మినర్వా విద్యా సంస్థలు ఆయనను 'సత్య' అవార్డుతో సన్మానించారు. ఇంకా నిష్కళంకమైన స్వాతంత్ర్య సమరయోధునిగా ఆయన అందుకొన్న సత్కారాలూ సన్మానాలూ ఎన్నెన్నో !

**మల్లెపువ్వులాంటి మనస్సు :**

పై లక్షణాలన్నీ ఈతరం రామభద్రరాజుగారిని ఆదర్శంగా తీసుకొని అనుసరించదగ్గవి. ఒక్క మాటలో చెపితే శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారు అన్వర్థ నామధేయులు. రామచంద్రుని లాగే



Scanned with OKEN Scanner

మర్యాదాపురుషోత్తముడు. ఎప్పుడూ అంతరంగం కూడా అంత స్వచ్ఛమైనది. ఒకసారి వారితో ప్రయాణిస్తున్న ఓ విదేశీయుడు ఆయన గురించి తెలుసుకొని ఆశ్చర్యపోయి.. "యూ ఆర్ ఫ్యూడ్‌మాన్" అని కితాబు నిచ్చారట ! గాంధీగార్ని, ప్రకాశం పంతులుగార్ని ఆదర్శంగా భావించే రాజుగారు మన కోనసీమ కంతటికి ఆదర్శపురుషుడు. సంస్కృతీ సంప్రదాయాలంటే ఆయనకు ప్రాణం.

స్వర్ణ కాంతులు నింపుకుంటున్న మన కశాశాలను రాష్ట్రం మొత్తంమీద అసమానంగా తీర్చిదిద్దాలని ఆయన సంకల్పం. వేయి పున్నములను వీక్షించిన భాగ్యాన్ని పొందిన ఆయనకు పూర్ణాయుర్దాయం కలిగి ఆయన ఆకాంక్ష నెరవేరాలని ఆశిద్దాం. జీవితంలో రాజీపడని కారణంగా ఎన్నో అవకాశాలను వదులుకొన్న ఆయన చిరునవ్వుతో "ఐ మిస్సెడ్ ది బస్ మెనీ ఎ టైమ్స్, సో - వాట్ ?" అంటారు. ఆ ఆత్మవిశ్వాసం, తృప్తీ ఆయనను ఆదర్శపురుషుణ్ణి చేశాయి.

శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారు రాజకీయాలలో మర్యాదస్తులుగా, వివాదాలలో దిగకుండా, ఏ పదవులు ఆశించకుండా పెద్దమనిషిగా జీవితాన్ని కొనసాగించారు. వాళ్ళ నాయన సుబ్బరాజుగారి యొక్క ఛాయలో కోనసీమలో భూస్వాములై ఉండి కూడా సామాన్యులతో కలిసి వుండేవారు. భాషాభిమానం, దేశాభిమానం కలిగినవారు. విద్యారంగం, రాజకీయరంగం అన్నీ వ్యాపార రంగాలుగా అయిన తర్వాత విద్యానిలయాన్ని ఏభై సంవత్సరాలుగా ప్రశాంతంగా విలువలతో నడుపుతున్న సమర్థులు. అందుకు నా అభివందనాలు.

**- వావిలాల గోపాలకృష్ణయ్య**

మహారాజశ్రీ రామభద్రరాజుగారి గురించి ఒక్క ముక్కలో చెప్పాలంటే శతశాతమూ మానవతావాది.

**- ప్రొఫెసర్. బేతవోలు రామబ్రహ్మం**

దేశ సేవాదురంధరులు, రాజకీయవేత్తలూ, కళాశాల స్థాపకులు, వ్యావసాయికరంగ విజ్ఞాన నిరతులు, స్వాతంత్ర్య సమరయోధులు అయిన శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారు విశ్వవిఖ్యాతాంధ్రులు.

శ్రీయుతులు టంగుటూరి ప్రకాశంగారు, కాసు బ్రహ్మానందరెడ్డి వంటివారు పిలిచి మంత్రిపదవి ఇస్తామన్నా తాను మంత్రిగా పదవిలో ఉండే కంటే సామాన్యవ్యక్తిగానే ప్రజాసేవ చేస్తానన్న మహోన్నతుడు శ్రీరాజుగారు.

**- ఆచార్య కోలవెన్ను మలయవాసిని**

తన సేవలను ప్రజలు తన కళ్లముందే కాంస్య విగ్రహంలో నిక్షిప్తంచేసి తరతరాల కోసం స్వర్ణోత్సవాల వేళ ఆవిష్కరిస్తున్నారంటే ఆ అనుభూతి, ఆనందం వర్ణించడానికి ఎవరికీ భాష చాలదు. కాని రామ భద్రరాజుగారు ఆయన విషయంలో స్పందించరు. కారణం ఆయన కర్మయోగి, స్థితప్రజ్ఞులు. ఈ విషయం సుస్పష్టం ! అత్యుక్తి కాదు !

**- వి. రాధాకృష్ణ, నిడదవోలు**

తన తరము గాని పని దీరుదారి దెలిపి
వెంటనే పంచు వశమైన వేగ దీర్చి
పంచునేగాని త్రిప్పదు పలుమఱులల
రామభద్రుఁడేమఱకుడా భూమి వరుని


తండ్రి వెనువెంట బరగుచుఁదగవు లెల్ల
ననువు గ్రహించి తమగురుననుకరించి
ప్రజలఁబావించు ప్రఖ్యాతిఁబడసి వెలయు
రామభద్రాఖ్యునేమఱ రాదుజగతి


**- శ్రీ తిరుమలరాజు పుల్లంరాజు, నడిమిలంక**





Scanned with OKEN Scanner


# కళాశాల చరిత్రలో మైలు 'రాళ్ళు'





















Scanned with OKEN Scanner







Scanned with OKEN Scanner

# OUR COLLEGE BUILDINGS



Main Building




Front View



Auditorium, Silver Jubilee Building



Silver Jubilee Block



Our Library


Scanned with OKEN Scanner



Computers & Electronics Department



Sri G.M.C. Balayogi Memorial Building M.C.A. Courses



B.Ed College Building



A View Of Botany department



M.Sc computer Lab

Scanned with OKEN Scanner



# కోనసీమకే 'కళ' తెచ్చిన శ్రీ కళావెంకటరావు

- శ్రీ ఆర్.వి.యస్.సూర్యనారాయణరాజు (సూరిబాబు)
పాలకవర్గ సభ్యులు

గౌతమి వశిష్ఠ నదులపై వంతెనలను నిర్మించి కోనసీమకు కొత్త రహదారులేర్పరచిన శ్రీ కళావెంకటరావు శ్రీ కోనసీమ భానోజీ రామర్స్, కళాశాల అవతరణకు కూడా 'దారి' చూపారు. స్వర్ణోత్సవ సందర్భంగా ఆ 'నాంది'ని తలచుకొంటూ ఆ మహనీయుణ్ణి స్మరించుకొంటూ... ఈ వ్యాసం!

"పురుషులందు పుణ్యపురుషులు వేరయా" అని వేమన చెప్పినట్టు కళా వెంకటరావుగారు అక్షరాలా పుణ్యపురుషులు. వెంకటరావుగారు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు. రాజనీతిజ్ఞుడు. రాజకీయ నాయకుడు వర్తమానం గురించే ఆలోచిస్తాడు. రాజనీతిజ్ఞుడు భవిష్యత్తు గురించి కూడా యోచిస్తాడు. భావితరాల గురించి ఆలోచించిన రాజనీతి కోవిదుడు అయిన శ్రీ కళా వెంకటరావు అపరచాణక్యుడు, యుగంధరుడు అనిపించుకున్నారు. అటువంటి అసామాన్యమైన ప్రతిభాశాలి కోనసీమవాడు కావడం మనందరికి గర్వకారణం.

"చెప్పాలంటే ఆయన నాలోని అంతర్భాగమనిపిస్తుంది. నాకాయన ఆప్తుడేగాక మార్గదర్శకులు. నా వెన్నుచరచి ముందడుగు వేయించిన మహనీయుడాయన" "అని మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి గారిచే ప్రశంసలు పొందిన శ్రీ కళావెంకట్రావుగారు ది. 7-7-1900 నాడు అమలాపురం దగ్గర ముక్కామల గ్రామంలో జన్మించారు. వీరి తండ్రిగారు బ్రహ్మయ్యగారిది నరసాపురం తాలూకా నడిపూడి గ్రామం. మూడవ యేటనే తల్లి పరమపదించటంతో పెదతల్లి శ్రీధర సుబ్బమ్మగారు తనబిడ్డగా భావించి పెద్దచేసి దేశసేవకు అంకితమయ్యేలా చేసారు. ఆ మహాసాధ్వికుడా తెల్లదొరలకు వ్యతిరేకంగా ప్రచారం చేసినట్టు చెప్తారు. వెంకటరావుగారు ముక్కామల కాపురస్థులు శ్రీ దువ్వూరి వెంకటేశ్వర్లుగారి కుమార్తె రాజేశ్వరమ్మను వివాహమాడారు. 'అమ్మా' అని పిలిచే సంతతిలేకున్నా అందరికీ అమ్మ లా జీవించారామె. శ్రీ కళావెంకట్రావు ముక్కామల, అమలాపురాలలో పాఠశాల విద్యపూర్తి చేశారు. విజయనగరం ఎం.ఆర్. కళాశాలలో ఇంటర్ పూర్తి చేసి డిగ్రీ చదువుతూ రాజకీయ కారణాల వల్ల చదువును నిలిపి వేయవలసి వచ్చింది. ఆయన విజయనగరం కళాశాల విద్యార్థి సంఘం కార్యదర్శిగా ఎన్నికై అప్పుడే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1920లో మచిలీపట్నం నోబుల్ కళాశాలలో సీనియర్ బి.ఏ తరగతిలో చేరి అక్కడ కూడా ప్రిన్సిపాల్‌తో తగవు పడ్డారు. అపుడు ప్రిన్సిపాల్ వెంకట్రావు గారి రాజకీయ కార్యకలాపాల గురించి వివరిస్తూ ఆయన వడవడికను సరిదిద్దమని తండ్రి బ్రహ్మయ్యగార్కి ఉత్తరం రాయగా చదువులు, ఉద్యోగాలు, దేశభక్తి కంటె ఎక్కువ కావనీ, తన కుమారునికి దేశసేవ చేసే భాగ్యం కలిగితే తాను ఎక్కువగా సంతోషిస్తాననీ బదులిచ్చారట ! అలా అడుగడుగునా విద్యార్థి దశలో రాజకీయాల వల్ల వెంకటరావు గారి చదువుకు ఆటంకాలు రాగా – ఆయన చివరికి గుజరాత్ విద్యాపీఠం ద్వారా బి.ఏ. పట్టాను పొందారు.

చివరి వరకు కాంగ్రెస్ వాదిగా వున్న కళావారు 1934లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌కి సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1937లో జరిగిన శాసనసభలు ఎన్నికలలో అమలాపురం నియోజకవర్గం నుండి వెంకట్రావుగారు మద్రాసు అసెంబ్లీసభ్యులుగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యకర్తలకు కళావారి యిల్లే విడిదిగా వుండేది. కర్నూలు జిల్లా కాంగ్రెస్ భవనం కళావారి పేరుతోనే ఉండటం గమనార్హం. 1940-41లో వ్యక్తి సత్యాగ్రహోద్యమంలో పాల్గొని, అరెస్టు చేయబడి రాయవెల్లూరు జైలులో ఆరుమాసాలు కఠిన శిక్ష అనుభవించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో వెంకట్రావుగారు రూపొందించిన "ఆంధ్రసర్క్యులర్" చిరస్మరణీయమైంది. ప్రజలలో చైతన్యాగ్నిని ప్రజ్వలింపచేసిన ఆ సర్క్యులర్ కళావారి ప్రతిభా పాటవాలకు మచ్చుతునక. దీనివల్ల మళ్ళీ అరెస్టు కావలసివచ్చింది. 1946లో జరిగిన ఎన్నికల్లో కూడా వెంకట్రావుగారు మద్రాసు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. రామస్వామిరెడ్డి గారి మంత్రివర్గంలో రెవిన్యూ మంత్రిగా పనిచేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సమష్టి మద్రాసు ప్రభుత్వంలో మొదటి రెవిన్యూమంత్రిగా పనిచేసి ప్రకాశం పంతులుగారి జమీందారీ రద్దు. ఈనాం రద్దు కార్యక్రమాల్ని విజయవంతంగా అమలు చేసిన ఘనతను ఆంధ్రులు మర్చిపోరు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత భూసంస్కరణ చట్టానికి రూపకల్పన చేసి అమలు పర్చిన ఘనత కూడా వెంకటరావుగారిదే!

కళావెంకట్రావుగారు రెవెన్యూమంత్రిగా మొదటిసారిగా అమలాపురం వచ్చినపుడు ఆయనకు అమలాపురం హైస్కూల్ మైదానంలో ఘనంగా పౌర సన్మానం ఏర్పాటు చేయబడింది. అపుడు కోనసీమ విద్యార్థి సమాఖ్య అమలాపురంలో కళాశాల ఆవశ్యకతను గురించి వివరిస్తూ యిచ్చిన విన్నపానికి స్పందించిన కళావెంకటరావుగారు ఆ రాత్రే కోనసీమ సెంట్రల్ బాంక్ మేడమీద ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలోనే నడింపల్లి రామభద్రరాజుగారు అధ్యక్షులుగా, స్వర్గీయ బి.యన్. శాస్త్రిగారు కార్యదర్శిగా విరాళాల సేకరణ మొదలైన కార్యక్రమాల కోసం కాలేజ్



Scanned with OKEN Scanner

కమిటీ ఏర్పడింది. అనంతరం కళాశాల స్థాపనకు లక్షరూపాయల విరాళమిప్పించడానికి జె.వి.బి. రామర్స్ గారిని, వారి తల్లిగారిని ఒప్పించడానికి గుమ్మిడిదల రామచంద్రరావుగారితో పాటు కళావెంకటరావు కూడా కృషి చేశారు.

1949లో వెంకట్రావుగారు అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. 1950లో భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఉభయ గోదావరిజిల్లాలకు వారధులు, కోనసీమకి పెన్నిధులు అయిన సిద్ధాంతం, ఆలమూరు పంతెన నిర్మాణానికి తమ మేధా సంపత్తితో పథకాలు రూపొందించి అమలు చేయించారు. కోనసీమవాసులకి ప్రాతఃస్మరణీయులయ్యారు. కానీ– ఆవంతెనలను చూడకుండానే కన్ను మూయటం విధివశమే అనుకోవాలి. భారత రిపబ్లిక్ అవతరణతో భారత రాజ్యాంగ నిర్మాణ సభకు వెంకట్రావుగారు సభ్యులుగా ఎన్నికయ్యారు. 1951లో కుమారస్వామి రాజా గారి మంత్రివర్గంలో ఆరోగ్యశాఖమంత్రిగా పనిచేశారు. 1955లో కొత్తపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పెద్ద మెజారిటీతో అసెంబ్లీకి నెగ్గారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి మంత్రివర్గంలో పరిశ్రమల శాఖామంత్రిగా, ఆరోగ్యమంత్రిగా పనిచేశారు. సంజీవరెడ్డిగారి మంత్రివర్గంలో ముఖ్యమైన ఆర్థిక మంత్రిత్వశాఖను చేపట్టారు. ఈ అపరచాణక్యుడు, 'కింగ్‌మేకర్' 'నిష్కళంకమేధావి' 27-3-1959న స్వర్గస్థులయ్యారు.

సహకార ఉద్యమ వ్యాప్తిలో వెంకట్రావుగారి కృషి అసామాన్యమైంది. కోనసీమ సహకార బ్యాంకు అధ్యక్షునిగా, కార్యదర్శిగా పనిచేశారు. వెంకటరావుగారి అధికార కార్యకలాపాలకు స్థావరంగా కోనసీమ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉండేది. ఎన్ని విభేదాలున్నా అందర్నీ కలుపుకుంటూ "సహకారం" అనే పదానికి భాష్యంలా వుండేవ్యక్తిత్వం వెంకట్రావుగారిది. కోనసీమను అభివృద్ధి పథంలో పయనింపజేసిన తొలి రాజకీయవాది వెంకట్రావుగారే. రాజగోపాలాచారి ముఖ్యమంత్రిగా వుండగా వివిధ మంత్రులను డెల్టా గ్రామాల్లో పర్యటన చేయించి ఇక్కడి సమస్యల పట్ల అవగాహన కలిగేలా కార్యక్రమాలు చేపట్టిన ఘనత వెంకట్రావు గారిదే. కోనసీమ రైతాంగం అప్పుల భారంతో కృంగిపోతున్న సమయంలో మంత్రివర్గం చేత మారటోరియం ప్రకటించేలా చేసి అప్పుల చెల్లింపును వాయిదా వేయించిన ప్రజానాయకుడాయన. సర్ ఆర్థర్ కాటన్ తరువాత కోనసీమవాసుల అవసరాలను అర్థం చేసుకొని నీటి పారుదల సౌకర్యాల కోసం, రహదారుల ఏర్పాటు కోసం శ్రమించింది వెంకటరావుగారే.

వెంకట్రావుగారు పిల్లలతో సరదాగా గడిపేవారు. దూషించటం గానీ పరుషంగా మాట్లాడటంగానే ఎప్పుడూలేదు. సంసారయాత్రలో కూడా కోపంలేదు. ఆహారంలో ఏది పెడితే అదే తినేవారు. "ముక్కామల నుండి నడిపూడికి కారులో వెళ్ళగలమా ?" అనేవారు. ఆ కోరిక తీరలేదు. 1953లో వరదలు వచ్చినప్పుడు కోటిపల్లి నుంచి రాణేలంక దాకా ఈదుకుంటూ వచ్చి ప్రజలకి సేవచేశారు. చిన్నప్పటి నుంచీ సాహసం, దొరవ ఎక్కువని అనేవారు. కుటుంబ వ్యవహారాలు ఏమాత్రం పట్టించుకొనేవారు కాదు. పుస్తకాలు బాగా చదివేవారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వైజాగ్‌లో రావాలనీ, దాని స్థలం కోసం తీవ్రంగా పోరాడారు. హైదరాబాద్‌లో ఏపరిస్థైనా ఇని పుంటే రాజ్యస్థి వారు. ఒక కార్లు ముక్క రాయండి అనేవారు. అలా ఎందరికో సహాయం చేశారు. ఆయన ఆశ్రితులకూ అనురాగాలకీ పెట్టనికోట గనుకే ప్రతి గ్రామంలోను ఆయనకు ఏ ఆపదరాకుండా ఆత్మబంధువులు మాదిరిగా అభిమానులుండేవారు. వెంకట్రావుగారు సంపాదించింది శూన్యం. పైగా పెదతల్లి శ్రీధర సుబ్బమ్మ గారి ఆస్తిసంతా భర్చుచేశారు. ఎన్నికల కోసం, పదవికోసం ఆయన రాజకీయాల్లోకి చేరలేదు. కాని ఆయనకు రాజకీయమే జీవితమైంది. జ్యోతిషం మీద వెంకట్రావుగార్కి సమ్మకం బాగా పుండేది. 1959లో ప్రాణగండంపుంది అది దాటితే గొప్పవైభవం అని అంటూపుండేవారు. అలాగే 1959లోనే మరణించారు అని ఆకెళ్ళ సత్యనారాయణమూర్తిగారు – 'ముక్కామల నాని గారు' ప్రత్యక్షంగా జోహార్లు అర్పించారు.

కళావెంకట్రావుగారిది కాంతాకనకాలకు అతీతమైన వ్యక్తిత్వం. ఆధునిక ఆంధ్రచరిత్రలో చెరగని ముద్ర ఆయనది. కమ్యూనిష్టులు కూడా కళావారిని మేటి రాజకీయవేత్తగా, మేధాసంపన్నుడిగా కీర్తించటం గమనించవలసిన విషయం.

సహకారోద్యమమే శరణ్యమని చాటి చెప్పి దానికోసం అవిరళ కృషిచేశారు. స్వాతంత్ర్య సమరయోధులకు సముచితమైన పారితోషికం అందించటంలో, ప్రభుత్వ భూములను పంచిపెట్టడంలో కళావారి కృషి మరువలేనిది. గాంధేయవాదిగా, నైతిక విలువలు గల పరిపాలనా దక్షునిగా అనన్య సామాన్యవ్యక్తి వెంకట్రావుగారు. ఈయన పరిపాలనా దక్షతకి, ఆలోచనలకి ఐ.ఎ.ఎస్. అధికార్లు ముగ్ధులైపోయేవారట. కార్యకర్తలను ఆదరించి, అభిమానించే ఈ కళామూర్తి అధికారుల్ని మాత్రం నిలదీసేవారు. ఎవ్వరికీ జంకకుండా న్యాయం కోసం పోరాడే నిజాయితీపరు డాయన. అందరూ వెంకట్రావుగారికి తలొగ్గటానికి గల ప్రధాన కారణం ఆయనకి గల విషయపరిజ్ఞానం.

మహాత్మాగాంధీజీ ఆంధ్రదేశంలో పర్యటిస్తున్నపుడు ఆయన వెంటవుండి గాంధీజీ సందేశాలు చదివి వినిపిస్తూ వుండేవారు. వ్యక్తి సత్యాగ్రహం ఆంధ్రలో సంతృప్తి కరంగా ఉందని అప్పటి కార్యదర్శి కళావెంకట్రావుగార్కి గాంధీజీ లేఖని పంపారు. గాంధీమహాత్ముడు 1929లో కోనసీమ పర్యటనకు వచ్చినప్పుడు కళావారి కృషివల్ల స్వాతంత్ర్యనిధికి విరాళాలు బాగా సమర్పించబడ్డాయి.

శ్రీ కళావెంకటరావుగారు చరిత్ర సృష్టించిన దేశనాయకులు ఆయన అకుంఠిత దేశభక్తులు. నిష్కళంకరాజకీయ మహారథి. రాజకీయ పార్టీలకు ద్రోణాచార్యుని వంటి గురువు. అతులిత ప్రజ్ఞాదురంధరులు.



Scanned with OKEN Scanner

# రామేశం మార్గం అనితర సాధ్యం!

బులుసు వ్యాఖ్యేశ్వరుడు
M.A., M.Phil., PGDTE
ఆంగ్లశాఖాధిపతి
S.K.B.R. College - Amalapuram

" అమలాపురం కాలేజీలోనా "? అంటే రామేశం గారు పని చేసిన రామర్సు కాలేజీలోనా ? ఖచ్చితమైన మార్కులే ! యు ఆర్ సెలక్టెడ్" ఇంటర్యూలో ఒక విద్యార్థి అనుభవం.

"మా ఆడపిల్లల్ని నిర్భయంగా రామర్సు కాలేజీకి పంపుతున్నామంటే ప్రిన్సిపాల్ రామేశంగార్ని చూసే. ఆ క్రమశిక్షణ, భద్రత ఏ కాలేజీల్లో ఉందీ ?"ఓ ఆడపిల్ల తండ్రి మొహంలో నిశ్చింత !

ఇంతకీ ఎవరీ రామేశం ? శ్రీ కోనసీమ భానోజీరామర్సు కళాశాల కీర్తి పతాకాన్ని ఉన్నత శిఖరాల మీద నిల్పిన ఎందరో మహానుభావుల్లో ఆయనొకరు. తన బోధనాపటిమతో విద్యార్థుల్ని, తన సౌజన్య సహకారాలతో అధ్యాపకుల్ని, తన వాత్సల్యంతో అధ్యాపకేతర సిబ్బందిని, తన ధీశక్తితో కళాశాల యాజమాన్యాన్ని, తనపాలనా దక్షతతో కోనసీమ ప్రజలందర్నీ ఆకర్షించిన మనీషి శ్రీ గరిమెళ్ల ప్రభాకర రామేశం !

వీరు ది. 16-11-1924న కోనసీమలోని ముమ్మిడివరంలో శ్రీమతి మహాలక్ష్మి, శ్రీ సుబ్బారాయుడు దంపతుల శుక్తి ముక్తాఫలంగా జన్మించారు. 1939లో గంగలకుర్రు గ్రామస్థులు శ్రీమతి గరిమెళ్ల సుబ్బమ్మ, శ్రీ సర్వేశంగార్ల దత్త పుత్రుడుగా రూపుదాల్చేరు. విలియం వర్డ్స్‌వర్తు 'The Child is the father of the man' అన్నట్లు - భావివ్యక్తిత్వ విశేషాలు బాల్యం నుండే పరిమళిస్తాయి. హైస్కూలు విద్యని అమలాపురంలోను, ఇంటర్మీడియట్ విద్యని కాకినాడలోను, డిగ్రీ రాజమండ్రిలోను, ఎమ్.ఎ. మద్రాసులోను కొనసాగించిన శ్రీరామేశం ఎమ్.ఎ. గణితశాస్త్రంలో విశ్వవిద్యాలయానికే చతుర్థ స్థానాన్ని అలంకరించారు. గంగలకుర్రు వాస్తవ్యులు శ్రీ చిఠావజ్ఝుల బాపన్నగారి చతుర్థ పుత్రిక శ్రీమతి సీతమ్మగార్ని వివాహమాడి గృహస్థులయినారు. వీరికి ఇద్దరు కుమారులు, ఆరుగురు కుమార్తెలు.

"తింటే గారెలే తినాలి వింటే రామేశంగారి లెక్కల పాఠమేవినాలి" అనే రీతిగా విద్యార్థుల హృదయంలో చెరగని ముద్రవేసి 'గణితం అంటే 'బూచి' అని భయపడేవారికి సహితం గణితం పట్ల శ్రద్ధ, ఇష్టత కల్గించ గలిగిన ఉత్తమ గణిత అధ్యాపకుడు- 'లెక్కల్లో' ని లెక్కల మనిషి. 1946-51 సం॥ మధ్య మచిలీపట్టణం హిందూ కళాశాలలో గణిత శాస్త్రాధ్యాపకునిగా, 1951 మొదలు ఒక దశాబ్దం పాటు శ్రీ కోనసీమ భానోజీరామర్సు కళాశాల, అమలాపురంలో గణిత శాస్త్ర అధిపతిగా పని చేసి 1961 జూలై 18 నుండి (మధ్యలో 20 మాసాలు మినహా) 30-11-82 వరకు ఇదే కళాశాలలో ప్రిన్సిపాల్‌గా తన పరిపాలనా దక్షతను తెలుగునాట నలుచెరగులా చాటి - జి.పి. రామేశం - గ్రేట్ (జి) ప్రిన్సిపాల్ (పి) రామేశం (ఆర్) గా అందరి ప్రశంసలు అందుకొన్నారు.

తల్లిదండ్రుల క్రమశిక్షణ, శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి వంటి సమర్థ గురువుల ప్రేరణ, శ్రీ కాజా శివరామకృష్ణయ్య మొదలగు వారి సాహచర్య స్ఫూర్తి, అంతకుమించి ఆత్మ విశ్వాసం, అకుంఠిత దీక్ష, దైవకృప శ్రీ రామేశంగార్ని ఒక మేరునగ ధీరునిగా చేసాయి. మూడు దశాబ్దాల దీర్ఘ కాలం కళాశాల అభివృద్ధికి అనేక హోదాలలో అహరహం శ్రమించి, అక్షరాలా అధ్యాపక వృత్తికి అంకితం అయిన వ్యక్తి శ్రీరామేశం. ఆయన ఒక సమర్థుడైన పరిపాలనా దక్షుడు. అంతకు మించి క్రమశిక్షణాపరుడు. సర్వ సమర్థుడైన ఆచార్యుడు. విద్యార్థుల ప్రేమ, మన్ననలు పొందిన వ్యక్తి. 'ఆయన ఖగోళ శాస్త్రపాఠం విద్యార్థులకు విశ్వాంత రాళంలో విహరిస్తున్న భ్రమ కలిగించేది. ఆయన కాలిక్యులస్ పాఠం ఒక పాటగా సాగేది. గీతల గారడీగా జామిట్రీ పాఠం సాగేది' ఇవి ఆయన విద్యార్థుల మనోగతాలు. ఎవరు ఆయన క్లాసుకి వెళ్లకుండా ఉండగలరు? వారి ప్రేరణతో పెక్కు మంది గణితంలో మహా విద్వాంసులుగా, ఇంజనీర్లుగా, శాస్త్రజ్ఞులుగా గుర్తింపు పొందారు.

శ్రీరామేశం నియమపాలనకు మారుపేరు. ఈ జ్ఞాన ప్రభాకరునికి ఉదయాస్తమయాలు కాలేజీలోనే. సూర్యోదయానికి ముందే కళాశాలకు వచ్చిన శ్రీ రామేశం రాత్రి 9 గంటల దాకా కళాశాలలోనే ఉండేవారు. కారణం ఏదైనా కళాశాలకు ఆలస్యంగా వచ్చిన అధ్యాపకుడు, సిబ్బంది - సెలవు పెట్టవలసిందే. ఇదే నియమాన్ని తనకు కూడా వర్తింప జేసుకొని - ఆచరణ సిద్ధాంతిగా పేరు పొందారు.



Scanned with OKEN Scanner

'చారేణ పశ్యంతి రాజానః' అన్నట్లు శ్రీ రామేశం చార చక్షువు. కళాశాల ఏమూల, ఎప్పుడు, ఏమి జరిగినా క్షణాలలో ఆ విషయం గూర్చిన సమాచారం అంతా ఆయనకు తెలిసేది. వారు సెలవుల్లో ఉన్నా ఈ 'చారచర్య' జరుగుతూనే ఉండేది. అధ్యాపకుల పట్ల అవిధేయత, ఆడ పిల్లల పట్ల అసభ్యతను వారు క్షమించేవారు కాదు. వీరిచ్చే శిక్షలు విద్యార్థుల్ని సంస్కరించేవిగాను, కళాశాలకు పేరు తెచ్చేవిగాను, సర్వజనామోదంగానూ ఉండేవి. ఏ కొత్త అధ్యాపకుడూ క్లాసు తీసుకొనేందుకు భయపడేవాడుకాదు. దానికి కారణం వారికి శ్రీ రామేశం అందించే దన్ను. ఎవరైన పొరపాటున క్లాసులో అల్లరిచేస్తే వారి నెంబర్లు, పేర్లు, చిరునామాల చిట్టా క్షణంలో శ్రీ రామేశం టేబులు మీద ఉండేది. కీలెరిగివాతపెట్టి, వారిని సంస్కరించే విధానంలో వారికి వారేసాటి.

కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ శ్రీ పెద్దాడ రామచంద్రరావు గారి చేతి కర్ర కాలేజీని పాలిస్తే, శ్రీ రామేశం గారి కారు కుర్రకారుకి క్రమశిక్షణ నేర్పేది. ఆయన గ్రామాంతరం వెళ్ళినా కారు షెడ్‌లో ఉంటే చాలు విద్యార్థులకి, అధ్యాపకులకి, మరి ఎందిరికో హడల్. అయితే కళాశాలను ఒక పవిత్ర దేవాలయం చేయడంలో అనేక కష్టాలు, నష్టాలు, నిందలు, నిష్ఠూరాలు పడ్డారాయన. వారి మాటలు ఒకోసారి కటువుగా ఉన్నా, వారి మనస్సు వెన్నకన్నమిన్న. అందుచేతనే వారు తోటి అధ్యాపకులచే గౌరవింపబడ్డారు, అధ్యాపకేతర సిబ్బందిచే కీర్తింపబడ్డారు, పాలకవర్గంచే మన్నింపబడ్డారు, విశ్వవిద్యాలయంవారిచే గుర్తింపబడ్డారు, విద్యార్థినుల తల్లి దండ్రులచే విశ్వసింపబడ్డారు, అంతకుమించి విద్యార్థి బృందంచే ప్రేమింపబడ్డారు.

"యోగః కర్మసు కౌశలం" అంటుంది గీత. అపుసు కార్యనిర్వహణ నైపుణ్యం గల కర్మ యోగి శ్రీరామేశం. కళాశాల అనేక విద్యలకే కాక కళలకూ కాణాచి కావాలన్నది వారి ధ్యేయం. అందుచే కళాశాలలో అనేక సాంస్కృతిక, సారస్వత, క్రీడా కార్యక్రమాలు, విద్యార్థులలో బోటీ మనస్తత్వం పెంచే అనేక ప్రతిభాపాటవ పరీక్షలు నిర్వహింప జేసేవారు. ఇతర కళాశాలలలో మన కళాశాల బృందాలు విజయ విహారం చేస్తూంటే లోలోన మురిసిపోయేవారు. విజేతలను వెన్ను తట్టి ప్రోత్సహించేవారు. శ్రీ రామేశం విద్యార్థి దశ నుండి పేరెన్నిక గల బాస్కెట్ బాల్, వాలీబాల్ క్రీడాకారులు. ఆ క్రీడాభిమానం తోనే రాష్ట్ర స్థాయిలో క్రీడారంగంలో మన కళాశాలకు ఒక విశిష్ట స్థానం చేకూర్చారు. "అధ్యాపకుడు ఒక నిరంతర విద్యార్థి". అని ఆయన సోదరాధ్యాపకులకు చెప్పేవారు. అదే స్ఫూర్తితో అనేక గ్రంథాల్ని అధ్యయనం చేసారు. పాఠ్య గ్రంథ కర్తగా పేరు పొందారు.

"పట్టి మాటలు కట్టిపెట్టిగట్టి మేల్ తలపెట్టవోయ్" అన్నట్లు తన సోదర అనుబంధ కళాశాలల అధ్యాపకుల దుస్థితికి స్పందించి – రాష్ట్ర అధ్యాపక నాయకులు శ్రీ ఎమ్. జె. మాణిక్యరావు, శ్రీ ఎన్. సూర్యనారాయణ పంటి వారి సహకారంతో అధ్యాపకులను సంఘటిత పరచి ఆర్ట్సావాణి వినిపించారు. ఎన్నో సమస్యలకి ప్రభుత్వంద్వారా పరిష్కారాలు సమకూర్చారు. ఈ కళాశాలలోనే 'ఆక్టా' రాజ్యాంగ పునర్నిర్మాణాన్ని చేపట్టారు. 1968-1980 పరకు 'ఆక్టా' కు అధ్యక్షత వహించి అధ్యాపక లోకానికి ఒక ఉన్నతమైన గౌరవ స్థానం కల్పించే ఎన్నో 'జి.వో' లకు కారకులయ్యారు. అనితర సాధ్యమైన 'ట్రిపిల్ బెనిఫిట్' స్కీము ను సాధించిపెట్టిన అధ్యాపకులలో వారు ఒకరు.

1980 సపంబరులో శ్రీరామేశంగారి ప్రతిభా పాటవాల్ని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి "ఉత్తమ అధ్యాపక" బహుమతిని అందించి తనను తాను సత్కరించుకొంది. ఆ సమయంలో విద్యార్థులు ఆయనకు బ్రహ్మరథం పట్టేరు. అదే సంవత్సరం ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రతినిధిగా విద్యా ప్రణాళికా పాలన జాతీయసంస్థలో పాల్గొనడానికి ఢిల్లీ పంపబడ్డారు. వీరు కొంతకాలం విశ్వవిద్యాలయం ఎకడమిక్ కౌన్సిల్, సెనేట్ సభ్యులుగా ఉన్నారు. మన కళాశాల వార్షికోత్సవంలో (1982)లో ప్రసంగిస్తూ, ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఆవుల సాంబశివరావు, "ఆంధ్రవిశ్వవిద్యాలయ చరిత్రలో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణగారు, శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు, శ్రీ వి. ఎన్. కృష్ణగారు ధ్రువతారల్లా ప్రకాశించినట్లు – ఎస్.కె.బి.ఆర్ కాలేజి చరిత్రలో శ్రీరామేశంగారు చిరస్థాయిగా నిలుస్తారు." అన్న ప్రశంస వారి ప్రతిభకు తిరుగులేని యోగ్యతా పత్రం. వీరి పరీక్షల నిర్వహణకి అబ్బుర పడి మాన్యులు గౌ॥ జస్టిస్ పున్నయ్య "ఆంధ్రప్రదేశ్‌లో కాపీలు చేసే విద్యార్థులు లేని కాలేజీ ఇదొక్కటే" అని ప్రశంసించారు. ఇట్టి నిరంతర కృషీవలుడై కళాశాల అభివృద్ధికి, కోనసీమలో ఉన్నత విద్యావ్యాప్తికి, రాష్ట్ర అధ్యాపకుల శ్రేయస్సుకు ఎనలేని సేవ చేసిన శ్రీ రామేశం 30-11-82 న పదవీ విరమణ చేసారు. వీరి పదవీ విరమణ సందర్భంలో కోనసీమలో అనేక గ్రామాలలో వారి పూర్వ విద్యార్థులు ఏర్పరచిన అనేక సన్మాన సభలు శ్రీ రామేశంగారి యందు ప్రజలకు, విద్యార్థులకు గల భక్తి ప్రపత్తులకు తీయని జ్ఞాపకాలు. ఆ ధీశాలి 1985 ఏప్రిల్ 2న దివంగతులైనా వారి విద్యా బోధన, పాలనా దక్షత, వారి శిష్య, ప్రశిష్య రూపంలో ప్రతిఫలిస్తూనే ఉంటుంది. వారు ధన్యజీవులు.

"నాస్తి తేషాం యశఃకాయే
జరామరణజం, భయమ్"



Scanned with OKEN Scanner

# విద్వత్కవి శేఖరులు శ్రీ వెంపరాల

## (1896 - 1987)

శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి మన కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పనిచేశారు. ఆ నాటి విద్యాభ్యాసానికి సంబంధించిన ప్రసక్తి వస్తే - ఆయనను గుర్తు చేసికొని ప్రశంసించని శిష్యులుండరు.

**జననం :** శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి జగమెరిగిన విద్వత్కవి. ఆయన కోనసీమలోని ఇందుపల్లిలో 1896లో అధిక జ్యేష్ఠ శుద్ధ షష్ఠీ సోమవారం నాడు జన్మించారు. శ్రీమణికర్ణికా సోమదేవీ వెంకటచయనులు ఆయనకు జన్మనిచ్చిన పుణ్యదంపతులు. వెంపరాల వారి అసలు పేరు జగన్నాథ శాస్త్రి. కొమానపల్లి వాస్తవ్యులయిన శ్రీ కామాంబా రామయ్య దంపతులు దత్తపుత్రునిగా స్వీకరించినప్పటి నుండి - ఆయన సూర్యనారాయణ శాస్త్రి పేరుతో వ్యవహరింపబడ్డారు.

**విద్యాభ్యాసం :** శాస్త్రిగారు చిన్నతనంలో మరువాడ కాశీపతి శాస్త్రిగారి దగ్గర కాళిదాసకృత రఘువంశ, కుమార సంభవ, మేఘ సందేశ కావ్యాలను పఠించారు. అనంతరం చావలి లక్ష్మీ నరసింహ శాస్త్రిగారి దగ్గర సంస్కృతాంధ్ర సాహిత్యాలను, లఘు సిద్ధాంత కౌముదిని, శ్రీ దర్భాసర్వేశ్వర శాస్త్రిగారి దగ్గర వ్యాకరణ శాస్త్రాన్ని అభ్యసించారు. 1931లో మద్రాసు విశ్వ విద్యాలయంలో సంస్కృతాంధ్ర విద్వత్పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.

**ఉద్యోగాలు :** శాస్త్రిగారు అమలాపురం, రామచంద్రపురాలలోని ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయునిగాను, యస్.కె.బి.ఆర్. కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగాను, మోడేకుర్రు, రాజమండ్రి సంస్కృతాంధ్ర కళాశాలల్లో ఆచార్యులుగాను పనిచేసి ఎందరో విద్యార్థులను ఉత్తమ సాహిత్య వేత్తలుగా తీర్చిదిద్దారు.

**కృతులు :** వెంపరాల వారి పేరు వినగానే స్ఫురించే గ్రంధాలు శంకర విజయం, మనుచరిత్ర వ్యాఖ్యానం. ఆయన బాల్యం లోనే శ్రీ భద్రాద్రి రామశతకమును, శ్రీ వేంకటేశ్వర శతకమును రచించారు. శ్రీ భద్రాధి రామశతకాన్ని మన కళాశాల పాలక వర్గ సభ్యులైన శ్రీ నడింపల్లి సుబ్బరాజుగారు (చిట్టిబాబు) ముద్రింపించి 10-1-87 వైకుంఠైకాదశీ పర్వదినాన వెంపరాలవారి స్వగృహంలో ఆయనకు గురుదక్షిణగా సమర్పించారు. వెంపరాల వారు తాతా రాయుడు శాస్త్రిగారి షష్టి పూర్తి సందర్భంగా 'రాయుడు శాస్త్రి యశశ్చంద్రిక' ను శ్రీమత్తిరుమల వరదాచార్యులగారి షష్టిపూర్తి సందర్భంగా 'వరదగురు యశోవికాసము' ను రచించి-వారికి కానుకలుగా సమర్పించారు. ఇంకా తాతా రాయుడు శాస్త్రిగారి కంకితంగా "మునిత్రయ చరిత్రము" ను శ్రీరామచంద్రుని కంకితంగా "శంకర విజయము" ను పాణంగిపల్లి జమీందారు శ్రీ సబ్బినీసు కృష్ణారావు పంతులు గారి కంకితంగా జీమూతవాహన చరిత్రమును, శ్రీ శరంగు నత్తిరాజు గారి కంకితంగా "మదాలసావిలాసము" ను, శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారి కంకితంగా "శబర శంకర విలాసము" ను (దీనిని శాస్త్రిగారి నిర్యాణానంతరం రామభద్రరాజుగారు ముద్రింపించారు). రచించారు. "ఆంధ్ర రాజ్యేందిర" "శ్రీనాథ తారావళి" వీరి ఇతర పద్య కావ్యాలు. పోతన విద్యారణ్యములను గూర్చి వచన గ్రంధాలు రాశారు. ప్రభావతీ ప్రద్యుమ్నము నకు వ్యాఖ్యానం అనేక గ్రంధ పీఠికలు విమర్శ వ్యాసాలు కూడా వీరి కలల నుంచి వెలువడ్డాయి.

**సత్కారాలు, బిరుదులు :** శాస్త్రిగారు పొద్దుటూరు కవి పరీక్షలో ద్వితీయ బహుమతి పొందిన సందర్భంగా సబ్బినీసు కృష్ణారావు పంతులుగారు శాస్త్రి గార్కి "కవిసింహ కంకణాన్ని" తొడిగి సత్కరించారు. కళ్యాణానంద భారతీ స్వామి వారు "కవితా భూషణ" బిరుదు నిచ్చి ఆశీర్వదించారు. 4-7-78న శ్రీ శంకర విజయ కావ్యావిష్కరణ సభలో శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు పండిత సమక్షంలో 'విద్వత్కవిశేఖర' బిరుదుతో సన్మానించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వారు కళాప్రపూర్ణ బిరుదంతో సత్కరించారు.

**శాస్త్రి గారి వైదుష్యం :** శాస్త్రి గారు శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించారు. శ్రీనాథుడు శృంగారి అని వచ్చిన అప ప్రథల్ని ఖండించి కవి సార్వభౌముని నిష్కళంకమూర్తిగా నిరూపించారు. వేలకొలది సంస్కృత శ్లోకాలు, తెలుగు పద్యాలు కంఠస్థములైన వెంపరాల వారి ధారణా శక్తి అపారం. ఆయన ఉపన్యాసాలు, పాఠాలు ప్రత్యేక శైలిలో ఆకర్షణీయంగా వుండేవి. ఆయన పాఠాలు వినడానికి విద్యార్థులతో పాటు సహోధ్యాపకులు కూడా ఆసక్తిని చూపించేవారు.

**అస్తమయం :** బ్రహ్మశ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి గారు భీష్ముని వలె రెండునెలలు మరణ శయ్యపై వేచి 14-1-87 నాటి ఉదయం ఉత్తరాయణ పుణ్య కాలంలో సాహిత్యభిమానులను దుఃఖ సాగరంలో ముంచి పరమపదించారు. కాని ఆయన శిష్య ప్రశిష్యుల హృదయాలలో మాత్రం ఎప్పటికీ అస్తమించని సూర్యుడే !

జయంతితే సుకృతినో - రససిద్ధా ః కవీశ్వరా ః
నాస్తి తేషాం యశః కాయే - జరామరణజమ్ భయమ్




Scanned with OKEN Scanner

# మన కళాశాల అధ్యాపకుల్లో
# రాష్ట్ర స్థాయి పురస్కార గ్రహీతలు

ఇటీవల పదవీ విరమణ చేసిన రాజనీతి శాస్త్రోపన్యాసకులు శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు రెండు మూడు సార్లు తన ప్రసంగంలో ...

"ఒక అనుబంధ కళాశాల నుండి ఏడుగురు అధ్యాపకులు రాష్ట్రస్థాయి విశిష్ట పురస్కారాన్ని అందుకోవడం అరుదైన విషయం. మన పాలకవర్గం అధ్యాపకుల నియామకంలో ప్రతిభకు మాత్రమే ప్రాధాన్యమీయడం వల్ల ఈ ఘనత మన కళాశాలకు దక్కింది" అన్నారు.

ఉన్నత విద్యా ప్రమాణాలు గల ప్రతిష్టాత్మకమైన కళాశాలగా యస్.కె.బి.ఆర్. కళాశాలకు రాష్ట్ర వ్యాప్తంగా పేరుంది. దానికి కారణం మన కళాశాలలోని ఎందరో ప్రతిభావంతులైన అధ్యాపకులు ! వారిలో కొందరిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అధ్యాపక పురస్కారాలందజేసింది. వారి గురించి సంక్షిప్తంగా తెలుసుకొందాం.



## 1. కీ.శే. శ్రీ జి.పి. రామేశం :

పూర్తిపేరు శ్రీ గరిమెళ్ల ప్రభాకర రామేశం. రాష్ట్ర ప్రభుత్వం కళాశాల అధ్యాపకులకు అవార్డులను ప్రారంభించిన ప్రథమ సంవత్సరమే (1980 నవంబరు) వీరికి పురస్కారం లభించడం విశేషం.

మన కళాశాలలో గణిత విభాగంలో ప్రథమ శాఖాధిపతి. శ్రీ రామేశం కళాశాల చరిత్రలో ఎక్కువ కాలం (సుమారు రెండు దశాబ్దాలు) ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. "క్రమశిక్షణ" కు మారుపేరనిపించుకొన్నారు. గణిత శాస్త్రంలో శుద్ధ రేఖాగణితాన్ని ఖగోళశాస్త్రాన్ని బోధించడంలో నిష్ణాతులనిపించుకొన్న రామేశం గారికి గణిత శాస్త్ర బోధనలో తన దైన ప్రత్యేక శైలివుంది. దశాబ్దానికి పైగా 'ఆక్టా' అధ్యక్షునిగా కూడా సేవలందించిన శ్రీ రామేశం 10-11-82న పదవీ విరమణ చేశారు.

## 2. డా॥ బాలాంతరపు శ్యామలరావు :



1991 సెప్టెంబరులో ఈ పురస్కారాన్ని పొందిన డా॥ శ్యామలరావు ఈ కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థి కావడం విశేషం. ఆంగ్ల విభాగంలో ఉపన్యాసకునిగా, శాఖాధిపతిగా, 1990లో కొంతకాలం ప్రిన్సిపాల్‌గాను మొత్తం మన కాలేజీలో 40 సం॥లు సుదీర్ఘమైన సర్వీసు గల డా॥ శ్యామలరావు 11 ఎం.ఏ. పట్టాలు పొంది 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు' లోను 'కరికులమ్ వితే ఇంటర్‌నేషనల్' లోను చోటుచేసుకున్నారు. భవానీ భట్టాచార్య మీద పరిశోధన చేసి పి.హెచ్.డి. పొందడమే గాక, ఆయన పై ప్రత్యేక అధ్యయనం చేశారు. ఇండో ఆంగ్లికన్ సాహిత్యంలో అనేక పుస్తకాలను వెలువరించడంతో పాటు తెలుగులో కూడా రచనలు చేశారు. 30-4-95న పదవీ విరమణ చేశారు. ఎ.ఎస్.ఎన్. మహిళా కళాశాల (అమలాపురం) పాలకవర్గ సభ్యత్వం, ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ ఇండియన్ లిటరేచర్ లో రచనా భాగస్వామ్యం మొదలగు అనేక అదనపు అర్హతలు గల డా॥ శ్యామలరావు ప్రస్తుతం గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ రాజమండ్రిలో ఆంగ్ల విభాగాధిపతిగా, ఆచార్యునిగా పనిచేస్తున్నారు.




Scanned with OKEN Scanner



### 3. డా. పి.వి. సత్యనారాయణమూర్తి


1992లో ఈ పురస్కారాన్ని అందుకొన్న డా. పి.వి.యస్. గణితశాస్త్ర తపస్విగా పేరుపొందారు. 1977లో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి కాంపొజిషన్ ఆల్ జీబ్రాస్ అనే సిద్ధాంత వ్యాసానికి ఎం.ఫిల్ డిగ్రీని పొందారు. 1980లో అదే విశ్వవిద్యాలయం నుండి 'వేల్యుయేషన్స్ ఆఫ్ రేషనల్ కాంపోజిషన్ ఆల్‌జీబ్రాస్' అనే సిద్ధాంత వ్యాసానికి డాక్టరేట్‌తో పాటు కాలిఫోర్నియా గణిత నిపుణుడు హెరిస్టన్ ప్రశంసను కూడా పొందారు. 1972లో మద్రాసులోని రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీ మేథమాటిక్స్ లో జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆరుగురు ప్రతిభామూర్తులలో ఒకరిగా ఎంపికయ్యారు. 1976లో తెలుగు అకాడమీ ప్రచురించిన ఇంటర్, డిగ్రీ గణిత పాఠ్యపుస్తకాలకు గుణదోష నిర్ణేతగా వ్యవహరించారు. ఏ ప్రలోభాలకు లొంగక 36 సం॥రాలు మన కళాశాలలో గణిత శాస్త్ర అధ్యాపకునిగా శాఖాధిపతిగా పనిచేసిన డా॥ పి.వి.యస్. 28-2-98న పదవీ విరమణ చేశారు.

### 4. డా. పి.యస్.రెడ్డి



1993లో ఈ పురస్కారాన్ని పొందిన డా. పి. సత్యనారాయణరెడ్డి (కలం పేరు : పైడిపాల) ఈ ఏడుగురు పురస్కార గ్రహీతలలో చిన్నవయస్సులో ఈ అవార్డును అందుకొన్నారు. 1984లో 'ఆత్రేయ నాటకాలు - పూర్వాపరాలు' సిద్ధాంత వ్యాసానికి ఎం.ఫిల్ (ఆంధ్ర విశ్వవిద్యాలయం) పట్టాను, 1992లో 'తెలుగు సినిమా పాట' సిద్ధాంత వ్యాసానికి పి.హెచ్‌డి. (మద్రాసు విశ్వవిద్యాలయం) పట్టాను అందుకొన్నారు.

శ్రీ యస్పీ బాలసుబ్రహ్మణ్యం స్పాన్సర్ చేసి ప్రచురించిన 'తెలుగు సినిమా పాట' 1992 జూలైలో న్యూయార్క్'లో ఆటా మహానభల్లో ఆవిష్కరింపబడింది. ఇది తెలుగు సినిమా పాటలపై ప్రచురింపబడ్డ మొట్టమొదటి పరిశోధన గ్రంథం కావడం, విదేశాల్లో ఆవిష్కరింపబడిన మొదటి తెలుగు సిద్ధాంత వ్యాసం కావడం విశేషం! కవిగా, రచయితగా, నాటక కర్తగా, పరిశోధకునిగా అనేక రచనలు చేసిన డా॥ రెడ్డి ప్రస్తుతం తెలుగు శాఖలో రీడర్, మన కళాశాల స్వర్ణోత్సవ ప్రత్యేక సంచిక కమిటీ కన్వీనర్.



### 5. డా. ఆర్. రామం :

1995లో ఈ పురస్కారాన్ని పొందిన డా. రాపాక రామం చరిత్ర విభాగం అధిపతి. 1981లో పాట్నా విశ్వవిద్యాలయం నుండి 'ది ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫ్ బ్రిటిష్ పవర్ ఇన్ ది నార్థన్ సర్కార్స్ (1748-88) అనే సిద్ధాంత వ్యాసానికి డాక్టరేట్‌ను పొందారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సభ్యులుగా అనేక సదస్సులకు హాజరై పరిశోధన పత్రాలను సమర్పించారు. ఎ.పి. స్టేట్ ఆర్కీవ్స్ ప్రచురించిన ఇతిహాస్ పత్రికలో అనేక పరిశోధన వ్యాసాలు ప్రచురించారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్‌గా అయిదేళ్ళపాటు పనిచేసి (1984-89) పలు ప్రత్యేక శిబిరాలను నిర్వహించడమేగాక మైసూర్, మంగుళూరు, కాళహస్తిలలో జరిగిన జాతీయ సమైక్యతా శిబిరాలకు యన్.యస్.యస్. ప్రతినిధిగా హాజరయ్యారు. 13-5-98 నుండి 30-6-2001 వరకు ప్రిన్సిపాల్‌గా కళాశాలలో క్రమశిక్షణను, విద్యా ప్రమాణాలను పునరుద్ధరించడం కోసం అహర్నిశం శ్రమించారు.



Scanned with OKEN Scanner

## 6. డా. ఎమ్.వి. రామకృష్ణారావు :



1998 సెప్టెంబరులో ఈ పురస్కారాన్ని పొందిన డా॥ మూచిరాజు వెంకట రామకృష్ణారావు ఎమ్.ఆర్.కె.గా ప్రసిద్ధులు. ప్రస్తుతం వాణిజ్య శాస్త్ర విభాగంలో రీడర్. 1986లో ఉస్మానియా విద్యా విద్యాలయం నుండి అప్పటి వాణిజ్యశాస్త్ర విభాగశాఖాధిపతి, డీన్ అయిన ఆచార్య జె. సత్యనారాయణగారి పర్యవేక్షణలో 'ఎకనామిక్స్ ఆఫ్ కోకోనట్ కల్టివేషన్, ప్రోసెసింగ్ అండ్ మార్కెటింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్, అనే సిద్ధాంత వ్యాసానికి పి.హెచ్.డి. పట్టా పొందారు. యు.జి.సి. సదస్సులలోను, జాతీయ స్థాయి పత్రికలలోను అనే పరిశోధన పత్రాలను వెలువరించారు. మన కళాశాలలో 1981లో నూతన జాతీయ విద్యావిధానం మీద నిర్వహించిన సదస్సులో 'ప్రైవేటు కళాశాలలు-ఆర్థికాంశాలు' అనే పత్రాన్ని సమర్పించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ అసోసియేషన్ సభ్యులు. ప్రస్తుతం 'ఆక్టా' ఉపాధ్యక్షులు. యు.జి.సి.వారు మన కాలేజ్‌లో ప్రారంభించిన సులభ సంస్కృత సంభాషణ 'కోర్స్' కి కోర్డినేటర్ కూడా..



## 7. సి.వి. సర్వేశ్వర శర్మ :

1999 సెప్టెంబరు 5న రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని అందుకొన్న శ్రీ సి.వి.సర్వేశ్వర శర్మ, ఫిజిక్స్ రీడర్,

1968లో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫిజిక్స్ శాఖనుండి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులై మెట్‌కాఫ్ బంగారు పతకాన్ని పొందిన శ్రీ సర్వేశ్వర శర్మ ప్యాపులర్ సైన్సు రచయిత. 1984లో కోనసీమ సైన్సు పరిషత్‌ను ప్రారంభించి ఇంత వరకు 670 సభలు నిర్వహించారు. 'కొత్త శక్తిజనకాలు', 'శాస్త్రీయ విజ్ఞానంతో వ్యవసాయం' 'మన శరీర సంపదలు' పుస్తకాలకు 1985, 87, 91 సం॥రాలలో జాతీయ బహుమతులను పొందారు. ఆయన శాస్త్రీయ రచనలను పి.హెచ్.డి.తో సమానంగా పరిగణించి ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆయనను రీడర్ పదవికి అర్హునిగా ప్రకటించింది. పాఠశాల తరగతుల సైన్సు సిలబస్ నిర్మాణనిపుణునిగా ప్రభుత్వం చేత గుర్తింపబడి ఆరు నుండి పదవ తరగతి వరకు సైన్సు పుస్తకాలను రచించిన శ్రీ సర్వేశ్వర శర్మ సైన్సు నాటిక 'పరిష్కారం' 7వ తరగతి తెలుగువాచకంలో పాఠ్యాంశంగా నిర్ణయింపబడ్డం, మహారాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి వాచకంలో ఈయన 'అంతరిక్ష విజ్ఞానం' పాఠం చోటుచేసుకోవడం విశేషం.

శ్రీ శర్మకు మద్రాసు తెలుగు అకాడమీ 'ఉగాదిపురస్కారం-2000 కూడా లభించింది. 30-9-2000న పదవీ విరమణ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ పురస్కార గ్రహీతలైన అధ్యాపకులను అభినందిస్తూ, ఈ క్షేత్రయాత్ర కొనసాగాలని, ఈ అంకె సంఖ్యకు చేరుకుని రానున్న సంవత్సరాలలో మరిన్ని రాష్ట్ర స్థాయి పురస్కారాలు మన కళాశాల కీర్తి కిరీటంలో చేరాలని ఆశిద్దాం.

మనకళాశాల పూర్వవిద్యార్థులలో డా॥ ఆకోండి విశ్వనాధం (ఆంధ్రశాఖాధిపతి, సి.యస్.ఆర్. శర్మకళాశాల - ఒంగోలు), డా.జి. శ్యామ్యూల్‌మోజెస్ (రీడర్, కెమిస్ట్రీ, రాజమండ్రి ప్రభుత్వ కళాశాల) మొదలైన వారు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారాలను అందుకొన్నారు. వారి అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా ఎందరో పూర్వ విద్యార్థులు ఈ గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తున్నాం.



Scanned with OKEN Scanner

# మీడియా లో మా స్టార్‌లు

"ఇంతకీ మనదేవూరుసార్.." అనడిగారు
"అమలాపురం.." ముక్తకంఠంతో చెప్పారు
"అమలాపురమా?
-సినీ వాల్మీకి 'పైడిపాల' గారిలావున్నారు ?
- తెలుగు పుస్తక సమీక్షల మేస్త్రి 'చ్యా.నా.శాస్త్రి' గారిలా వున్నారు?
-రామజోగేశ్వరరావుగారి కబుర్లేమిటి ?
- సర్వేశ్వర శర్మగారి సైన్సు సంగతులేమన్నవున్నాయా ?".

అని ఏకరువు పెడుతున్న 'తుత్తి' వైపు విస్మయంగా చూశారంతా ! అందరిలో ముందుగా తేరుకున్న జగన్నాధం అడిగాడు.

"తుత్తిగారూ, మీకు మా మాష్టర్లంతా ఎలా తెలుసు ? మీరు వాళ్ల దగ్గర ప్రైవేటు చెప్పించుకున్నారా" అని.

"మీకు రామజోగేశ్వరరావుగారు తెలుసాండీ" అనిఅడిగాడొక స్టూడెంటు.

"రామజోగేశ్వరరావుగారు తెలుసు, హనుమంతరావుగారు కూడా తెలుసు" అన్నారు తుత్తి.

"మీరు అమలాపురంలో చదువుకున్నారా?" - వేరొక స్టూడెంట్ ప్రశ్న.

"కాదు. తెనాలిలో"

"మరి మా మాష్టార్లు మీకెలా తెలుసు?"

"నేను జర్నలిష్టుగా పనిచేశాను..."

ఇది ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో వెలువడిన 'అభిమాని పిలిచె' అనే సీరియల్‌లో 23-9-94 సంచికలోని భాగం...!

"అమలాపురం యస్.కె.బి.ఆర్. కాలేజ్ వంటి కాలేజీ మరోటుండదు. అంతమంది రచయితలు ఒకే కాలేజ్ నుంచి 'మీడియా' కి రాయడం అరుదు".

-ఇది విశాలాంధ్ర ప్రచురణాలయం మేనేజర్ శ్రీ పి. రాజేశ్వరరావు కితాబు.

...ఇలా కొనసాగిస్తే స్పోత్కర్ష అవుతుంది. మన కళాశాలలోని అధ్యాపకులలో ఎందరో ప్రసిద్ధులైన పండితులూ, కవులూ, రచయితలూ వున్నారు. వారి గురించి అందిన మేరకు సంక్షిప్త సమాచారాన్నివ్వడం ఈవ్యాసోద్దేశం.

## ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు.

సంస్కృత సాహిత్యంలో శిఖరాయమానమైన ప్రతిభామూర్తి ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు మన కళాశాలలో 1951 నుండి 60 వరకు సంస్కృత విభాగంలో అధ్యాపకునిగా పనిచేశారు ఆంగ్ల, హిందీ, సంస్కృతాలలో స్నాతకోత్తర పట్టభద్రులైన శ్రీరామచంద్రుడు గారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సంస్కృత ఆచార్యునిగా పనిచేసి పదవీ విరమణ చేశారు. రవీంద్రుని గీతాంజలిని సంస్కృతంలో అనువదించి అప్పటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు అంకితమిచ్చారు. బ్రహ్మసూత్ర భాష్యాలు, పతంజలియోగ శాస్త్రం, వివేకచూడామణి, ఉపనిషత్తులు మొదలైన వాటిని అనువదించారు. వాల్మీకి రామాయణాన్ని ప్రతిపదార్థతాత్పర్యాలతో పది భాగాలుగా అనువదించారు. కేంద్రీయ సంస్కృతపరిషత్తు, కేంద్రసాహిత్య అకాడమిలలో సభ్యునిగా పనిచేసిన శ్రీరామచంద్రుడు ఆనందవర్ధనుని ధ్వన్యాలోకానికి ఆంధ్ర వ్యాఖ్యానంరాశారు. 1999లో లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం నుంచి 'మహా మహోపాధ్యాయ' బిరుదుపొందారు. రాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్ చేతులమీదుగా గౌరవయోగ్యతా పత్రం పొందారు. 2001లో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు నుంచి 'తెలుగు ఆత్మ గౌరవ పురస్కారం' అందుకున్నారు. వ్యాకరణ, వేదాంత, అలంకార శాస్త్రాలలో అనేక గ్రంథాలు రచించిన శ్రీరామచంద్రుడు సురభారతి సమితికి కార్యదర్శిగా సంస్కృత అకాడమీ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈయన రాసిన "The Contribution of Pandita raya Jagannadha to Sanskrit Poetics" అనే ఆంగ్ల గ్రంథం దేశవిదేశాలలో అనేక ప్రశంసలు పొందిన ఉత్తమ పరిశోధన గ్రంథం. ఈయన ప్రస్తుతం హైదరాబాద్‌లో వుంటున్నారు.

## గూటాల కృష్ణమూర్తి.

ఏభయ్యవ దశకం ఉత్తరార్ధంలో మన కళాశాలలో ఆంగ్లోపన్యాసకులుగా పనిచేసిన శ్రీ గూటాల కృష్ణ మూర్తి ఇంగ్లాండు



Scanned with OKEN Scanner

వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. 1890-1900 మధ్య ఆంగ్లకవులపై విశేషమైన పరిశోధన చేశారు. డాక్టర్ జి.కె.గా ప్రసిద్ధులైన కృష్ణమూర్తిగారు జయప్రకాష్‌నారాయణ్‌గారి అనుయాయులు, మహాకవి శ్రీశ్రీ కి సన్నిహితులు. తెలుగులో కవిదస్తూరీతో తొలి కవితా సంకలనంగా "శ్రీశ్రీ మహాప్రస్థానం" ప్రచురించిన ఖ్యాతి ఈయనకే దక్కింది. పురిపండా అప్పలస్వామి గారి "పులిపంజా" కావ్యాన్ని పురిపండా స్వీయ కవితాగానం క్యాసెట్‌తో ప్రచురించడం మరో విశేషం. లండన్‌లో ఆంధ్ర ప్రచురణలు సంస్థ స్థాపించిన గూటాల కోనసీమను, మన కళాశాలను ఎప్పుడూ స్మరిస్తూ వుండే అభిమాని.

## వాసమూర్తి

వారణాసి సత్యనారాయణమూర్తిగారు రచనారంగంలో 'వాసమూర్తి' గా ప్రసిద్ధులు. 1953లో అమలాపురం మున్సిపల్ హైస్కూల్‌లో హిందీపండితులుగా పనిచేసిన తర్వాత 1966లో మన కళాశాలలో ఆంగ్లశాఖలో జేరి 1983లో పదవీ విరమణచేశారు. "పోస్టుమన్ చేసిన తమాషా" అన్న కథా సంకలనం తర్వాత నవలలు రచించారు. ఈయన రాసిన నవలల్లో "జీవిత సమరంలో" అనే నవల సినిమాగా వచ్చింది. బాలల కోసం 'సూర్యం కథ', అల్లరిగోపి అద్భుత యాత్ర వంటి చిన్న నవలలు రాసి దక్షిణ భాషా పుస్తక సంస్థ బహుమతి పొందారు. అల్లరిగోపీ అద్భుత యాత్ర నవల రష్యన్‌భాషలోకి అనువదింపబడి లక్షల ప్రతులు అమ్ముడుపోవటం గమనార్హం. ఇవిగాక "మంచీ-మర్యాదా" 'మిత్రునితో మంచీ - చెడు' 'దేశవిభజన విషాదగాథ' (అనువాదం) మొదలైనవి రచించారు. వాసమూర్తిగారు ఇంగ్లీషులో రాసిన పుస్తకాలలో "మార్క్సిజమ్ - రిలెవెన్స్ అండ్ ప్రాక్టీస్" అనే పుస్తకం ఎంతో ప్రాచుర్యం పొందింది. డెబ్భయి ఏడేళ్ళ వాసమూర్తిగారు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు.

## డాక్టర్ వక్కలంక లక్ష్మీపతిరావు

1953 నుండి 1986 వరకు శ్రీ కోనసీమ భానోజీరామర్సు కళాశాలలో అధ్యాపకులుగా, ఆంధ్రశాఖాధ్యక్షులుగా పనిచేసిన డా. వక్కలంక విద్యార్థుల మనస్సులలో 'వి.యల్.'గా సుస్థిర స్థానం వహించారు. ప్రాచీనాధునిక సాహిత్యాలకి వారధిలా నిలిచిన శ్రీ వక్కలంకవారు ముట్టని తెలుగు కవితా ప్రకియలేదు. స్వతంత్ర భారతి అనే వీరి బాలసాహిత్యం భారత ప్రభుత్వం వారి బహుమానం అందుకుంది. ఆంధ్ర, ఉత్కళ, మహారాష్ట్ర విద్యాలయాల్లో వీరి రచనలు పాఠ్యాంశాలుగా నిర్దేశింపబడ్డాయి. ఆకాశవాణి వీరి లలిత గీతాల్ని నిత్యం వినిపిస్తూనే ఉంటుంది. శ్రీమతి ఎస్. జానకి, శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యాలు పాడిన వీరి భక్తిగీతాలు 'ఆంధ్రపుణ్యక్షేత్రాలు' (గ్రామఫోనురికార్డు) ఖండాంతరాలలో ఆంధ్రహృదయాల్ని అలరిస్తూనే ఉన్నాయి. పారిజాతాపహరణం పై పరిశోధన చేసి డాక్టరేటు పొందిన వీరి రచనల మీద మరి కొందరు పరిశోధనలు చేసి పట్టాలందుకున్నారు. వీరినవ్య సంప్రదాయ కావ్యం 'వీరభారతం' రసజ్ఞుల ప్రశంసల నందుకొంది. వీరు కొన్ని చలన చిత్రాలకు పాటలను కూడా సమకూర్చారు.

## బంధకవి రామజోగేశ్వరరావు

మన కళాశాలలో 1961లో జంతుశాస్త్రం విభాగంలో అధ్యాపకునిగా జేరి 1998 లో ఆ శాఖాధిపతిగా పదవీ విరమణచేసిన శ్రీ బంధకవి రామజోగేశ్వరరావు బహుముఖ ప్రజ్ఞాశాలి. నాడీ జ్యోతిష, వాస్తుశాస్త్ర రంగాలలో జగమెరిగిన బ్రాహ్మణులు. ఆంధ్రప్రదేశ్ వన్య ప్రాణి రక్షణ సమితి గౌరవాధ్యక్షులుగా 'ఆక్టా' చైర్మన్‌గా ఎంతో కృషి చేశారు. 1997లో రవీంద్రభారతిలో 'తెలుగు వైభవ పురస్కారాన్ని' అందుకొన్న శ్రీ రామజోగేశ్వరరావుగారు మాల్దీవులలో "ఖగోళదర్శనం ప్రకృతి వైపరీత్యాలు" అనే అంశంపై ప్రసంగించి గౌరవ డాక్టరేట్ పొందారు. డబ్ల్యూ. హెచ్.ఒ. సంస్థ హైదరాబాద్, బెంగుళూరులలో నిర్వహించిన సభలలో "Alternative Medicine and Cancer" అనే అంశంపై మహోపన్యాసం చేసి ప్రశంసలు పొందటమేగాకుండా "జులాక్సికోగ్రఫీ" అనే అపురూప గ్రంథాన్ని రచించారు. అంతర్జాతీయ సదస్సులలో అపూర్వమైన జ్యోతిష, వైద్య అంశాలపై ప్రసంగించి శ్రోతల్ని మంత్రముగ్ధుల్నిజేసిన ప్రజ్ఞాశాలి. క్లైవ్ మనుమనుడైన పీటర్ హోల్ట్ రాసిన 'స్టార్స్ ఆఫ్ ఇండియా' గ్రంథంలో రామజోగేశ్వరరావుగారి గురించి 45 పుటలు కేటాయించడం విశేషం. వీరు రచించిన 'క్లినికల్ ఆస్ట్రాలజీ, 'చంద్రకళా నాడి' 'కాలజ్ఞానము - భార్గవ ముహూర్తం' మొదలగు గ్రంథాలు ఇటీవల విడుదల అయ్యాయి. వీరు 'ఆయ్ ఫాక్టో' సంపాదక వర్గ సభ్యులుకూడా. 2002 జూలై 4న డెట్రాయిట్‌లో జరుగనున్న 'ఆటా' మహాసభల్లో వీరిని సత్కరిస్తున్నారు.

'కాలజ్ఞాన చూడామణిగా' 'త్రికాలదర్శి' గా ప్రసిద్ధులైన రామజోగేశ్వరరావుగారి శిష్యబృందం, రామజోగేశ్వరరావుగారి దంపతుల పేరుతో కాకినాడలోను, వారి తల్లిదండ్రులపేరుతో



Scanned with OKEN Scanner

తణుకులోను ఛారిటబుల్ ట్రస్టులు ఏర్పాటు చేసింది తణుకులో కళ్యాణ మండపాన్ని శ్రీ బంధకవిగారు నిర్మించి సామాజిక సేవను అందించడం ప్రశంసనీయం.

## సి.వి. సర్వేశ్వర శర్మ

1968లో మా కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకులుగా చేరిన శ్రీ సి.వి. సర్వేశ్వర శర్మ అరవై పాపులర్ సైన్సు పుస్తకాలు రాసిన "సైన్సుస్టార్". ప్రజల వద్దకు సైన్సును తీసుకువెళ్ళాలన్న ఆశయంతో 'కోనసీమ సైన్స్ పరిషత్' ను స్థాపించి ఆరువందలకు పైగా సభలు జరపడం విశేషం. ఎన్నో పత్రికలలో శర్మగారి సైన్సువ్యాసాలు, శీర్షికలు పాఠకుల మన్ననలు పొందాయి. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ప్రసంగాలు చేసిన శర్మగారి పుస్తకాలకు మూడుసార్లు నేషనల్ అవార్డులు లభించాయి. 'సైన్స్‌టచ్' 'సైన్స్ ఫ్లాష్' వంటి పుస్తకాలు ఎంతో వ్యాప్తిచెందాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక గ్రహీత అయిన సర్వేశ్వరశర్మ సైన్సులో నాటికలు, రూపకాలు రాశారు. 2000, సెప్టెంబరు 30న పదవీ విరమణ చేసిన శర్మగారు అప్పటి రాష్ట్రపతి శ్రీ శంకర్ దయాళ్ శర్మచే సత్కారం పొంది సైన్స్ ఎగ్జిబిషన్‌ల ద్వారా జన విజ్ఞానాన్ని కలగజేయడమే కాకుండా పాఠ్యభాగరచయితగా కూడా వన్నెకెక్కారు.

## డా॥ బి.వి. రమణమూర్తి

'మార్గశీర్ష' కలం పేరుతో సంచలనాత్మకమైన నాటకాలు రచించిన డా. బి.వి. రమణమూర్తి 1971లో మన కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా చేరి.. ప్రస్తుతం రీడర్‌గా పనిచేస్తున్నారు. పూర్వాశ్రమంలో కవితలూ, గేయాలూ, కథలూ రాసి ఉత్తరార్ధంలో నాటక కర్తగా తన ప్రతిభను నిరూపించుకొన్నారు. ఈయన నాటకాల్లో 'పసుపుబొట్టు పేరంటానికి' (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ వారి అవార్డు నందుకొంది), సుప్తసింహం జూలు దులిపింది (ఇండియన్ నేషనల్ థియేటర్, హైదరాబాద్ రాష్ట్ర రచనల పోటీలో ఉత్తమ రచన) 'అమృతవర్షిణి' 'శ్వేతపత్రం' (పరిషత్తులలో 'రచన'తో పాటు బహుమతులు దోచుకొన్నవి) మొదలైన వాటి గురించి తెలియని నాటకాభిమానులుండరు. ఆంధ్రంతో పాటు సంస్కృతంలోనూ మాష్టర్ పట్టా తీసుకొన్న డా. రమణమూర్తి ఏనుగులక్ష్మణ కవి రచనలపై పరిశోధన చేశారు.

ప్రచారార్భాటాలకు దూరంగా వుండే తత్వంగల డా॥ రమణమూర్తిగారి 'కలం పేరు' చాలమందికి తెలియదు.

## గరిమెళ్ళ సోమయాజి శర్మ

మన కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పనిచేసి ప్రస్తుతం విజయవాడ - కె.బి.ఎన్. కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా వున్న సోమయాజి శర్మగారి పూర్తిపేరు గరిమెళ్ళ అచ్యుత సత్యశేష గిరిసోమయాజిశర్మ. సంస్కృతాంధ్రాలలో సోమయాజి శర్మ వంటి ఉద్దండపండితులు ఈనాడు అరుదు. దర్శనాలలో, తర్కశాస్త్రంలో కూడా విద్వాంసులైన శర్మగారు చిన్ననాటనే 'వాల్మీకి వృత్తాంతము' అనే ఖండకావ్యం రాశారు. గర్భబంధాదిచిత్ర కవిత్వాలతో 'శ్రీవేంకటేశ్వర శతకము' రచించారు. భోగీనీదండకము పోతన కృతమని సప్రమాణంగా నిరూపిస్తూ 'భోగినీ దండకము' ప్రచురించారు. "కర్ణాటక సాహిత్య దర్శనమ్" అనే సంస్కృత గ్రంథం, 'విశ్వనాథ రామాయణము - చందశ్శిల్పం "అనే విమర్శ గ్రంథం, బుద్ధ వరపు మహాదేవకవి 'శిశుపాల వధ' కావ్యానికి, వెంపరాల వారి 'శంకర విజయము' కావ్యానికి రాసిన పీఠికలు, "హల్లోహల" శబ్దంపై రాసిన సుదీర్ఘ వ్యాసం శర్మగారి పాండితీగరిమకు చిహ్నపతాకలు."మహాభారత కంటకోద్ధారః" అనే రచనలో కలియుగం, మహాభారత యుద్ధకాలం మొదలైన విషయాలను సాక్ష్యాధారాలతో నిరూపించి భారతీయ విద్యాభవన్ వారి ప్రశంసలు పొందారు.

## డా॥ పి.యస్.రెడ్డి

'పైడిపాల' కలం పేరుతో మిడియాకి యూనివర్శిటీలో చదివే నాటి నుంచీ పరిచితులు. కాలేజ్‌లో కూడా చాలమంది ఆపేరుతోనే వ్యవహరిస్తారు. తెలుగు శాఖలో రీడర్‌గా పనిచేస్తున్న డా. రెడ్డి 1993-94 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని అందుకొన్నారు. కథ, కవిత, నవల, నాటకం... అన్ని సాహిత్య ప్రక్రియల్లోనూ పత్రికలు, రేడియో, టీ.వీ, సినిమా.. అన్ని మాధ్యమాలకు రచనల్ని అందించారు. ఆచార్య ఆత్రేయ రచనల మీద తెలుగు సినిమా పాట వికాసం మీద చేసిన పరిశోధన ఆయనకు ఆ



Scanned with OKEN Scanner

విషయాలపై సాధికారమైన ముద్రను సాధించిపెట్టింది. తెలుగులో 200కు పైగా రాసిన వీరి కథల్లో కొన్ని బహుమతులను పొందాయి. కొన్ని హిందీ, కన్నడ భాషల్లోకి అనువదింపబడ్డాయి.

చెన్నపట్టణం పేరు చెప్పగానే అమలాపురం అధ్యాపకుల్లో గుర్తొచ్చే డా. పైడిపాల 'మనస్విని' ట్రస్టీ. 'ఆత్రేయ సాహితి' (ఏడు సంపుటాలు) సహ సంపాదకులు. సాంస్కృతికోత్సవాల నిర్వహణలోను వార్షికోత్సవ సంచికలను ముస్తాబు చెయ్యడంలోను ప్రత్యేకమైన శైలి గల డా. పి.యస్.ఆర్. ఈ స్వర్ణోత్సవ ప్రత్యేక సంచిక సంచాలకులు కూడా!

## డా. ద్వా.నా. శాస్త్రి

సాహితీ ప్రియులు సరదాగా పిలుచుకొనే 'సాహిత్య ఖజానా' ద్వా.నా. 1972లో లెక్చరర్‌గా చేరి ప్రస్తుతం తెలుగు రీడర్‌గా ఈ కళాశాలలో నిచేస్తున్నారు. మారేపల్లి రామచంద్రశాస్త్రిగారి కవిత్వంపై సమీక్షచేసి ఎం.ఫిల్. డిగ్రీని, సాహిత్య సంస్థల్ని మధించి పిహెచ్.డి. పట్టాన్ని అందుకున్న డా॥ ద్వా.నా. తెలుగు సాహిత్య చరిత్రని సృష్టించి సామాన్యుడికి తెలుగు మీద అభిమానం పుట్టించడంలో అహరహం శ్రమిస్తున్నారు. వేయికి పైగా సమీక్షావ్యాసాలు వ్రాసి పత్రికారంగానికి సేవలందించారు. కేంద్రసాహిత్య అకాడమీవారి 'భారత సాహిత్య విజ్ఞాన సరస్వం' లో 17 వ్యాసాలు వ్రాసి, రమారమి 20 పుస్తకాలు ప్రచురించారు. యు.జి.సి. నేషనల్ విజిటింగ్ ఫెలోషిప్ పొందిన (95-97) ద్వా.నా. తెలుగు విశ్వవిద్యాలయం పుస్తక ప్రచురణ సలహా సంఘ సభ్యులుగా, 'ఈమాట' ఇంటర్నెట్ సాహిత్య పత్రిక (అమెరికా)కు ఇండియాలో సంపాదకులుగా ఉంటూ సాహిత్యానికి సశాస్త్రీయమైన సేవలందిస్తున్నారు. ఇంతకీ ఈయన పూర్తిపేరు ద్వాదశి నాగేశ్వర శాస్త్రి.

## డాక్టర్ వాడవల్లి చక్రపాణిరావు

ముప్పయ్యేళ్ళుగా తెలుగుశాఖలో పనిచేస్తున్న డాక్టర్ వాడపల్లి చక్రపాణిరావు ప్రస్తుతం తెలుగు శాఖాధిపతి. తెలుగులో భాషాశాస్త్ర పరిణామవికాసాలపై ఎం.ఫిల్ చేశారు. "ఆంధ్రమహాభారతం – ద్రౌపది, ఒక ఐతిహాసిక విశ్లేషణ" పై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. బి.ఎ. విద్యార్థులకు పాఠ్యగ్రంథమైన "తెలుగు సాహిత్య చరిత్ర" కు సహరచయిత అయిన చక్రపాణిరావు సాహిత్య సుదర్శిని (వ్యాసాలు), కుండీ మొక్కలు (కథలు) భారత కథాభారతి, ట్యూనింగ్స్ (కవితలు) పుస్తకాలను ప్రచురించారు.

## డాక్టర్ మంతెన సూర్యనారాయణరాజు

తెలుగు శాఖలో రీడర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మంతెన సూర్యనారాయణరాజు కవి, కథకులు నాటక రచయిత. డి.వి. నరసరాజు గారి నాటకాలపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. ఆకాశవాణి కేంద్రాల ద్వారా రాజుగారి నాటికలు, కథలు ప్రసారమయ్యాయి. అనేక పుస్తకాలను ప్రచురించారు.

## ఇ.ఆర్. సుబ్రహ్మణ్యం

1973లో కెమిస్ట్రీ లెక్చరర్‌గా చేరిన ఇ.ఆర్. సుబ్రహ్మణ్యం జనవిజ్ఞానవేదిక, లోక్‌సత్తా వంటి సంస్థలలో అనేక జిల్లా రాష్ట్రస్థాయి పదవులలో కొనసాగుతూ సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్నారు. అక్షర గోదావరిలో రిసోర్స్ పర్సన్‌గా, 'జన్మభూమి' కార్యక్రమంలో సీనియర్ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్‌గా కూడా పనిచేశారు. లోక్‌సత్తా రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యునిగా, డివిజనల్ కన్వీనర్‌గా వున్న ఇ.ఆర్.సుబ్రహ్మణ్యం 'బాలజ్యోతి' పత్రికలో సైన్స్‌లోని వివిధ అంశాలపై రచనలు చేశారు. వయోజన విద్యావనరుల కేంద్రం, హైదరాబాద్ వారికి రచయితగా, 'తుఫాను' (జనవిజ్ఞాన వేదిక ప్రచురణ) రచయితగా 'విద్యార్థి చెకుముకి' సైన్సు మాసపత్రిక సంపాదక వర్గ సభ్యునిగా వున్న శ్రీ సుబ్రహ్మణ్యం ఇటీవలనే ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పి.హెచ్.డి. నిమిత్తం పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. కలకత్తా, భోపాల్, నాసిక్, హైదరాబాద్, మొదలైన కేంద్రాల్లో జరిగిన జాతీయస్థాయి శాస్త్ర విజ్ఞాన సదస్సుల్లో పాల్గొన్నారు.

## డాక్టర్ కస్తూరి హనుమంతరావు

తెలుగు శాఖలో రీడర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కస్తూరి హనుమంతరావు జ్యోతిష, వాస్తు శాస్త్రాలలో కృషిచేసి జన సామాన్యానికి అందుబాటులో వున్న సిద్ధాంతిగా పాపులర్ అయ్యారు. ముహూర్త విభాగంలో కూడా పాండిత్యం సంపాదించారు. హనుమంతరావు "శివ లీలా విలాసము – ఒక పరిశీలన" అనే అంశంపై పరిశోధన చేసి పి.హెచ్.డి పొందారు. పూర్వం నటుడిగా బుర్రకథ కళాకారుడిగా కూడా మిడియాకెక్కారు.

## శ్రీమతి పావనీసుధాకర్

మన కళాశాలలో ఆంగ్లోపన్యాసకురాలిగా పనిచేసిన శ్రీమతి పావనీసుధాకర్ ఆంగ్లశాఖాధిపతి కీ॥శే॥ పి.డి.విల్సన్ గారి కుమార్తె. ఈమె 'హాస్టల్' నవల ద్వారా తెలుగు పాఠకుల అభిమానాన్ని పొందారు. ఆంధ్రభూమి వారపత్రికలో వెలువడిన రెండు సీరియల్ నవలలు, అనేక కథలు పావనీ సుధాకర్ గార్కి మంచిరచయిత్రిగా గుర్తింపు తెచ్చిపెట్టాయి.



Scanned with OKEN Scanner

# ఈ ఆర్టిష్టులూ, కార్టూనిష్టులూ, జర్నలిష్టులూ... అంతా మనవాళ్లే !

మన కళాశాల విద్యార్థులు, విద్యారంగం, క్రీడారంగం, రాజకీయరంగాల్లోనే కాదు పత్రికారంగంలో కూడా తమ బహుముఖీనమైన ప్రతిభను చాటి గుర్తింపు పొందారు అయితే ఈ 'స్పెషలిష్టు' లంతా మన కళాశాలపూర్వ విద్యార్థుల 'లిష్టు' లోని వాళ్లేనని చాలామందికి తెలీదు.

ఆమాటకొస్తే ... ఆంధ్రప్రభ వంటి ప్రతిష్ఠాత్మకమైన దిన పత్రికకి సంపాదకులుగా పనిచేసి, సాహసోపేతమైన సంపాదకీయాలు రాసిన వి. వాసుదేవ దీక్షితులు, దేశ విదేశాలకు చెందిన ఎందరో ప్రముఖుల్ని ఇంటర్వూ చేసి ఎన్నో పరిశోధనాత్మక వ్యాసాలు రాసి ఉత్తమ జర్నలిష్టు అవార్డు అందుకొన్న నడింపల్లి సీతారామరాజు, 'మురికి కథలు' తో కోనసీమ డ్రైనేజ్ వ్యవస్థ ప్రక్షాళనకు కారకుడై అనేక సంచలన వార్తలను అందించిన నిమ్మకాయల శ్రీ రంగనాథ్, జర్మనీ బల్గేరియా మొదలైన విదేశాల కార్టూను ఎగ్జిబిషన్లలో కార్టూన్లను ప్రదర్శించిన ఆంధ్రజ్యోతి డైలీ కార్టూనిష్టు శ్యాంమోహన్, కార్టూన్ల పోటీలలో 20కి పైగా అవార్డులు గెలుచుకున్న శ్రీ వల్లి, సినిమాలకు సైతం పి.ఆర్.ఓ. గాపనిచేసిన డాషింగ్ లేడీ జర్నలిష్టు. శ్రీమతి కలిదిండి జయ మొదలైన వాళ్లంతా మన కోనసీమ వాళ్లేనని, మనవాళ్లేనని ... ఎంత మందికి తెలుసు ?

అందుకే అందినమేరకు పత్రికారంగ ప్రముఖులైన మనవాళ్ల పరిచయాలతో ఈ వ్యాసం -

**జర్నలిష్టులు ...**

**వి. వాసుదేవ దీక్షితులు :** 1942లో జన్మించారు. భానోజీ రామర్సు కళాశాలలో బి.యస్సీ చదివారు. శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, శ్రీ గూటాల కృష్ణమూర్తి, శ్రీ బాలాంత్రపు శ్యామలరావు వంటి గురువుల ప్రభావం వీరి మీద బాగా వుంది. కొంతకాలం డిఫెన్స్‌లో పనిచేసి తర్వాత ఆంధ్రప్రభలో ప్రవేశించి జర్నలిజంలో శిఖరాగ్రాన్ని చేరారు. వార్తలకోసం పత్రికలు చదివే పాఠకుల్ని సంపాదకీయ పఠనంవైపు మళ్లించిన పదునైన కలం వీరిది. అగ్రశ్రేణి సంపాదకులుగా ప్రశంసలందుకొన్న శ్రీ దీక్షితులుగారికి స్పష్టమైన ఆలోచన సొంతగొంతు, తగిన భాషాబలం ఉన్నాయి. అవసరాన్ని బట్టి మాటల్ని లలిత లలితంగాను పిడిబాకుల్లా చురకత్తుల్లా విసరడంలోను ఆయన కాయనే సాటి - పాత్రికేయసవ్యసాచి. వాటికి సాక్ష్యం 'ఖడ్గధార' సంపుటాలే! రేపటి తరం సంపాదకీయాల కవి మార్గదర్శకాలు !

**నడింపల్లి సీతారామరాజు**

**'ఉదయం సీతారామరాజు'** గా పేరొందిన రాజుగారు మన కళాశాలలో 70-72లో బి.ఏ చదివారు. అమెరికా విప్లవ వనిత "పేట్రీషియా"ను పరిచయం చేస్తూ వీరు వ్రాసిన తొలి వ్యాసం హత్తుకున్న ఆంధ్రప్రభదినపత్రిక వీరిని ఆంధ్రదేశానికి పరిచయం చేసింది. అది మొదలు శ్రీ నార్ల వారి ప్రోత్సాహంతో శ్రీ నడింపల్లి జర్నలిష్టుగా తన ప్రస్థానాన్ని సాగించారు. విద్యార్థిదశ నుండే ప్రజా ఉద్యమాల వైపు నిలిచిన రాజుఅనేక సార్లువిద్యార్థినాయకుడుగా జైలుకు వెళ్ళారు. ఎమర్జన్సీలోకొంతకాలం అజ్ఞాతవాసంలోకి వెళ్ళారు. పత్రికావృత్తిలో కూడా ప్రజా పక్షపాతిగానే ముద్ర వేసుకున్నారు. వీరు వ్రాసిన పలుపరిశోధనాత్మక వ్యాసాలు ఆంధ్రప్రభ ఎడిటోరియల్ పేజీలో ప్రచురించబడ్డాయి. శ్రీ ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేసినప్పుడు ఆయనను తొలిసారి ఇంటర్వ్యూ చేసిన ఘనత రాజుగారిదే ! అలాగే ఆ ప్రముఖనాయకుణ్ణి చివరిసారి ఇంటర్వ్యూ చేసింది కూడ వీరే !

తెలుగు పత్రికా రంగంలో సంచలనాలకు నాంది పలికిన 'ఉదయం' దినపత్రికలో ప్రాజెక్ట్ రిపోర్ట్ స్థాయినుంచి కీలక స్థానం వరకూ రాజుగారు ఎదిగారు. దానికి బ్యూరో చీఫ్‌గా పనిచేస్తూ 'ఉదయం' ప్రతినిధిగా 'తానా' సభల రిపోర్టింగ్‌కి అమెరికా వెళ్లివచ్చారు.. 'వార్త' దిన పత్రిక ప్రారంభం నుంచీ దానికి ప్రత్యేక ప్రతినిధిగా పనిచేశారు. ప్రపంచబ్యాంకు వ్యవహారాలపై ఆయన వాషింగ్‌టన్ నుంచి వ్రాసిన 'వార్తాకథనాలు' వార్తలో ప్రచురితమయ్యాయి. యాసర్ అరాఫత్, అమెరికా పార్లమెంటు స్పీకర్ ప్యాట్‌గింగ్రిచ్‌వంటి ఎందరో ప్రముఖుల్ని ఇంటర్వ్యూ చేశారు. ఐక్యరాజ్యసమితి ప్రతినిధులతో జర్నలిస్టుగా అనేక దేశాలను సందర్శించారు. ఆలిండియారేడియో, దూరదర్శన్‌లలో ఆయన చేసిన అసెంబ్లీ సమావేశాల సమీక్షలు శ్రోతల్ని ముగ్ధుల్ని చేసాయి. అంతర్విశ్వవిద్యాలయాల పోటీలలో 'ఉత్తమవక్తగా' శ్రీ ఎన్టీఆర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న శ్రీ రాజు, ఉత్తమ జర్నలిష్టుగా ఆనాటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి చేతులమీదుగా అవార్డు అందుకొనటం కోనసీమకి, మనకళాశాలకి గర్వకారణాలు !



Scanned with OKEN Scanner

**నిమ్మకాయల శ్రీరంగనాథ్ ...**

ఓ శుభోదయంలో 'ఉదయం' జర్నలిజంలోకి అడుగెట్టిన శ్రీరంగనాథ్ తన పరిశోధనాత్మక వార్తలతో పాఠకుల్ని ఆకుట్టుకున్నారు. కోనసీమ డ్రైనేజీ వ్యవస్థని క్షాళనం చేస్తూ వారు రాసిన 'మురికి కథలు' సంచలనం సృష్టించాయి. ఒక వామపక్షపత్రిక ఎడిటోరియల్ విభాగంలో పనిచేసిన శ్రీ రంగనాథ్ తరిమెలనాగిరెడ్డిగారి (ఇండియా మార్టిగేజ్‌ని 'తాకట్టులో భారతదేశం' పేర తెలుగులోకి తర్జుమా చేశారు. కాకినాడ నుంచి 'వార్తాకిరణం' ప్రసారం చేశారు. ఆ పత్రికలో పలు సంచలన - పరిశోధనాత్మక వార్తలను ప్రచురించారు. 'ఎ.పి. టైమ్స్' ఆంగ్లదిన పత్రిక బ్యూరో చీఫ్‌గా పనిచేశారు. 'వార్త' దినపత్రిక ఢిల్లీ రిపోర్టర్‌గాను, 'ఎక్స్‌ప్రెస్ న్యూస్ సర్వీస్' కి ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జ్‌గానూ వనిచేసి త్వరలో ప్రారంభం కానున్న 'శ్రీ' ఛానెల్‌కి తమ సేవలందిస్తున్నారు.

**ఆచంట సుదర్శనరావు ...**

ఈయన అప్పుడూ ఇప్పుడూ మంచి వక్త - మంచికవి. 'సరసం' వ్యవస్థాపకుడు. అమలాపురంలో సాహిత్య చైతన్యం తెచ్చిన వీరు ఎన్నో సాహిత్యసమావేశాలు నిర్వహించారు. 'ఈనాడు' సబ్ ఎడిటర్‌గా చేరి అనతికాలంలోనే ఆ పత్రిక రాజమండ్రి ఎడిషన్ రెసిడెంట్ ఎడిటర్‌గా ఎదిగారు. రాజమండ్రిలో స్వీయ సంపాదకత్వంలో పత్రికనొకదాన్ని తీసుకురావటమేకాకుండా, రాజమండ్రి సిటీకేబుల్ న్యూస్ నెట్ వర్క్ ఇన్‌ఛార్జిగా పనిచేశారు. తనదైన ఆత్మీయతతో అందర్నీ ఆకట్టుకునే మన 'సుదర్శనం' ప్రస్తుతం వార్త (విజయవాడ) ఎడిషన్ రెసిడెంట్ ఎడిటర్‌గా దర్శనమిస్తున్నారు.

**కొల్లూరి...**

కవిగా తెలుగువారికి పరిచయమైన కొల్లూరి 'ఎక్స్‌రే' మాసపత్రిక నడిపి చాలామంది కవులుకావడానికి తోడ్పడ్డారు. ఈయన సంపాదకత్వంలో ప్రచురించిన 'మినీకవితా విప్లవం' అప్పట్లో సంచలనం సృష్టించింది. ఎందరో మినీకవులకి ప్రోత్సాహం ఇచ్చింది. సమతా రచయిత సంఘం. (స.ర.సం) లో క్రియా శీలక సభ్యులుగా ఉన్న కొల్లూరి చిరంజీవి సినీమా పత్రికకి కొన్నాళ్లు ఎడిటర్‌గా పనిచేశారు. ప్రస్తుతం 'అంజలి' వారపత్రికను నడుపుతూన్న శ్రీ కొల్లూరి తమ సాహిత్య సేవకు గుర్తింపుగా శ్రీ పొట్టి శ్రీరాములు సెంటినరీ అవార్డు నందుకున్నారు.

**కలిదిండి జయ ...**

ప్రముఖ సినీవారపత్రిక 'సూపర్ హిట్' ఎడిటర్ శ్రీ బి.వి. రాజుగారి సతీమణి శ్రీమతి కలిదిండి జయ. ఈమె రాసిన పలువ్యాసాలు ఆంధ్రజ్యోతి, ఆదివారం సంచికలో ప్రచురితమయ్యాయి. 'జ్యోతిచిత్ర' సినీ వారపత్రిక రిపోర్టర్ గాను, 'విజయ' మాసపత్రిక ఎడిటోరియల్ విభాగంలోను 'చిరంజీవి' మాసపత్రిక అసోసియేట్ ఎడిటర్‌గాను పనిచేసి ప్రశంసలందుకొన్న శ్రీమతి జయ మంచి కథా సవలారచయిత్రిగాను ఖ్యాతినందారు. "ఆనందో బ్రహ్మ" "నిరంతరం" కథలకి జాతీయ అకాడమీ అవార్డులొచ్చాయి. 'కౌగిలి' 'వృత్తి' నవలలను రచించిన శ్రీమతి జయ కార్టూనిష్టకూడా. బహుముఖ ప్రజ్ఞాశాలిని, మనింటి ఆడపడుచు అయిన జయ ప్రస్తుతం 'సూపర్‌హిట్' సినీవారపత్రిక జనరల్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారు.

**వై.ఆర్.ఆర్.గాంధీ ...**

కథా రయితగా విద్యార్థి దశనుండి చిరపరిచితులు. రచయిత శ్రీ శాయితో కలిపి జంటగా కలం నడిపిన లబ్ధ ప్రతిష్ములు. 18 సంవత్సరాలు అమలాపురం రాజమండ్రిలలో ఈనాడు పత్రికకి స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేసి అవార్డులు రివార్డులు అందుకున్నారు. కొంతకాలం ఆకాశ వాణిలో ఎనౌన్సర్‌గా గొంతు విప్పిన గాంధీగారు స్థానిక కశాలలో పాఠాలు కూడా చెప్పారు. ఇప్పటికీ పత్రికా రంగంలోను రంగస్థల కళలోనూ ఫ్రీలాన్సర్‌గా సలహాదారుగా రజనీకారుడుగా పనిచేస్తూ ఆంధ్రులకీ ప్రవాసాంధ్రులకీ వారధిగా ఉంటున్నారు.

**వై. బాలు....**

తండ్రి గాంధీ అడుగుజాడల్లో, వై. రాజాబాలసత్యమూర్తి సైన్సు పట్టభద్రుడై, పత్రికా రంగాన్నే ప్రేమించాడు. 'ఈనాడు' సబ్ ఎడిటర్‌గా ఉంటూ ఆదివారం సంచికలో బాలవిహార్ శీర్షికకి జీవం పోస్తున్నారు. దశాబ్దంపైబడి సంపాదకీయ రచనా విభాగంలో ఛీఫ్ సబ్ ఎడిటర్‌గా, కథా రచయితగా పదిమంది మెప్పు పొందుతున్నారు.

**బొజ్జా కృష్ణ శాస్త్రి ...**

పేరును బట్టి ఆయన పలుకులెలా వుంటాయో ఊహించవచ్చు అంతరంగం కూడా అంతమెత్తనిది. ఆకాశవాణి విశాఖ, విజయవాడలలో పని చేసి ఊరూ, పేరూనిలుపుకున్నారు.



Scanned with OKEN Scanner

**వక్కలంక కిషోర్ & వక్కలంక రమణ ...**

కుంచె, కలం లాంటి సోదర సంబంధంవీళ్ళది. 'ఈనాడు' ఉపసంపాదకులుగా ఉమ్మడి పేరు సంపాదిస్తున్నారు. రమణ ఎన్నికల్లో చురకలు అంటిస్తూంటే, కిషోర్ బాలల శీర్షిక నిర్వహిస్తున్నారు. కిషోర్ కథలల్లుతూంటే రమణ వ్యాసాలు పేనతాడు. చదువుకునే రోజుల్లో ఇద్దరూ కాలేజి మాగజైన్ ఎడిటోరియల్ బోర్డు సభ్యులే !

**వ.నీ.రా....**

నిరా చూస్తే చాలు, వనీరా కలం తెరుచుకుంటుంది విరుచుకుపడుతుంది. చదువుకునే రోజుల్లోనే ఇతనిరాతల్ని పెద్ద పెద్ద కవులు పుక్కిటపట్టేవారు. క్లాస్‌రూంలో నల్లబల్లల మీద కుర్రాళ్లు రాసుకుపోతూండేవారు. ఇతడు సృష్టించిన 'లోహనది' ని చూసి ప్రముఖ విమర్శకులు పులకించారు. ఆంధ్రభూమిలో సబ్ ఎడిటర్‌గా పనిచేసే వీరి అసలు పేరు వక్కలంక సీతారామారావు.

**కూచిమంచి ఉదయ్...**

ఉదయ్.... ఉదయానికి సబ్ ఎడిటర్‌గా ఉన్నారు కొంతకాలం. 'వార్త'లో రాజమండ్రి ఎడిషన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. ఉదయ చైతన్యం వర్షించే కలం వీరిది.

**ఎమ్వీ రమేష్ ...**

రాజమండ్రిలో కూచిమంచి సత్యసుబ్రహ్మణ్యం గారి పర్యవేక్షణలో పనిచేసి, 'కోస్తావాణి' సబ్ ఎడిటర్‌గా సాహితీవ్యాసాలు విమర్శలు, కవితలు వ్రాశారు - జ్యోతిషం, ప్రాచీనాంధ్రసాహిత్యం వారి అభిమాన విషయాలు. ప్రస్తుతం 'వార్త' లో కెక్కారు.

**ముక్కామల చక్రధర్ ...**

ఆంధ్రభూమి, విశాఖపట్నం ఎడిషన్ బ్యూరోగా పనిచేస్తున్నారు. ఇదే పత్రిక హైదరాబాద్ ఎడిషన్‌లో కల్చరల్ రిపోర్టర్‌గా వీరందించిన సేవలు ప్రశంసనీయం.

**సి. యన్. యస్. యాజులు ...**

'ఆంధ్రభూమి', 'బొబ్బిలి పులి' పత్రికలలో రిపోర్టర్‌గా పనిచేసిన శ్రీ యాజులు ప్రస్తుతం 'తేజ' టి.విలో రిపోర్టర్‌గా పనిచేస్తున్నారు.

**యు. యస్. యల్. యన్. కామేశ్వరరావు...**

ప్రముఖ జ్యోతిశ్శాస్త్రవేత్త ఉపద్రష్ట కామేశ్వరరావుగారి పుత్రులు బి.కాం పట్టభద్రులు. ఈనాడులో సబ్ ఎడిటర్‌గా చేరి కాలమిష్టుగా ఎదిగారు.

**ఆర్టిష్టులూ - కార్టూనిష్టులూ ...**

**రోహిణీ కుమార్ :**

కెప్టెన్ డాక్టర్ భీమశంకరంగారి కుమారులైన రోహిణీకుమార్‌లో చిత్రకళాప్రతిభ తొమ్మిదయేట నుంచే ప్రారంభమయింది. పాఠాలు చెప్పిన మాస్టర్స్‌ని సినీమాస్టార్స్‌ని చిత్రిస్తుండేవారు. 1964లో జాన్ ఎఫ్‌కెనెడీ ముఖ చిత్రం మన కళాశాల వార్షిక సంచికలో వేసారు. కథారచనలో కూడా అందెవేసినచేయివీరిది. ప్రముఖ చిత్రకారులు పైడిరాజుగారి శిష్యులైన బి. మాధవరావుగారి శిక్షణలో స్కెచింగ్‌లోను పెయింటింగ్‌లోను తర్ఫీదు పొంది మద్రాసు ఫైనార్ట్స్ కాలేజీలోను, హైదరాబాద్ ఫైనార్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్ కాలేజీలోను చిత్రకళాభ్యాసం చేసి వేసవి శిబిరంలో విజయనగరం పైడిరాజుగారి వద్ద ప్రత్యేక శిక్షణ పొందారు. ఎన్నో స్కెచ్‌లు ల్యాండ్‌స్కేప్స్ సృష్టించినా ప్రచారానికిష్టపడరు. ఎన్నో అవార్డులందుకున్న ఈ ప్రతిభాకుమారులు ప్రస్తుతం జి.డి.సి. క్రియేటివ్ అడ్వర్టైజింగ్ ప్రై. లిమిటెడ్ హైదరాబాద్‌లో పనిచేస్తున్నారు.

**ఆశీర్వాదం ...**

శ్యాంమోహన్‌లాంటి ఉత్తమ కార్టూనిష్టుని మనకిచ్చిన గురువే శ్రీ ఉండ్రు ఆశీర్వాదం. ప్రముఖ శిల్పి శ్రీ పి.వి. రామారావు (కొత్తపేట)ని తీర్చిదిద్దిందీ శ్రీ ఆశీర్వాదమే - ఈయన ప్రోత్సాహంతో ఎందరో ఆర్టిష్టులు పుట్టి అమలాపురానికి వన్నె తెచ్చారు. పుస్తకాలకి ముఖ చిత్రాల్ని పత్రికలకి రేఖా చిత్రాల్ని, రంగుల చిత్రాల్ని సమకూర్చి పెట్టిన సవ్యసాచి శ్రీ ఆశీర్వాదం. సెయింట్‌జాన్స్ హైస్కూలులో డ్రాయింగ్ టీచరయిన శ్రీ ఆశీర్వాదం వందల సంఖ్యలో ఉత్తమ చిత్రకళాకారుల్ని తయారు చేయటమేకాకుండా తమ కార్టూన్లతో ఆయిల్ పెయింట్స్‌తో కవితలతో చిత్రకళా ప్రదర్శనల్లోను, సాహిత్య సభలలోను పాల్గొని సన్మానాలందుకున్నారు. 1975 తెలుగు మహాసభలో ప్రదర్శింపబడ్డ వీరి కళాచిత్రాలు వీరికి ప్రశంసాపూర్వకమైన ఆశీర్వాదాలందించాయి.



Scanned with OKEN Scanner

**శ్యాంమోహన్ ..**

శ్యాం మోహన్ 1980-86 మధ్య బి.ఏ చదువుతూ కార్టూనిష్టుగా ప్రముఖ పత్రికలకెక్కారు. 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ఆర్టిష్టుగా పనిచేసి 'కార్టూనిజమ్' 'లోకంతీరు' 'తుంటర్వ్యూ' వంటి శీర్షికలు నిర్వహించారు 'స్మైల్' పేరుతో రెండు కార్టూన్ కదంబాల ప్రత్యేక సంచికలను వెలువరించారు.

**శ్రీ వల్లి ...**

ఇది అందరికీ తెల్సిన కార్టూనిష్టు పేరయితే తక్కువమందికి తెల్సిన పేరు పోలిశెట్టి వీరభద్రరావు. బి.కాం పట్టభద్రులు 1981లో మొదటి కార్టూను ఆంధ్ర సచిత్రవారపత్రికలో పడటంతో పదిమంది దృష్టిలో పడ్డారు. ఉదయం, ఆంధ్రభూమి దినపత్రికలలో కార్టూనిష్టుగా పనిచేసిన శ్రీ వల్లి 1992 నుండి ఈనాడు (న్యూస్ టైం సెక్షన్)లో ఆర్టిష్టుగా పనిచేస్తున్నారు. రెండు పదుల అవార్డులు గెల్చుకున్న వీరి కార్టూన్లు సామాజిక స్పృహతో ఆకట్టుకుంటాయి. 1999లో "నవ్వు -నవ్వించు" పేరుతో వీరి కార్టూన్లు సంకలనంగా వచ్చాయి. 1985లో మన కళాశాల వార్షిక సంచిక ముఖ పత్రానికి రూపురేఖలద్దింది శ్రీ వల్లే !

**ఎమ్. రాము...**

1988-91 మధ్యకాలంలో మన కళాశాలలో బి.ఏ. పట్టభద్రులైన వీరి పూర్తి పేరు 'మాడా వెంకట రామలింగేశ్వరరావు 'బాలు బెస్ట్ జూనియర్ కాలేజిలో ఆంగ్లోపన్యాసకులుగా పనిచేస్తూ, హాబీగా 'కుంచె' నడుపుతున్నారు. విద్యార్థిదశనుండే ప్రారంభమయిన వీరి కార్టూన్ కళ సుమారు వేయికార్టూన్లని పొదిగింది. శ్రీ బాపు న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన, స్వాతి సపరివారపత్రిక కార్టూన్ల పోటీలో ప్రథమ బహుమతిని సాధించిన శ్రీరాము, అడపా తడపా ఉత్తమ బహుమతులతో సంచి నింపుకుంటూనే వచ్చారు. వెంకట్ అవార్డ్, సింహపురి క్రోక్విలర్ అవార్డు, కళాదర్బార్ కార్టూన్ అవార్డ్.. ఇలా మాడా వారు మూడైదుల అవార్డులు సొంతం చేసుకున్నారు. అన్నిటికన్నా మన కళాశాల విద్యార్థిగా ఉన్నరోజుల్లో (1991) కాలికట్ యూనివర్సిటీ అంతర విశ్వవిద్యాలయాలయువజోత్సవాలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున, కార్టూనిష్టు ప్రతినిధిగా ఎంపిక కావటం మనకు గర్వకారణం.

**హరి**

అసలుపేరు పి. హరినారాయణరెడ్డి - అసలు చదువు కెమికల్ ఇంజనీరింగ్. 1982-83లో మన కళాశాలలో బి.యస్సీ మొదటి సంవత్సరమే చదివారు. కాకినాడ నాగార్జున ఫెర్టిలైజర్సులో అసిస్టెంటు మేనేజరుగా పనిచేస్తూన్న వీరు, కార్టూనిష్టుగా మంచిపేరు గడించారు. దాదాపు నూరు కార్టూన్ల వరకు వివిధ పత్రికల్లో పడ్డాయి. ఎన్నో బహుమతులు మోసుకొచ్చాయి. సింహపురి క్రోక్విలర్స్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలోను, స్వాతి సపరివారపత్రిక (1986) రాష్ట్రస్థాయి పోటీలలోను, గీతాంజలి పత్రిక (1997) నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలోను అనేక బహుమతులందుకున్నారు.

**కళాధర్ బాపు ...**

పూర్తిపేరు కొరసాల వెంకటసత్యకళాధర్ బాపు. ప్రముఖ చిత్రకారులు కొరసాల సీతారామస్వామిగారి అబ్బాయి. మన కళాశాలలో 87-89 మధ్య ఇంటర్ చదివారు. అనంతరం జె.యన్.టి.యులో బాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్, ముంబాయిలో ఐ.ఐ.టి లో 'మాస్టర్ ఇన్ డిజైన్ చదివి నెదర్‌లాండ్స్ కంపెనీ 'సెన్‌బర్గ్' లో 'యూజబిలిటీ మేనేజరు' గా వనిచేస్తున్నారు. ప్రముఖ చిత్రకారులు 'బాపు' ప్రియశిష్యులు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'బాపు ఆర్ట్ గాలరీ' కి 'ఆర్కిటెక్ట్' గా నియమింప బడ్డారు.

**రంకిరెడ్డి ...**

అనగానే మీకేయన కార్టూన్లు గుర్తొస్తాయి. పేరు తెలుసుకోవాలనుకుంటారు. చంద్రశేఖరే ! అవును ఉదయంలో 'లేఔట్' ఆర్టిష్టుగా చేరి సబ్ ఎడిటర్ స్థాయి కెదిగారు. తర్వాత 'ఫ్యామిలీ డాక్టర్' ఆరోగ్య పత్రికలో పనిచేశారు.

**వెండి తెర - బుల్లి తెర**


ఈ రంగాల్లో రాణిస్తున్నవారికి పరిచయం అవసరం లేదు. ప్రముఖ చలనచిత్ర దర్శకులు కీ॥శే॥ కట్టా సుబ్బారావు, ప్రముఖ రచయితలు, నటులు శ్రీ ఎల్.బి. శ్రీరాం, శ్రీ కొంపెల్ల విశ్వం, డా॥ వై. ఫిలిప్ రాజు (బుర్రకథ కళాకారుడు-ఆంధ్రోపన్యాసకుడు, తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదు)

శ్రీ అద్దంకి స్వామినాయుడు (న్యూస్ రీడర్ 'ఈ' టివి) శ్రీ కె.వి. శ్రీరామ్ బుల్లి తెరనటుడు ('ఈ' టి.వి. సీరియల్), ప్రముఖ రంగస్థల నటుడు వర్ధమాన సినీనటుడు ఎం.డి. షహెన్‌షా, టీ.వీ కళాదర్శకుడు కూచి సాయి శంకర్... ఇంకా ఎందరో కళాకారులు మన కళాశాలనుంచి తెరకెక్కినవాళ్లే !

**ఇంకా ఇక్కడ ఖానోజీరామర్స్ ప్రాంగణంలో పూసిన పూలన్నీ దశదిశలకీ సువాసనలు పంచుతూనే ఉంటాయని, మాకు పులకలు రేపుతూనే ఉంటాయని చెప్పటానికే' ఈ కొద్దిపరిచయాలు - ఇకచాలు.**




Scanned with OKEN Scanner



Arudra Being Felicitated By
Sri R.V.S. suryanarayana Raju



Manasukavi Acharya Atreya Guest of Honour.
For Statelevel Inter Collegiate Competitions



Sri Jandhyala Being Felicitated By Sri R.V.S. Suryanarayana Raju on the eve of annualday in march 2000



Sri Sirivennela sitarama Sastry Being Felicitated By Sri J.V.G.R. Bhano



Rolling cups and Mementoes instituted By Donors For The State Level Inter Collegiate Competitions

Scanned with OKEN Scanner

# FELICITATIONS TO
# Sri G.M.C. BALAYOGI

Hon:ble Speaker, lok sabha


On 21-07-2000 On the occasion of the presentation of Rs 20 lakhs by ONGC and GAIL to college







Scanned with OKEN Scanner



Sri G.M.C. Balayogi Honble Speaker, Loksabha.
Laying foudation stone for M.C.A. Building




Sri G.M.C. Balayogi, Honble Speaker, Loksabha. With our president, Secretary and Dr. M. satyanarayana Rao M.L.A.



Inaguration of M.C.A. Building By Sri G.M.C. Balayogi, Honble Speaker, Loksabha.

Scanned with OKEN Scanner

# SOME OF OUR PROMINENT SPEAKERS WHO BAGGED NUMBER OF PRIZES FOR OUR COLLEGE IN VARIOUS INTERCOLLEGIATE DEBATING COMPETITIONS



**P.K. Rao**
60-63 Degree Student
Present G.B. Member




**N. Sitarama Raju**
1971-73




**GSRK Subrahmanyam**
B.Com. 1973-76




**V. Bhavani Shankar**
B.Com. 1973-76



**V.S.S. Srinivas**
B.S.C. 1985-88



**V. Swami Naidu**
B.A



**M. Rama Subba Rao**
B.Com 1991-94



**D. Sasikanth**
B.Com. 1991-94



**P. Manasa**
B.A. 1995-97

Varanasi Suryanarayana : 1956-58
M. Prathibha Kumari : 1957-60
Kasibhatla Krishna Murthy : 1959-62

L. Annapurna Sarma : 1973-75
Kottapalli Appa Rao - 1976-79
G. Devi

Scanned with OKEN Scanner

# మన కళాశాలలో రాష్ట్ర స్థాయి ఆంతర కళాశాలల సాంస్కృతికోత్సవాలు

కాశీ వర్ధుల విశ్వనాథ శాస్త్రి
M.Sc., M.Ed., M.Phil., PGDCS
గణితశాఖాధ్యక్షులు.

సాహిత్య, సాంస్కృతిక రంగాలలో శ్రీ కోనసీమ భానోజీరామర్స్ కళాశాల విద్యార్థులు తులనాత్మకమైన వివేచనతో తమ ప్రతిభా పాటవాలను పెంపొందించుకోవడానికి స్ఫూర్తినిస్తాయనే ధ్యేయంతో 1985లో ప్రప్రథమంగా ఈ కళాశాలలో రాష్ట్రస్థాయి ఆంతర కళాశాలల పోటీలకు అంకురార్పణ జరిగింది. ఈ పోటీలకు రోలింగ్ షీల్డ్‌లు బహూకరించడానికి ముందుకొచ్చిన స్థానిక దాతల వితరణతో, అప్పటి ప్రిన్సిపాల్ శ్రీ వి. వేణుగోపాల్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ శ్రీ డి.జి.కె. రాజుగార్ల ప్రోత్సాహంతో, ఆంధ్రోపన్యాసకులు డా॥ బి.వి. రమణమూర్తి (మార్గశీర్ష), డా॥ పి.ఎస్.రెడ్డి (పైడిపాల) ఈ సాంస్కృతికోత్సవాలకు రూపకల్పన చేశారు. పాలకవర్గ అధ్యక్షులు శ్రీ యన్. రామభద్రరాజు, కార్యదర్శి శ్రీ జె.వి.జి. ఆర్. భానో ఈ ఉత్సవ నిర్వహణకు తమ ఆమోదాన్ని, ఆశీస్సులను అందచేసారు.

ఈ నేపథ్యంలో 1984-85 విద్యా సంవత్సరంలో 1985 ఫిబ్రవరి 16, 17 తేదీలలో మొదటి సారిగా తెలుగు డిబేట్, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం-అనే మూడు అంశాలలో ఈ పోటీలు నిర్వహింపబడ్డాయి. ఆయేటి పోటీలలో అనంతపురం నుంచి యిటు విశాఖపట్నం వరకు 12 కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఆ తర్వాత 1985-86 విద్యా సంవత్సరానికి 1985 డిశంబర్ 29, 30, 31 తేదీలలో ద్వితీయ ఆంతరకళాశాలల సాంస్కృతికోత్సవాలను నిర్వహించాం. ఈ ఉత్సవాల్లో ఇంగ్లీష్ డిబేట్‌ను కూడా అదనంగా చేర్చడం జరిగింది. ఇలా 1985లో గట్టి పునాది వేసుకొన్న ఈ ఉత్సవాలు ఏటా ఒక్కొక్క అంశాన్ని చేర్చుకొంటూ 1989 నాటికి సర్వ జనాదరణను, ప్రచారాన్ని పొంది ప్రతిష్ఠాకరమైన స్థాయి నందుకొన్నాయి. క్రమంగా అంశాల సంఖ్య 10కి, పాల్గొనే కళాశాలల సంఖ్య 36కి చేరాయి. కళాశాలలో అనూహ్యంగా సంభవించిన కొన్ని పరిణామాల వలన సాంస్కృతికోత్సవాల పరంగా 80లలోని వైభవం 1990 నుంచి కొంత తగ్గుముఖం పట్టింది. తిరిగి గత మూడు నాలుగేళ్ళుగా పూర్వవైభవాన్ని పునరుద్ధరించడానికి కృషి జరుగుతోంది. 13వ రాష్ట్రస్థాయి ఆంతర కళాశాలల సాంస్కృతికోత్సవాల నిర్వహణకు 'కోకాకోలా' వారి ప్రోత్సాహం లభించడం మా ఉత్సాహాన్ని ఇనుమడింపచేసింది. తెరచాటున జరిగే అంశాలుకాకుండా, ప్రేక్షక జనరంజకంగా రంగస్థలం మీద నిర్వహింపబడే అంశాలకు ప్రాధాన్యతనీయడం, పోటీలలో పాల్గొనే విద్యార్థినీ, విద్యార్థులకు వసతితోపాటు, భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేయడం మన కళాశాల ప్రత్యేకత.

ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాల ముగింపు రోజున ఏర్పాటు చేసే బహుమతి ప్రదానోత్సవ సభకు వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి వారి సందేశాలతో యువతరాన్నుత్తేజపర్చడం మా కార్యక్రమంలో మరో ముఖ్యాంశం. ఈ విధంగా వచ్చిన అతిథులలో ప్రముఖ కవులు ఆచార్య ఆత్రేయ, డా॥ ఆరుద్ర, డా॥ జె. బాపురెడ్డి, శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి, ప్రముఖ రచయితలు శ్రీ యండమూరి వీరేంద్రనాథ్, శ్రీ కొండముది శ్రీ రామచంద్రమూర్తి, విద్యావేత్తలు డా॥ బేతవోలు రామబ్రహ్మం; నాగార్జున విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య సి.వి. రాఘవులు, జస్టిస్ పున్నయ్య, సినీ దర్శకులు కృష్ణవంశీలు వున్నారు; వీరంతా విద్యార్థిలోకంలో సమైక్యతా భావాన్ని ప్రోత్సహించడానికి ఈ ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని తెలియజేసారు.

భారీ స్థాయిలో ఎంతో హుందాగా, సాదరంగా, నిష్పక్షపాతంగా నిర్వహింపబడే ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులు తమ తమరంగాలలో సమున్నత స్థానాన్ని, గౌరవాన్నీ పొందుతున్నారు. బ్రెయిలీలిపిలో 26 గంటలు నిర్విరామంగా భగవద్గీతను వ్రాసి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో తన పేరు నమోదు చేసుకొన్న అంధ విద్యార్థిని కె.ఎల్. నారాయణమ్మ బి.వి.కె. కళాశాల తరపున పోటీలలో పాల్గొని తన ప్రతిభను చాటుకొంది. ఉత్సవాలను ప్రారంభించిన తొలినాళ్ళలో వరుసగా రెండు సంవత్సరాలు ఉత్తమ వక్త బహుమతి అందుకొన్న శ్రీ ఎస్.ఎస్.మనోరంజన్ (అనంతపురం) ప్రస్తుతం కాకినాడ నెహ్రూ యువక కేంద్రంయూత్ కో ఆర్డినేటరుగా పనిచేస్తున్నారు. ఉత్తమ వక్త బహుమతి పొందిన బి.వి.కె. కళాశాల విద్యార్థి శ్రీ ఆర్.వి.ఎల్.ఎన్. శర్మ నేడు ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రంలో అనౌన్సర్.



Scanned with OKEN Scanner

ఆంతర కళాశాలల సాంస్కృతికోత్సవాల ఆంధ్రాంగ్ల వక్తృత్వపు పోటీలలో వరుసగా బహుమతులు గెలుచుకొన్న శ్రీ ఆర్.వి.బలరామ్ (లయోలా కాలేజ్, విజయవాడ) ప్రస్తుతం హైదరాబాద్‌లో కస్టమ్స్ ఎసైజర్ (ఐ.సి.యస్.) గా పనిచేస్తున్నారు. అదే కళాశాల నుండి మన వక్తృత్వపు పోటీలలో పాల్గొన్న వారి సోదరులు శ్రీ ఆర్.విజయ కృష్ణ ఐ.పి.యస్. అధికారిగా వున్నారు. హిందూకాలేజ్ గుంటూరు నుండి మన పోటీలలో పాల్గొని బహుమతులందుకొన్న శ్రీ కె. ఆనంద్ రాష్ట్రఎన్నికల కమిషన్‌లో సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 'నువ్వేకావాలి' ద్వారా ప్రతిభావంతులైన చలన చిత్ర దర్శకుడుగా పేరు పొందిన శ్రీ వి.యస్. ఆదిత్య సిద్ధార్థ కళాశాల (విజయవాడ) తరపున మన సాంస్కృతికోత్సవాలలో పాల్గొని బహుమతులందుకొన్న అభ్యర్థే. తనమధుర గానామృతంలో మనలను ఓలలాడించిన గాయని రాజకుమారి రాజమండ్రిలో సంగీత కళాశాలనిర్వహిస్తూ ఎంతో మంది యువగాయనీ, గాయకులను ప్రోత్సహిస్తున్నారు. శాస్త్రీయ సంగీతంలో బహుమతి విజేత రమాప్రభ నేడు హైదరాబాద్ దూరదర్శన్‌లో శాస్త్రీయ సంగీత కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వర్ధిష్ణు సినీ రచయిత శ్రీ పి. కులశేఖర్, టి.విలో వార్తలు చదివే వైదేహి, సినీగాయని ఉష, 'పాడుతాతీయగా' కార్యక్రమంలో పాల్గొన్న సంధ్యాదీప్తి, సాయికృష్ణ చైతన్య మొ॥ వారు మన ఆంతర కళాశాలల పోటీలలో పాల్గొన్నారు. ఆంతర కళాశాలల పోటీలలో నిర్వహించబడే అంశాలు, వాటికి బహుమతులు అందజేసిన దాతల పేర్ల వివరాలు ఈ క్రింద తెలియజేస్తున్నాము.

1.తెలుగు డిబేట్ :

ప్రథమ బహుమతి : శ్రీమతి గంగాయమ్మ & నరసింహరాజు మెమోరియల్ కప్
దాత : శ్రీ ఆర్.వి.యస్.సూర్యనారాయణ రాజు

2. సంస్కృత వక్తృత్వం :

ప్రథమ బహుమతి : శ్రీమతి నడింపల్లి సీతాదేవి మెమోరియల్ కప్
దాత : శ్రీ నడింపల్లి రామభద్రరాజు, పాలకవర్గ అధ్యక్షులు

3. ఆధ్యాత్మిక ప్రసంగం (వక్తృత్వం) :

ప్రథమ బహుమతి : శ్రీ మాచిరాజు వెంకట చలపతిరావు మెమోరియల్ కప్
దాత : డా॥ యమ్.వి. రామకృష్ణారావు, రీడర్ (కామర్స్)
ద్వితీయ బహుమతి
దాతలు : 1. శ్రీ యస్.యమ్.వి.ఆర్.జి. కృష్ణస్వామి, లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్ (రిటైర్డ్)
2. డా॥ వి. చక్రపాణిరావు, రీడర్ (తెలుగు)

4. క్రిస్-క్రాస్ (తెలుగు)

ప్రథమ బహుమతి : శ్రీ ఎ.వి.వి. సత్యనారాయణ మెమోరియల్ షిర్డిసాయి మందిర్ రోలింగ్ ట్రోఫి
దాత : శ్రీ ఎ.వి. అప్పారావు, అడ్వకేట్

5. ఇంగ్లీష్ డిబేట్ :

ప్రథమ బహుమతి : మాస్టర్ హనుమత్ రామసుబ్రహ్మణ్య మెమోరియల్ కప్
దాత : శ్రీ గరిమెళ్ళ విశ్వేశ్వరరావు, లెక్చరర్ ఇన్ మేథమెటిక్స్ (రిటైర్డ్)

6. కూచిపూడి నృత్యం :

ప్రథమ బహుమతి : కుమారి పద్మావతి మెమోరియల్ కప్
దాత : కీ॥శే॥ నడింపల్లి సుబ్బరాజు (కోడూరుపాడు)
ద్వితీయ బహుమతి : డా॥ కె. హరిహరస్వామి



Scanned with OKEN Scanner

7. శాస్త్రీయ సంగీతం :

ప్రథమ బహుమతి : శ్రీ పెనుమత్స వెంకటరాజు మెమోరియల్ కప్

దాత : డా॥ పి. చిరంజీవిరాజు & డా॥ శ్రీమతి పి.వి.సత్యవతి

8. బృందగానం :

ప్రథమ బహుమతి : శ్రీ పాలెపు సూర్యనారాయణమూర్తి మెమోరియల్ కప్

దాత : శ్రీ పాలెపు సత్యనారాయణ, సూపరిండెంట్ (రిటైర్డ్)

9. ఇండియన్ పాప్ మ్యూజిక్ :

ప్రథమ బహుమతి : శ్రీ జె.వి.యస్. నరసింహభానో మెమోరియల్ రోలింగ్ ట్రోఫీ

దాత : శ్రీ జె.వి. శ్రీనివాస రామర్స్ (పేరూరు), పాలకవర్గ సభ్యులు

10. ఆల్ రౌండ్ ఫస్ట్ :

శ్రీ మంగిపూడి సీతారామయ్య మెమోరియల్ కప్

దాత : శ్రీ యమ్.యస్.యన్. మూర్తి, హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్ (మేథమెటిక్స్) (రిటైర్డ్)

యాజమాన్యం అండదండలు, దాతల సహకారం, ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ప్రోత్సాహం, విద్యార్థుల సహాయంతో ఈ కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహిస్తూ వస్తున్నాము. కళాశాల స్వర్ణోత్సవ సంవత్సరంలో 16వ రాష్ట్ర ఆంతర కళాశాలల ఉత్సవాలు నిర్వహించడానికి సన్నాహాలు సాగుతున్నాయి. ఆగామి కాలంలో ఈ ఉత్సవాలు పదిహేను సంవత్సరాల ప్రమాణాలను పాటిస్తూ ఇతోధికమైన ఉత్సాహంతో నిర్వహించబడతాయని ఆశిస్తున్నాము.

ఈ సాహితీ సాంస్కృతిక కార్యక్రమాల శాఖ నిర్వాహకులందరికీ, తమవంతు సహకారాన్ని అందించిన అందిస్తున్న పాలకవర్గానికి, తొలినాళ్ళలో ఈ సాంస్కృతికోత్సవాలను గట్టి చేయూత నిచ్చిన శ్రీ ఆర్.వి.యస్. సూర్యనారాయణరాజుగార్కి (పాలకవర్గ సభ్యులు) కీ॥శే॥ నడింపల్లి సుబ్బరాజు గార్కి, (పాలక వర్గ సభ్యులు,) ప్రిన్సిపాల్స్‌కు, అధ్యాపక మిత్రులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు, బహుమతులను అందచేసిన దాతలందరకు ప్రత్యేక కృతజ్ఞతలు.

## స్వాగతం

- డా॥ పైడిపాల

స్వాగతం సుస్వాగతం స్వాగతం సుస్వాగతం

స్వాగతం పలుకుతోంది కోనసీమ కోయిల
పాదాలను కడుగుతోంది మా పావన గౌతమి

ఇరువైపుల తరునికరం వందనాలు చేస్తోంది
కొబ్బరాకు వింజామర చల్లగాలి వీస్తోంది ॥ స్వాగతం పలుకుతోంది ॥

గాలి సోకి వెదురు తోపు వేదాలను చదువుతోంది
తేనె పనస తిన్న వాణి పన్నీటిని చిలుకుతోంది ॥ స్వాగతం పలుకుతోంది ॥

కనువేదురు మా పుడమి కవిత పాంగి పారలుతుంది
పటిమీది పడవ పాట ఎదయెదను మీటుతుంది

స్వాగతం పలుకుతోంది కోనసీమ కోయిల
పాదాలను కడుగుతోంది మా పావన గౌతమి

అంతర కళాశాలల సాంస్కృతిక పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా (డిశంబరు, 29, 1985) రచించిన ఈ ఆహ్వాన గీతానికి శ్రీ కె. విశ్వనాధ శాస్త్రి, గణిత శాస్త్రాధ్యాపకులు స్వరకల్పన చేశారు. కోనసీమ అంతటా ఈ గీతం విశేష ప్రాచుర్యాన్ని పొందింది.



Scanned with OKEN Scanner

# క్రీడారంగంలో మన కళాశాల

కె.ఆర్. బ్రహ్మానందం, లెక్చరర్ ఇన్
ఫిజికల్ ఎడ్యుకేషన్ - (రిటైర్డ్)

**మన కళాశాల పేరు వినగానే క్రీడాకారులకు 'బాస్కెట్‌బాల్' గుర్తొస్తుంది. ఇతర క్రీడల్లో కూడా వైపుణ్యంవున్నా మన కళాశాలలో అప్పుడూ యిప్పుడూ బాస్కెట్‌బాలికే అగ్రతాంబూలం.**

యస్.కె.బి.ఆర్. కాలేజీ ఆనాడు అన్ని క్రీడల్లోనూ 'ఆల్‌రౌండ్ టాలెంట్' చూపించేదనీ, యస్.కె.బి.ఆర్. కాలేజీ పాల్గొంటుదంటే ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ పోటీల్లో ప్రత్యర్థులు భయపడిపోయేవారనీ 1995-96 సిద్ధార్థవారి 'సృజనోత్సవ్' బహుమతి ప్రదానోత్సవసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు శ్రీ జి. బుచ్చయ్య చౌదరి అన్నారు.

విశాలమైన క్రీడా మైదానం మన కళాశాలకు వరం. ఆనాటి కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్ పెద్దాడ రామచంద్రరావు, సుబ్బరాజు, జి.పి. రమేశంగార్లకు క్రీడల పట్ల వున్న శ్రద్ధ, అవగాహనల వల్ల - క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం లభించింది. క్రీడారంగానికి సకల సౌకర్యాలు సమకూరాయి. సిమెంట్ చేసిన బాస్కెట్‌బాల్ కోర్టు, ఫ్లడ్‌లైట్స్‌తో టెన్నిస్‌కోర్టు, ఫుట్‌బాల్, వాలీబాల్, బాల్‌బాడ్మింటన్, ఖోఖో కోర్టులు- కళాశాల ఆవరణలో పక్కాగా ఏర్పాటు చేయబడ్డాయి. కాలేజీలో మొట్టమొదటి వ్యాయామోపాధ్యాయులు శ్రీ పోడూరి కృష్ణమూర్తి క్రీడారులకు తగిన శిక్షణ నిచ్చి - ప్రోత్సహించడంవల్ల ఆ తరానికి ఆటలపట్ల ఆసక్తి ఏర్పడి, ఆతర్వాత ఒక ఒరవడి ఏర్పడింది.

కాలేజీ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే అంటే 1951-52లో యూనివర్సిటీ షటిల్ బాట్‌మెంటన్ విజేతలుగా మన కాలేజీ టీము నిలచింది. 1952లో వరుసగా 8 సంవత్సరములు అపజయమెరగని జట్టుగా నిలిచిన కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీ జట్టును ఓడించి బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్‌ను సాధించారు. ఆ జట్టుకు శ్రీ ఆకుల కోదండరామం నాయకత్వం వహించారు (ఆకుల కోదండరామం హోమ్ గార్డ్‌గా ప్రభుత్వం నుండి స్వచ్ఛంద సంస్థల నుండి అనేక బహుమతులను అందుకొన్నారు). అదే సంవత్సరంలో తణుకులో జరిగిన రాష్ట్ర బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో ఛాంపియన్ షిప్ సాధించారు. అప్పటి నుండి బాస్కెట్‌బాల్ క్రీడలో కాలేజీ టీమ్ వెనుతిరిగి చూడలేదు. 1952 నుండి 1960 వరకు ఇటు యూనివర్సిటీ అటు రాష్ట్రపోటీలలో అజేయంగా నిలచింది. ఈ కాలంలోనే బాస్కెట్‌బాల్ క్రీడలో రాష్ట్రజాతీయస్థాయిల్లో ఎంతో మంది బాస్కెట్‌బాల్ క్రీడాకారులుగా పాల్గొని ప్రసిద్ధి చెందారు. వారిలో డి. జోసెఫ్, పి. అబ్బులు, ఎల్.ఆర్.కె.మూర్తి. ఆర్. వెంకటపతిరాజు, కె. ఆర్. బ్రహ్మానందం, ఎమ్.ఎస్.రాజు, కె.మోహనరావు, కేతా జానకిరామయ్య అనేక పర్యాయాలు అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో ఆంధ్రాయూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించడమే గాక అంతర్‌రాష్ట్ర పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. డి. జోసెఫ్, పి. అబ్బులు, ఎల్.ఆర్. కె. మూర్తి, ఆర్. వెంకటపతిరాజు, కె.ఆర్. బ్రహ్మానందం, ఎమ్.ఎస్.రాజు, కేతా జానకిరామయ్య, యూనివర్సిటీ జట్టు కెప్టెన్స్‌గాను, రాష్ట్ర జట్టుకు వైస్-కెప్టెన్‌గాను వ్యవహరించారు. వీరిలో డి. జోసెఫ్, పి. అబ్బులు ఇండియా జట్టుకు ప్రోబబల్స్‌గా ఎన్నికయ్యారు. ఎల్.ఆర్.కె.మూర్తి, ఆర్. వెంకటపతిరాజు, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నత పదవులు నిర్వహించి రాష్ట్రజాతీయస్థాయిలో అనేక పురస్కారాలు పొందారు. కె.ఆర్. బ్రహ్మానందం జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ - సెక్రటరీగా, వైస్-ప్రెసిడెంట్‌గా వ్యవహరించడమేకాక జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాస్కెట్‌బాల్ జట్టుకు మేనేజర్‌గా వ్యవహరించారు. క్రీడారంగంలో వచ్చిన పేరు ప్రఖ్యాతులవల్ల డి.జోసెఫ్, ఎల్.ఆర్.కె. మూర్తి 1957లోను, 1958లోను కాలేజి యూనియన్ స్టూడెంట్స్ ప్రెసిడెంట్స్‌గా ఎన్నికయ్యారు.

1968లో అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్‌గా నియమింపబడ్డ శ్రీ కె.ఆర్. బ్రహ్మానందం సారధ్యం బాస్కెట్‌బాల్ వైభవానికి దోహదపడింది. శ్రీ కుడుపూడి సూర్యనారాయణరావు బాస్కెట్‌బాల్ జట్టులో ఆంధ్రయూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించడమేకాక, ఆంధ్రజూనియర్ బాస్కెట్ బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఈయన ఆంధ్రయూనివర్సిటీ విద్యార్థుల జనరల్ కెప్టెన్‌గా ఎన్నికయ్యారు.



Scanned with OKEN Scanner

బాస్కెట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో అంతర్‌రాష్ట్రయూనివర్సిటీ పోటీలలో ఆంధ్రయూనివర్సిటీ టీముకు నాయకత్వం వహించారు. ఈయన ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ ఛైర్మన్‌గా కూడా వ్యవహరించారు.

1976 ప్రాంతంలో కాలేజీకి బాస్కెట్‌బాల్‌కి పేరు తెచ్చిన జి. భూషణ్‌రావు, బి. మురళి, వై.ఎస్.పి.వి.యస్.బాబా, ఆర్.చెన్నారెడ్డి, ఆర్. నాగభూషణం, వేటూరి వెంకటేశ్వరరావు, కె. ప్రసాద్, గోపి, ఆర్. కాశీవిశ్వనాథ్, భూపతిరాజు బ్రదర్స్, అప్పలరాజు, పి.వి. రామారావు, పోలిశెట్టి మాధవ్, కాజా బ్రదర్స్ మొదలైన వారందరూ యూనివర్సిటీ రాష్ట్ర జట్టులకు ప్రాతినిధ్యం వహించారు. వై.ఎన్.పి.వి.యస్. బాబా, ఆర్. చెన్నారెడ్డి, ఆర్. నాగభూషణం, జాతీయస్థాయిలో జూనియర్ జట్టు విజయసారధులై రజత పతకాలు సాధించారు. జి. భూషణ్‌రావు, టి. సీతారాం, జాతీయ జూనియర్ జట్టుకు ప్రాబబుల్స్‌గా సెలక్ట్‌అయ్యి పాటియాలలో జరిగిన శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. బాల్‌బాట్‌మెన్‌టన్‌లో 1952-62ల మధ్య లైలా కాలేజీ బాల్‌బాట్‌మెన్‌టన్ టోర్నమెంట్‌లో విజయాలు సాధించారు. ఈ జట్టులో శ్రీ మునగాల మన్యం, శ్రీ ఎస్.సుబ్బరాజు, ఎమ్. కృష్ణమూర్తి, కె. గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. శ్రీ ఎమ్. మన్యం 1957 నుండి 1961 వరకు విజయపథంలో నడిచిన బాస్కెట్ బాల్ టీములో ఉన్నారు. కాలేజీ విడిచిపెట్టిన తరువాత కూడా అమలాపురంలో బాస్కెట్‌బాల్ టీములను తయారుచేసి శ్రీ మన్యంగారు ఆ క్రీడకు ఎనలేని సేవ చేస్తున్నారు.

ఇటీవలి కాలంలో బాస్కెట్‌బాల్ లోనే కాక షెటిల్‌బాట్‌మెన్‌టన్, ఖోఖో, బాడీడిల్డింగ్ వెయిట్ లిఫ్టింగ్ పవర్‌లిఫ్టింగ్‌లలో కూడా మన కాలేజీ క్రీడాకారులు విజయాలు సాధించారు. జి. శ్రీధర్, శ్రీ మున్నేశ్వరరావు, ఎస్.ఎమ్. కె.రెడ్డి, సోమసుందరం, టి. రాజేష్, జి. శాస్త్రి బాడీ బిల్డింగ్‌లోను, పవర్ లిఫ్టింగ్‌లోను ఆంధ్రయూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించారు. అలాగే ఈ మధ్య కాలంలో ఎ. ఉమామహేశ్వరరావు, ఎన్. శ్రీనివాసరాజు, ఎన్. రెడ్డి నాయ్డు, జి. సోమశేఖర్, వై. రత్నగోపాల్ మొదలగువారు ఆంధ్రయూనివర్సిటీ బాస్కెట్‌బాల్ టీముకు ఎంపికయ్యారు. ఎ.ఎస్.పవన్‌కుమార్ మన కళాశాల నుంచి మొదటిసారిగా ఆంధ్రయూనివర్సిటీ టెన్నీస్ టీముకు ఎంపికయ్యారు.

మనకాలేజీ మహిళా క్రీడాకారిణులు కూడా తమ ప్రతిభను చూపి కాలేజీకి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చారు. నల్లా వాణీ సరస్వతి, నల్లా శ్రీదేవి పార్వతి, గారపాటి శ్రీదేవి, జి. దుర్గాభవాని, పి. రాజేశ్వరి, డి.లక్ష్మి మొదలగువారు బాస్కెట్‌బాల్ ఖోఖో క్రీడలలో ఆంధ్రయూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించారు. వాణీ సరస్వతి ఆంధ్ర యూనివర్సిటీ ఎథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ సాధించడమేకాక అనేక అంశాలలో పాల్గొని అంతర్ యూనివర్సిటీ పోటీలలో యూనివర్సిటీ పోటీలలో యూనివర్సిటీ టీముకి కెప్టెన్‌గా వ్యవహరించారు. మన కళాశాల నుంచి మొట్టమొదటి సారిగా బాలికల విభాగంలో యూన్సివర్సిటీకి ప్రాతినిధ్యం వహించిన ఘనత నల్లా వాణీ సరస్వతికి దక్కుతుంది.

.క్రీడారంగంలో రాణించిన మన కళాశాల విద్యార్థులు మరి కొందరు ఉండి ఉండవచ్చు. కళాశాల సుదీర్ఘ క్రీడాచరిత్రలో వారి పేర్లు పొరపాటున విస్మరింపబడి ఉంచవచ్చు. అది ఉద్దేశ పూర్వకంగా కాదు కావున అన్యధా భావించవద్దని మనవి.

శ్రీయుతులు పోడూరి కృష్ణమూర్తి, కె.ఆర్. బ్రహ్మానందం, ఎస్. సుబ్బరాజు గార్ల శిక్షణలలో క్రీడారంగంలో కళాశాల ఆర్జించిన కీర్తి ప్రతిష్ఠలకు వారసులుగా డి.వి.రమణ, కె.ఎన్. ప్రసాద్ ప్రస్తుతం మన కళాశాల క్రీడారంగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. యువకులు, ఉత్సాహవంతులు అయిన వీరి సారధ్యంలో మన కళాశాల విద్యార్థులు క్రీడారంగంలో తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించి కళాశాల పూర్వ వైభవాన్ని పునరుద్ధరిస్తారని ఆశిద్దాం.



Scanned with OKEN Scanner

# ఆరోజులు మళ్లీరావు !

- శ్రీ పేరి కామేశ్వరరావు
పాలక వర్గ సభ్యులు

'ఏ పూర్వ పుణ్యమో ఏ యోగబలమో
జనియించినాడవీ స్వర్గఖండమున
ఏ మంచిపూవులన్ ప్రేమించినావో
నిను మోచె ఈ తల్లి కనకగర్భమున !
లేదురా, ఇంటువంటి భూదేవి యెందు
లేరురా, మనవంటి పౌరు లింకెందు !'

అని రాయప్రోలు వారన్నట్టు యస్.కె.బి.ఆర్. కళాశాల లాంటి కళాశాల మరొకటి వుండదనీ, ఆ కళాశాలలో చదవడం పూర్వ జన్మ సుకృతమనీ, విద్యార్థి దశలోని ఆనాటి అనుభూతులు జీవితాంతం మర్చిపోలేనివనీ - నా అచంచలమైన అభిప్రాయం.

1956-63 మధ్య సుదీర్ఘకాలం ఆ కళాశాల విద్యార్థినైన నాకు కళాశాల విద్యార్థి సంఘ నాయకునిగా, వక్తగా, నటునిగా, క్రీడా కారునిగా, క్రమశిక్షణ గల విద్యార్థిగా, వివిధ రంగాలలో విస్తృతమైన అనుభవం వుంది. కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా ఆనాటి మధురస్మృతులను మీ ముందుంచే అవకాశం కలిగినందుకు ఆనందిస్తున్నాను.

ఆ కాలంలో స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికలకు ప్రాధాన్యం వుండేది. అయితే ఎన్నికల లక్ష్యం విద్యార్థుల హక్కుల కోసం పోరాడ్డం కాదు. వివిధ రంగాలకు చెందిన విద్యార్థుల ప్రతిభకు వెలికి తీసి వారి భావికి ప్రోత్సాహాన్నివ్వడానికీ, కళాశాల ప్రతిష్ఠను పెంచడానికీ స్టూడెంట్స్ యూనియన్ కృషిచేసేది. కళాశాలలో వివిధ సందర్భాలకు చెందిన ఉత్సవ నిర్వహణలో విద్యార్థిసంఘ నాయకులు ప్రిన్సిపాల్ గార్కి సహకరించేవారు. అప్పుడు స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికలకు కొన్ని నియమ నిబంధనలుండేవి. డిగ్రీ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు యూనియన్ సెక్రటరీ గాను, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థులకు ప్రెసిడెంట్‌గాను పోటీచేసే అర్హత వుండేది. నేను 1960-61 లో బి.కాం. మొదటి సంవత్సరం చదువుతూ యూనియన్ సెక్రటరీగా పోటీచేసి ఎన్నికయ్యాను. బి. కాం. రెండో సంవత్సరం చదువుతుండగా ప్రస్తుతం హైకోర్ట్ జడ్జిగా వున్న శ్రీ బి.యస్. ఏ. స్వామితో అధ్యక్షపదవికి పోటీ చేసి ఓడిపోయాను. తరువాత సంవత్సరం శ్రీ నేదునూరి కనకరాజుతో అధ్యక్షపదవికి పోటీపడి చారిత్రాత్మకమైన విజయాన్ని సాధించాను. అంటే ఎన్నికల నియమావళికి సంబంధించి కోర్టుకి కూడా వెళ్లవలసి వచ్చింది. అప్పుడు ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఆడిటోరియంలో విద్యార్థుల నుద్దేశించి 5 నిముషాల పాటు ప్రసంగించవలసి వుండేది. అభ్యర్థుల వాగ్ధోరణిని బట్టి వారి యోగ్యతను విద్యార్థులు అంచనా వేసేవారు.

మొదటి నుంచీ వక్తృత్వంలో ఆసక్తి వున్న నేను అంతర కళాశాలల సాంస్కృతికపు పోటీలలో తెలుగు వక్తృత్వంలో అనేక బహుమతులు అందుకొన్నాను. తెలుగు డిబేట్స్‌లో మా టీమ్ మేట్ మంత్రిప్రగడ సుబ్బారావు. ఈ కళాశాలలో కొంత కాలం ఎకనామిక్స్ లెక్చరర్‌గా పనిచేసిన శ్రీ కాశీభట్ల కృష్ణమూర్తి ఇంగ్లీష్ డిబేట్స్‌లో రాణించేవాడు. నటనలో కూడా నాకు అభిరుచి వుండేది. ఆంధ్ర అభ్యుదయోత్సవాలు పేరుతో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరిగిన నాటకోత్సవాలలో పాల్గొన్నాం. కళాశాలలో జరిగిన ఏకపాత్రాభినయ పోటీలలో 'మార్క్ ఏంటోనీ' పాత్రకు నేను ప్రథమ బహుమతి పొందాను. క్రీడారంగంలో కూడా సమర్థత వుండేది. ఆ రంగంలో అందుకొన్న అనేక యోగ్యతాపత్రాలు యిప్పటికీ నా దగ్గర వున్నాయి.

అప్పట్లో బాహ్య ప్రపంచంతో సంబంధంలేని కోనసీమలో ఓ పల్లె నుంచి అమలాపురం వచ్చి కళాశాలలో చేరడం ఓ అనిర్వచనీయమైన అందమైన అనుభూతి. కాలేజ్‌లో చదివితే ఉన్నతమైన స్థాయికి వెళ్తామనే ఆశ నా కళాశాల ప్రవేశానికి ప్రేరణ. ప్రిన్సిపాల్ అన్నా, గురువులన్నా అయితమైన గౌరవం వుండేది. క్లాసులకు అల్లరి చెయ్యాలనే అభిప్రాయంతో కాకుండా పాఠాలు ముందుగానే చదువు కొంటూ అధ్యాపకుల నుంచి వీలయినంత లబ్ధి పొందాలని వెళ్లేవాళ్లం. ఆడపిల్లల విషయంలో ఎప్పుడూ అగౌరవంగా ప్రవర్తించేవాళ్లం కాదు. పెద్దాడ రామంచంద్రరావు, వెంపరాల సూర్యనారాయణశాస్త్రి, జి.పి. రామేశం, కె.వి.యన్., చిదంబర రావుగార్ల క్లాసులంటే నేను చెవి కోసుకొనే వాణ్ణి. రామేశం గార్ని ప్రిన్సిపాల్‌గా తొలగించాలనే ప్రయత్నం జగిరినప్పుడు మేమంతా ఆయనకు మద్దతు యిచ్చాం.

ఆనాటి అధ్యాపకులు అంత సమర్థంగా చెప్పడం వల్ల ఆ పాఠాలు, పద్యాలు... ఇప్పటికీ గుర్తున్నాయి. యస్.కె.బి.ఆర్.కాలేజ్‌లో నావిద్యార్థిదశ నాజీవిత కాలంలో వసంతంగా భావిస్తున్నాను. ఈ నాటి ప్రమాణాలను గురుశిష్య సంబంధాలను చూస్తూ.. గతాన్ని గుర్తుతెచ్చు కుంటుంటే.. ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమ సమూమములు ? అనిపిస్తోంది.



Scanned with OKEN Scanner

# శ్రీ కోనసీమ భానోజీ రామర్సు కళాశాల - కొన్ని జ్ఞాపకాలు

- వెంకటమూర్తి

కోనసీమ అనగానే దేశమంతా కాకపోవచ్చును. ఆంధ్రా అంతటా మాత్రం కేరళ వంటి మనోహర ప్రదేశమని భావన ఏర్పడింది. కోనసీమ ఎండల్లాగ అని ఒక పాటవుంది. అంటే కోనసీమ ఎండలు వెన్నెల్లా ఉంటాయని ఒక ఊహ అన్నమాట. నిజానికి కోనసీమలో ఎండలు కూడ తీవ్రంగానే ఉంటాయి. కోనసీమ కూడ ప్రస్తుతమున్న స్థితిలో కేరళతో సాటిరాదు. కాని సరైన ప్రయత్నము జరిగితే కోనసీమ కూడ కేరళతో దీటుగా అతి రమణీయమైన ప్రదేశమై దేశ, విదేశాల సందర్శకులను ఆకట్టుకోగలదు. ఏమైనా కోనసీమ సుందర సీమే.

ఆ కోనసీమకు ముఖ్య పట్టణం అమలాపురం. అమలాపురం పేరే అందమైనది, ఆకర్షణీయమైనది. ప్రతి రెండో తెలుగు సినిమాల్లోను, టి.వి. సీరియల్స్‌లోను అమలాపురం పేరు రాకమానదు. అటు వంటి అమలాపురంలో 1951సం॥లో శ్రీ. కో. భా. రా. కళాశాల స్థాపించబడినది. స్థాపించిన కొద్ది సంవత్సరములలోనే అది రాష్ట్రములోని మిక్కిలి పెద్ద కళాశాలల్లో ఒకటయింది. ఎన్నో విధాల అభివృద్ధి చెంది తన ప్రత్యేకత చాటుకుంటోంది.

కళాశాల ప్రారంభం గురించి అంతా రామమయం అని తమాషాగా చెప్పుకొనేవారు. కళాశాలకు భూరి విరాళమిచ్చిన పోషకులు పేరూరు జమీందారు భానోజి రామర్సుగారు. కళాశాల పాలకసమితి అధ్యక్షులు శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారు. పాలకవర్గ కార్యదర్శి కీ॥శే॥ గుమ్మిడిదల రామచంద్రరావుగారు. మొదటి ప్రిన్సిపాల్ కీ॥శే॥ పెద్దాడ రామచంద్రరావు గారు. తెలుగు శాఖాధ్యక్షులు మానాన్నగారు వారణాశి రామబ్రహ్మం గారు, సంస్కృతోపన్యాసకులు శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు గారు . ఆనాటి హిందీ లెక్చరర్ రామచంద్రగారు. గణిత శాఖాధ్యక్షులు రామేశంగారు. కెమిస్ట్రీ లెక్చరరు కీ॥శే॥ జి.వి.ఎస్. రామారావుగారు వగైరాలు చేరారు. నాకు జమీందార్ రామర్స్‌గారితో పరిచయం అంత లేదు. అధ్యక్షులు రామభద్రరాజుగారితో నేను కాలేజ్‌లో చేరినప్పట్నించే పరిచయం. ఆయనలో ప్రత్యేకత ఏమిటంటే వేషధారణలోను, రూపంలోను, నడకలోను హుందాతనం వెల్లివిరిసి ఆయన ఎవరో ఏమిటో తెలియకుండానే చూసినవారు లేచి నిలబడి గౌరవంతో నమస్కరించేటట్లు చేసేది. తరువాత కోశాధికారిగా వచ్చిన శ్రీ ఆర్.వి.ఎస్. సూర్యనారాయణరాజుగార్కి అందరితో కలవాలని, అన్ని తెలుసుకోవాలని, అన్నింట్లో పాల్గొనాలని ఆసక్తిమెండు. అందుకే మేము కొందరం ప్రారంభించిన ఫిల్మ్ సొసైటీలో ఆయన చురుగ్గా పాల్గొనేవారు. ప్రిన్సిపాల్స్ దర్గరకు వస్తే కీ॥శే॥ పెద్దాడ రామచంద్రరావు గారు మా నాన్నగారి ద్వారా నేనొక రచయితనని గుర్తించి ఆదరించేవారు. షేక్స్‌పియర్ గురించి పాఠం చెబితే ఆయనే చెప్పాలని అంటూ ఉండేవారు. నేను చేరింది రామేశం గారి హయాంలోనే. రిటైర్ అయ్యింది ఆయన హయాంలోనే. ఆయన మనిషిని ఒక పట్టాన నమ్మేవారు కాదు. ఎపరైనా ఆయన పరీక్షకు నిలబడ వలసిందే.

అధ్యాపకులలో కీ॥శే॥ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారు కళాశాల తెలుగు శాఖలో ఉండటం గర్వకారణమయ్యేది. ఆయన ఆ నాటి సాహిత్యరంగం గురించి ఎన్నో ఆసక్తికరమైన ఉదంతాలు, విశేషాలు చెబుతూ వుండేవారు. అవన్నీ గ్రథితమై (రికార్డు అయి) ఉంటే ఎంతో బావుండేది. దురదృష్టవశాత్తు అలా జరగలేదు. ఇంగ్లీష్ శాఖలో కీ॥శే॥ జి.వి. సుబ్బారావు గారు ఒక విశిష్ట వ్యక్తిగా పేరు పొందారు. ఆయన గురించి ఎన్నో విశేషాలు చెప్పుకొనేవారు. ఆయన ఇంగ్లీష్ సాహిత్య భాషగా ఉన్నత స్థాయిలో ఉండేది. అందువల్లే విద్యార్థులు గిబ్బన్ మేడ్ డిఫికల్ట్ బై సుబ్బన్ అని హాస్యంగా చెప్పుకొనేవారు.

కళాశాల వార్షికోత్సవాల సందర్భములలో అయితేనేమి ఇతర సభలద్వారా అయితే నేమి అన్ని రంగాలలోను కీర్తి ప్రతిష్ఠలు ఆర్జించిన మహానుభావుల నెందర్నో రప్పించి కోనసీమ సాంస్కృతిక వికాసానికి తోడ్పడింది. మా కళాశాలలోనే ఎందరో గుర్తింపు పొందిన కవులు, రచయితలు వక్తలు, కళాకారులు ఉండి వెలుగులు వెదజల్లుతున్నారు. అందువలననే మేము కొందరం ఫిల్మ్ సొసైటీ, విజ్ఞాన వేదిక వంటి సంస్థలను నడపగలిగాం. తరువాత త్రివేణి దీపిక సంస్థలు సాహిత్య రంగంలో విశేష కృషి చేశాయి.

మా తమ్ముడు కే.శే. వారణాశి సూర్యనారాయణమూర్తి కళాశాలలో మంచి వక్తగా పేరు పొంది, కళాశాల తరపున డిబేటింగ్ పోటీల్లో ఎన్నో బహుమతులు గెలుచుకొచ్చేవాడు. విశేషమేమంటే ఒక్క పైసా ఖర్చు పెట్టకుండా, ప్రచారార్భాటం ఏమీ లేకుండా కేవలం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి ఆనాడు కళాశాల విద్యార్థి సంఘాధ్యక్షుడయ్యాడు.

ఈ వ్యాసం ముగించేలోపుగా ఒకరిద్దరి గురించి ప్రస్తావించ దలిచేను. ఒకరు డా॥ మల్లాది గోపాకృష్ణశర్మ గారు. కాని ఆయనకు హిందీ సాహిత్యంలోనే కాక సంస్కృత సాహిత్యంలోను ఆంధ్ర సాహిత్యంలోను అపార పాండిత్యం వుంది. భౌతిక విజ్ఞానం గురించి ఫిజిక్స్ లెక్చరర్ ఎ. శేషగిరిరావుగారు కలిగించేటంత మంచి అవగాహన, అంత చక్కని భాషణ మరొకరు చెయ్యలేరేమోనని పిస్తుంది.

ఇంకా ఎందరో మంచి వ్యక్తులు వున్నారు. వారిని గురించి వేరే చెప్పనక్కరలేదు. వారు స్వయంగానే సుప్రసిద్ధులు.

ఎందరో నా విద్యార్థులే తరువాత నా సహోధ్యాపకులుగా వచ్చి నాకెంతో ఆనందం కలగజేశారు. కళాశాలను గురించి గాని కోనసీమను గురించిగాని అమలాపురం గురించిగానీ తలచుకొంటే ఎన్నో మధుర స్మృతులు ముప్పిరిగొంటాయి.



Scanned with OKEN Scanner

# నన్ను తీర్చిదిద్దిన మన కళాశాల

డా॥ బసవా కరతోలు
అల్లవరం

కోనసీమలో మొట్టమొదటి కళాశాల శ్రీ భానోజీరామర్సు కళాశాల 50 సంవత్సరాల నిండు పండుగను జరుపుకోవడం ఆనందదాయకం. ఆంధ్ర దేశంలో ఒక మారుమూలలో వున్నకోనసీమ వాసులకు ఆరోజున స్థాపించబడ్డ ఈ కళాశాల చక్కని ప్రవర్తనా నియమాలను, విద్యను, సొగసైన జీవితాన్ని ఇచ్చి బ్రతుకుతెరువులను చూపింది. సుమారు మూడు తరాల వారికి జీవితాన్ని సుగమం చేసింది. ఆరోజున ఈ కళాశాల ఇక్కడ స్థాపించకబడకపోతే, మనం అందరమూ ఇంత పెద్ద ఎత్తులకు ఎదగగలిగి వుండే వాళ్ళమా అనేది సందేహమే. 1958 సంవత్సరంలో పేరూరు హైస్కూలులో స్కూల్ ఫైనల్ పాసైయిన తరువాత నేను మన కాలేజిలో P.U.C లో చేరాను. నాకు బాగా గుర్తు ఈ ప్రాంతంలో ఉన్నత విద్యకు ఆస్కారం లేక మద్రాసు, కాకినాడ మొదలైన పట్టణాలకు వెళ్ళి మా సీనియర్లు చాలా మంది పై చదువులు చదువుకున్నారు. మేము కాలేజి చదువులకొచ్చేసరికి ఆ బాధలు లేకుండా యిక్కడ ఉన్నత విద్య లభించింది. ఇది నిజంగా మనం చేసుకున్న అదృష్టం. అప్పటినుండి ఇప్పటి వరకు మన ప్రాంతంలోనే కాక మన రాష్ట్రంలోనే అతి ఉన్నతమైన ప్రామాణికమైన విద్యాసంస్థగా మన కళాశాల పేరు పొందింది. ఇది మన అందరికీ గర్వకారణం. ఈ శుభ సందర్భంలో నేను కాలేజిలో చదువుకున్న రెండు సంవత్సరాలలో కొన్ని అనుభవాలను మీతో పంచుకునే అవకాశం కలిగించినందుకు ఆనందంగా ఉంది.

మన కాలేజ్ అపుడు రేకుల షెడ్డులలో వుండేది. చుట్టూ చక్కని, పచ్చని వాతావరణంలో స్నేహాన్ని పంచే మిత్రుల సహవాసంతో మా కాలేజి రోజులు ఆహ్లాదకరంగా వుండేవి. ప్రీయునివర్సీటీ అయిదు సెక్షన్లు వుండేవి. మాది ఇ-సెక్షన్. మాకు శ్రీ పెద్దాడ రామచంద్రరావు గారు ప్రిన్సిపాలుగా వుండేవారు. క్రమశిక్షణకు ఆయన పెట్టింది పేరు. మనిషి ఆజానుబాహుడు. తెల్లటిలాంగ్ కోటులో కాలేజికి వచ్చేవారు. ఆయన అంటే విద్యార్థులందరికీ గౌరవం, ప్రేమ వుండేవి. కాని ఆయనతో మాట్లాడాలంటేనే చాలా భయంగా వుండేది. ఆయన డిగ్రీ క్లాసుల వారికి ఇంగ్లీషు బోధించేవారు. P.U.C తరువాత ఒక సంవత్సరం నేను B.Sc. చదివాను. ఆ సంవత్సరం శ్రీ పెద్దాడ రామచంద్రరావుగారి క్లాసులకు హాజరయ్యే భాగ్యం నాకు దక్కింది. ఆయన మొత్తం డిగ్రీ క్లాసులు అన్నింటికీ ఆంగ్లనాటకాలను బోధించేవారు. మాక్బెత్ ట్వెల్త్ నైట్ మొదలైన షేక్సి ఎయర్ నాటకాలను ఆయన చెప్పేవారు. ఆ గంటసేపు ఎంతో నిశ్శబ్దంగా క్లాసు జరిగేది. ఆయన డ్రామా క్లాసులు మానాలంటే ఎవ్వరికీ ఇష్టం ఉండేదికాదు.

అన్ని సబ్జక్టులకు అతియోగ్యులయిన లెక్చరర్స్ వుండేవారు. శ్రీయుతులు జి.వి. రామారావు, గుట్టం ప్రకాశరావు, ఉపేంద్రరావు, రామభద్రరాజు, పి. గోపాలరావు, అవధాని.. మొదలైన ఉద్దండులు ఆనాటి అధ్యాపకులు. మేము అవధానిగారి కోసం వారం రోజుల పాటు సమ్మెకూడ చేశాం. అప్పటి విద్యార్థులు విద్యపైనే ఎక్కువ ధ్యాస వుంచే వారు, ఇతర వ్యాపకాలు తక్కువ.

చాల మంది విద్యార్థులు దూర గ్రామాల నుండి వచ్చేవారు. అలాగే కొంతమంది అమలాపురంలో మకాం వుండేవారు. మంచి లైబ్రరీ, డిసెక్షన్ రూమ్సు, ప్రాక్టికల్ రూమ్సు, లేబొరేటరీ రూమ్సు అప్పటికే వుండేవి. మా కళాశాల ముందు రూములో ఒక పోస్టాఫీసుకూడా వుండేది. విరామ సమయంలో కొంత సేదతీరడానికి ఒక క్యాంటీన్ వుండేది. మెయిన్‌రోడ్ ఆవల రాయుడు సుబ్బారావుగారి కాఫీహోటల్ వుండేది. అప్పటి రోజులలో సినిమాలకు వెళ్లడం ఒక సరదా. మాట్నీషోలుగా ఎక్కువగా హిందీ సినిమాలను ప్రదర్శించేవారు. అపుడు అమలాపురంలో కమలేశ్వర, పరమేశ్వర అని రెండు థియేటర్లు మాత్రమే ఉండేవి.

ఆ రోజులలో మన కాలేజి N.C.C. లో ఒక గొప్ప శక్తిగా వుండేది. తప్పనిసరిగా N.C.C. లో వుండి వుండవలసిందే. శ్రీ కృష్ణమూర్తిగారు, గోపాలరావుగారు మన బెటాలియను కమాండెట్లుగా వుండేవారు. మా సీనియరు ఆచారి అనే ఆయన బెస్ట్ కాడెట్‌గా చాలా సార్లు ఎన్నిక అయ్యాడు. స్టూడెంటు యూనియన్ ఎన్నికలు జరిగేవి. ప్రతిసంవత్సరం తప్పనిసరిగా వార్షికోత్సవం జరిగేది. సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, విచిత్రవేషాలు ఎన్నెన్నో వినోద కార్యక్రమాలు నిర్వహించేవారు.



Scanned with OKEN Scanner

మన కాలేజీలో చదివి రాష్ట్రవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నవారు, మన కాలేజీకి పేరు తెచ్చిన వారు చాలా మంది వున్నారు. మా క్లాస్ మేటు నూకల విశ్వనాధం గారికి అప్పట్లో కెమిస్ట్రీలో గోల్డ్ మెడల్ వచ్చింది. మాకు మంచి క్రీడాస్థలం వుండేది. మన కాలేజికి వరసగా 8 సంవత్సరాలపాటు ఇంటర్ కాలేజ్ పోటీలలో బాస్కెట్ బాల్ టీమ్ ఛాంపియన్ షిప్‌ను సాధించిందని చెప్పుకునేవారు.

ఇలా అన్ని రంగాలలోను మమ్ములను తీర్చిదిద్దింది శ్రీ కోనసీమ భానోజీ రామర్సు కళాశాల. 1958-59, 1959-60లో నాతో చదివిన సహాధ్యాయులును గుర్తు చేసుకోవాలి కదా! డా॥ వివేకానంద వర్మ, అడపా నారాయణరావు, చక్రపాణిరావు, ధనుంజయరావు, శ్రీమల్లవరాజుగారు, డా॥ బుచ్చి వెంకటపతిరాజుగారు, ఆర్.వి.ఎస్. సూర్యనారాయణరాజుగారు, కే॥శే॥ జె.వి.ఎస్. నరసింహభానో. ఇలా చాలామంది మిత్రులతో కలసి మెలిసి గడిపిన ఆ వసంతం మర్చి పోలేనిది.

1960 సం॥లో సౌత్ ఇండియన్ బొటానికల్ టూర్ మన కాలేజీలో మొదటిది. అందులో 6గురు విద్యార్థులు, ఇద్దరు లెక్చరర్లు ఒక అటెండరు (జువాలజీ సత్యం) వున్నాం. ఆటూరు 1 నెల రోజుల పాటు జరిగింది. సౌత్‌లోని అన్ని ముఖ్యమైన పట్టణాలకు హెర్బేరియన్ కలెక్షన్స్ కోసం వెళ్ళాము. సౌత్ ఇండియన్ రైల్వే టిక్కెట్ అపుడు 32 రూపాయలు మాత్రమే. మొత్తం టూర్‌లో విద్యార్థి కయిన ఖర్చు 200 రూ/- మాత్రమే. ఈ టూర్ మద్రాస్ మోడరన్ థియేటర్‌లో టెన్ కమాండెంట్ సినిమా చూడడం మండపం క్యాంపులో బోయిల్డ్ రైస్ తినడం ఇవన్నీ మరిచిపోలేని జ్ఞాపకాలు. ముఖ్యంగా నాకు సంబంధించిన మట్టుకు రెండు ముఖ్యమైన విషయాలు. ఆరోజుల్లో మన కాలేజీ లేకపోతే నేను కాలేజీ చదువు చదివేవాడను కాదు. ఆతరువాత డాక్టరు డిగ్రీ వచ్చేదికాదు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ (1995)ని అయ్యేవాణ్ణి కాదు. జీవితంలో వసంతం వంటి విద్యార్థి దశ నాటి అనుభవాలను గుర్తు చేసుకొనే అవకాశం వచ్చినందుకు సంతోషిస్తూ మన కాలేజీ నుండి ఇంకా ఎంతో మంది విద్యార్థులు వెలుగులోకి రావాలని ఆశిస్తున్నాను.

## భారత భారతి "కోనసీమ"

దివ్యభారత పుణ్యాంధ్ర దేశమందు
"కోటి" కెగసిన స్వర్గమే "కోనసీమ" !
భువన సంభావ్యమైన యీ పుణ్యభూమి
ఔర ! సంసారతాప శాంత్యౌష ధంబు !

కొలుచు రతనాల సీమ యీ కోనసీమ !
కోర్కె లీడేర్చు మోక్షంపు కోనసీమ !
కోటి భోగాల భాగ్యమా కోనసీమ !
గోధనాది నిధుల సీమ - కోనసీమ !!

శిష్టముని లోక విబుధాభి సేవ్యమైన
కోనసీమకు సాటియే కోనసీమ !
వా (టి)నిపై బాఱివెడలుడు వాయువేని,
చీమకైనను కైవల్య సీమ నొసగు !!

- డా॥ ఆకొండి విశ్వనాధం



Scanned with OKEN Scanner

# ష్ .... ఆరోజులేవేరు .....!

-భమిడిపాటి అనంతవర్మ
ప్రిన్సిపాల్ ప్రభుత్వబానియర్ కళాశాల , పోలవరం

అని ఎవరైనా అన్నప్పుడల్లా నాకు ఒళ్లు మండిపోతుంది. దేశం ఇంతగా అభివృద్ధి చెందుతూ ఎంతో ముందుకు పోతూండగా ఇంకా వెనకటి రోజులు తల్చుకుంటూ నోరు చప్పరించేవాళ్ళు ... ఇంతే ... ఇలాగే ఉసూరుమంటూంటారు.

నిన్నటి తరం సినీమా ప్రముఖులు "-" ఆరోజులే వేరు ఆర్నెల్లు స్క్రిప్ట్ మీద కూర్చునే వాళ్లం... అందుకే ఆ చిత్రాలు విజయవంతం అయ్యేవి అంటూండగా వింటున్నాం కదా !

మరి ఇప్పటి సినీమామేకర్స్ అసలు స్క్రిప్ట్ మీద కూర్చోరు. సెట్స్ మీదే .. వాళ్లు నిలబడి వుండగానే స్క్రిప్ట్ అలా తయారవుతూనే వుంటుంది... అయినా హిట్ పిక్చర్లు తీయడంలేదూ ?

పోనీ.. మన ఫీల్డ్ .. విద్యారంగం తీసుకోండి !

ఆరోజుల గొప్పేంటట ? ఆరోజుల్లో విద్యార్థులంతా చదువేలోకం, గురువే ప్రత్యక్షదైవం అనుకొన్నవాళ్లయినట్లు, క్రమశిక్షణ వినయ విధేయతలకు మారుపేరైనట్లు, అప్పటి మాస్టర్లంతా విజ్ఞాన నిధులైనట్లు, ఇప్పటి స్టూడెంట్లు, మాస్టర్లు, అంతా నాసిరకం అయినట్లు!

నేనొప్పుకోను. అప్పటి స్టూడెంట్లు చేసిన అల్లరి అంతాయింతానా ! నాకు తెలీదూ ? ఎప్పుడూ బోల్డు మంది రేలంగి పుల్లయ్య కొట్టు దగ్గర, అమ్మిరాజు కొట్టు దగ్గరే వుండేవారు సిగరెట్లు ఊదేస్తూ, పోజులు కొట్టేస్తూ... !

నిజం చెప్పాలంటే ఇప్పటి కుర్రాళ్ళకి అల్లరి చెయ్యడమే తెలీదు. తెలివితేటల్లోను, చదువులోను కూడా ఇప్పటి కుర్రాళ్ళే బెటరు. ఇప్పటి స్టూడెంట్లేంటి, లెక్చరర్లేంటి, పబ్లిక్ ప్రముఖలేంటి మొత్తం సమాజం ప్రాక్టికల్‌గా ఆలోచిస్తారు.

ఇప్పుడు మనందరికీ తెల్సు... కొత్తగా ఓ కాలేజీ పెట్టాలనుకోండి. ఓ యిల్లు అద్దెకు తీసుకోవడం, లేదా ఓ స్థలం లీజుకి తీసుకొని రెండు పాకలు వేసి... రికగ్నిషను - వగైరాఫార్మాలిటీస్ పూర్తి చేసి బోర్డు పెట్టేస్తాం. అంతా కలిపి నాలుగైదు లక్షల పెట్టుబడి.. పోనీ... ఆపైన ఒకటో రెండో ! అంతే ! కాలేజీ పెట్టేసేమా ... ఫీజులు - బిల్డింగ్ ఫండులు అని స్టూడెంట్లు దగ్గర లెక్చరర్లని వేసుకొనేటప్పుడు వాళ్లదగ్గర డొనేషన్లు వసూళ్లు .... ఇలాఇలా రెండు మూడేళ్ళలోనే మన పెట్టుబడి మన కొచ్చేస్తుంది. ఆ పైన లాభాలు ! ఏ ఏడాది కాయేడు పంచేసుకోడమే !

అంతా కార్పొరేట్ కల్చరు.

మరి యేభైఏళ్లనాటి వాళ్ళకిన్ని తెలివితేటలేవీ ?

పేరూరు జమిందారుగారు లక్షరూపాయలు విరాళం ఇచ్చారు. ఆరోజుల్లో ధ్యానం బస్తా ఎనిమిది రూపాయలుండేది. ఇప్పుడది ఏభైరెట్లయింది. అంటే ఇప్పటిరేట్లలో ఏభై లక్షల విరాళం.

అలా కోనసీమలో ప్రముఖులు పాతికవేలు.. పదివేలు.. ఇలా యాథాశక్తి విరాళాలిచ్చి ఎస్.కె.బి.ఆర్.కాలేజిని ప్రారంభించారు.

పోనీ... స్టూడెంట్లు దగ్గర బిల్డింగ్ ఫండులు, ఎపాయింట్ మెంట్సప్పుడు లెక్చరర్లదగ్గర డొనేషన్లు లాక్కున్నారా ? లెక్చరర్లకి నెలనెలా వందరూపాయలు చేతిలో పెట్టి అయిదు వందలకి ఎక్విటెన్స్ తీసుకున్నారా ?

ఎవ్వరిదగ్గర ఒక్క రూపాయ లంచం -డొనేషను తీసుకోలేదు. మామూలు ఫీజులకి మించి ఒక్కరూపాయి స్టూడెంటు దగ్గర వసూలు చెయ్యలేదు. నాకు తెల్సుకదా !

అప్పటి అరిస్టోక్రసీ అది.

అలాంటి కల్చరులో మార్పుకి కటాఫ్ సంవత్సరం 1970వ సంవత్సరం. ఆతరువాత పెట్టిన దాదాపుగా ఏకాలేజి అయినా సరే వసూళ్లే పెట్టుబడులు - ఎంక్వైరీచేసుకోండి.

ఇరుగుపొరుగు జిల్లాల్లో అక్కడి కాలేజీల్లో పాఠాలు బాగా చెప్తారని పేరు గడించిన లెక్చరర్లని వెదికి తెచ్చారు. ఆ తరువాత ఎపాయింట్ మెంట్స్‌లో- ఆకాలేజీ ఎక్స్ - స్టూడెంట్ అయితే ఫస్ట్ ప్రిఫరెన్స్. అంచేతే ఇప్పుడు ఏ డిపార్ట్‌మెంట్‌లో నైనా చూడండి. ఒకటో రెండో మినహాయింపులుండవచ్చు. అంతా ఆ కాలేజి పూర్వ విద్యార్థులే.



Scanned with OKEN Scanner

ఇప్పటి లెక్చరర్లు వాళ్ల పాండిత్యం ఇప్పటి సంస్కారంతో అంచనా వెయ్యలేం – అబ్బురపడాల్సిందే !

ఎస్.కె.బి.ఆర్. కాలేజి మొదటి ప్రిన్సిపాల్ పెద్దాడ రామచంద్రరావుగారు. ఆయన ఇంగ్లీషు ఎలా చెప్పేవారో నేనెరగను. బి.ఎస్సార్ గార్నో, పాపయ్యగార్నో అడిగితే చెప్పారు. ఆడిటోరియంలో అన్ని సెక్షన్లనీ కంబైన్ చేసి కూర్చోపెట్టి. రెండు వందలమందికి షేక్స్పియర్ డ్రామా పాఠం చెప్పేవారట ! ఆ టాలెంట్ మన బుర్రల కందదన్నాను కదా ! పెద్దాడ రామచంద్రరావుగారు ఒక వెజెండరీఫిగర్ ... అంతే !

ఇప్పుడు అక్కడక్కడ వింటూంటానులె.... ఇదిగో ఈయన మేథ్స్ లెక్చరర్ చాలా బాగా చెప్తారు. అని పరిచయం చేస్తూంటారు.

కాని నామటుకు నాకు ఇప్పటికైనా సరే ఎస్.కె.బి.ఆర్.లో మా మేథ్స్ లెక్చరర్లు రమేశంగారిలాగో – కె.ఎస్.బి.గారిలాగో, ఎమ్మెస్సస్ గారిలాగో, పీవిఎస్గారిలాగో పద్మనాభంగారిలాగో, కె.సీ.ఆర్ గారిలాగో లెక్కలు ఎవరైనా చెప్తారంటే చచ్చినా ఒప్పుకోను. నమ్మబుద్ధిఅవదంతే!

చాలా కాలేజీల్లో చూడండి. పాఠం చాలా బాగా చెప్పే లెక్చరరు ప్రిన్సిపాల్ అయ్యారంటే ఎడ్మినిస్ట్రేషన్లో ఫ్లాప్ అయిపోతారు. గొప్ప ప్రిన్సిపాల్గా పేరు తెచ్చుకొన్న చాలామంది మంచి టీచర్లుకారు.

కాని ఎస్.కె.బి.ఆర్. కాలేజికి దాదాపు ముప్పై సంవత్సరాలు ప్రిన్సిపాల్గా వున్న రామేశంగారు నాలుగువేల మంది స్టూడెంట్లు, రెండు వందలయాభై మందికి పైగా లెక్చరర్లు వుండే రాష్ట్రంలోని పెద్ద కాలేజికి అధిపతే కాదు. అనుబంధకళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులుకూడా !

ప్రిన్సిపాల్ అంటే ఆయనే ప్రిన్సిపాల్. లెక్చరర్ అంటే ఆయనే లెక్చరర్.

అప్పటి లెక్చరర్లు – స్టూడెంట్సుని ఇంటికి (ట్యూషన్కి) రమ్మని పీడించడం తెలీదు పాపం ! వాళ్లలోనూ కొందరు ట్యూషన్లు చెప్పేవారు కాని – ట్యూషన్లో పాఠం ఓలాగ క్లాసులో పాఠం ఓలాగా చెప్పేవారు కాదు. ట్యూషన్లో చేరకపోయినా ఏదైనా డౌట్ వస్తే డిపార్ట్మెంట్లో అడిగినా ఇంటికెళ్లి అడిగినా ప్రేమగా చెప్పేవారు. కేసిఆర్గారైతే ఇంటికెళ్తే ఫేను కింద కూర్చోబెట్టి కాఫీయిచ్చి మరీ చెప్పేవారు.

క్లాసులో కొన్ని పాఠాలు, ట్యూషన్లోకొన్ని పాఠాలు చెప్పి మొత్తం సిలబస్ అయిందనిపించడం ఓ టెక్నిక్. అప్పుడీ టెక్నిక్ తెలీదువాళ్ళకి. అంచేత సిలబస్ పూర్తిగా చెప్పాలంటే కాలేజీలో అవర్స్ సరిపోక జూలై నెలనుంచి ఫిబ్రవరి వరకు ప్రతి ఆదివారం ఉదయం ఎనిమిది నుంచి పదకొండు వరకు రెగ్యులర్గా కెసిఆర్గారు, డీఆర్కేగారు, డిఆరార్గారు ప్రైవేటు క్లాసులు పెట్టేవారు. ఇప్పుడు మాస్టర్లెవరూ ఆదివారం విలువైన మూడు గంటలు ఇలా వెచ్చించరు. స్టూడెంట్లు రారు. ఎందుకంటే ఆదివారం బస్పాస్లు చెల్లవు. ట్యూషను ఎలాగూ వుంది.

అప్పట్లో ఆంధ్రాయూనివర్సిటీలో రిజిస్ట్రార్ కె. వీ. గోపాలస్వామి గారి మార్గదర్శకత్వంలో "ఆంధ్ర అభ్యుదయోత్సవాలు" అని కల్చరల్ ప్రోగ్రామ్స్ జరిగేవి. అదే మోడల్లో ఎస్.కె.బి.ఆర్. లోనూ అదే పేరుతో అయిదు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేవి. నేరెళ్ళ వేణూమాధవ్, ఎస్వీరంగారావు, వి. నాగయ్య, గొల్లపూడి మారుతీరావు, ఇంకా అతరువాత విశ్వనాధ సత్యనారాయణగారు మన కాలేజీకొచ్చారు. ఉదయం అష్టావధానం వక్తృత్వపు పోటీలు లాంటివి జరిగేవి.

అప్పుడు లెక్చరర్లెవరూ రోడ్లమీద పచ్చిమిరపకాయ బజ్జీలు తింటూ, కాఫీ హోటేళ్లలోను, సెకెండ్ షో సినీమాలలోను ఎప్పుడూ కనబడేవారు కాదు. ఎప్పుడూ నాకంటపడలేదు.

ఇలా ఈ లౌడ్ థింకింగ్ ప్రోసెస్లో ఏభైయేళ్ల నాటి ధనవంతుల్లో ఔదార్యం, లెక్చరర్లలో ఓ రకమైన అరిస్టోక్రసీ, స్టూడెంట్లంటే కొద్దిపాటి ఎఫెక్షను, వాళ్ల సబ్జక్టులలో గొప్ప పాండిత్యం... ఇవన్నీ జ్ఞాపకం చేసుకుంటూంటే ... ఇప్పుడు నాకూ అనిపిస్తోంది, సుమా ... ఫ్చ్ ... ఏవిటో ... ఆరోజులే వేరు." అని !

(పూర్వ విద్యార్థి – 1965-68)



Scanned with OKEN Scanner

# జగన్నాథ పండితరాయలు

- మూడభూషి కృష్ణస్వామి
భూతపూర్వ ఆగ్లోపన్యాసకులు

వేదపండితులకు, శాస్త్రపండితులకు, మంత్రవేత్తలకు, మహాకవులకు కళాకారులకు కాణాచి అయిన కోనసీమలో ముంగండ గ్రామానికికో ప్రత్యేకత ఉంది. పూర్వం అనేక ముసుల తపః ఫలం చేత పునీతమైన మునిఖండం, తదనంతరం ముంగండ రూపాంతరం పొందింది, ఈ గ్రామంలోనే విశ్వవిఖ్యాతి పొందిన జగన్నాథ పండితరాయలు జన్మించినట్టు చరిత్రకారులు నిర్ణయించారు.

క్రీ॥ శ॥ 1560 ప్రాంతంలో సర్వశాస్త్ర పారంగతుడు, కవితత్వ ధురీణుడు మహామహోపాధ్యాయ పదవాక్య ప్రమాణజ్ఞుడు అయిన వీరు భట్టువేగినాటి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. వీరి ఇంటి పేరు ఉపద్రష్టవారు. వీరి పూర్వీకులందరూ ఈ గ్రామంవారే. పేరు భట్టు కాశీలోని జ్ఞానేంద్రభిక్షు వద్ద శిష్యరికం నెరపి తిరిగి ముంగండ వచ్చి సర్వలక్షణ లక్షిత మహాలక్ష్మిని వివాహం చేసికొన్నాడు. క్రీ.శ. 1600 ప్రాంతంలో ఈపుణ్య దంపతులకు పుత్ర జననం కలిగింది. జాతకర్మాది సంప్రదాయ సంస్కారాలన్నీ జరిపించి ఆశిశువునకు జగన్నాథుడు అని నామకరణం చేసి, 8వ ఏట ఉపనయనం జరిపించి తనవద్దనే వేదాధ్యయనం చేయించాడు పేరిభట్టు. జగన్నాథుని ఏక సంధాగ్రాహిత్వ శక్తికి, ఆశ్చర్యపడటమే కాకుండా, అపరిమితానంద భరితులైన అతని తల్లిదండ్రులు, భవిష్యత్తులో అక్కడే మహావ్యక్తిగా ప్రఖ్యాతి చెందుతాడని ఆనాడే భావించారు. తన 18వ సంవత్సరం నాటికి జగన్నాథుడు తన తండ్రి వద్దే, కావ్యనాట కాలంకారవ్యాకరణ గ్రంథాలను అధ్యయనం చేసి, కాశీవెళ్ళి తన తండ్రి యొక్క గురుపుత్రుడు శేష వీరేశ్వర పండితుని వద్ద శుశ్రూషచేసి, సర్వశాస్త్రాలు, సర్వకళలు ఆకళింపుచేసుకుని, తన 24వ ఏట తిరిగి అనుకూలవతి, సుగుణగుణమణి అయిన కామేశ్వరిని వివాహం చేసికొన్నాడు.

శాస్త్రవాదాలలో పాల్గొని, తన అమేయ ప్రతిభని ప్రకటించి, గౌరవ సన్మానాలు పొందాలనే కోరిక జగన్నాథునిలో తీవ్రంగా కలిగింది. తండ్రి ప్రోత్సాహించాడు. పేరు భట్టు సకుటుంబంగా కాశీచేరుకున్నాడు. ఆ తండ్రీ కొడుకులు పండిత పరిషత్తులలో అనేక పురస్కారాలను పొందారు. ముఖ్యంగా తండ్రిని మించిన జగన్నాథుడు ఎంతోమంది కాశీ పండితులను శాస్త్రవాదాల్లో నిరుత్తరులను చేసి గౌరవ సన్మానాలను పొందాడు.

క్రీ.శ. 17వ శతాబ్ది మధ్యభాగంలో అసూయగ్రస్తులైన కొంతమంది మౌల్వీలు హిందూ ధర్మాలను అవహేళన చేస్తూ కొన్ని విపరీత సిద్ధాంతాలను ప్రచారం చేయటం ప్రారంభించారు. ఇది గ్రహించి బాధపడ్డ జయపూర్ మహారాజు రాజా జయసింహుడు, మౌల్వీలను గెలవగల పండితుని కోసం కాశీయావత్తూగాలించి, జగన్నాథుని ఎంపిక చేసాడు. మహారాజు కోరికను వెంటనే అంగీకరించిన జగన్నాథుడు అజ్మీరు వెళ్ళి అరబ్బీ పార్సీ, ఉర్దూ భాషలలో పాండిత్యం సంపాదించి, జయపూర్ చేరుకున్నాడు. జయపూర్ ఆస్థానంలో, మౌల్వీలతో వారి భాషలోనే వాదించి, జయించి, మహారాజు మెప్పును పొందాడు. హైందవుల విజ్ఞాన వైభవాన్ని నలుదెసలా వ్యాపింప జన్మించిన కారణ జన్ముడుగా సర్వులచేత గుర్తింపబడ్డాడు. మహారాజాతనికి "కవిసార్వభౌమ" అనే బిరుదు ప్రదానం చేసి, కనకాభిషేకంతో సన్మానించి, కాశీలోని తన సంస్కృత పాఠశాలలో ప్రధాన పండిత పదవితో గౌరవించాడు.

క్రీ.శ. 1628వ సంవత్సరంలో షాజహాన్ చక్రవర్తి ఢిల్లీ సింహాసనాన్నా అధిరోహించాడు. ఇతడు సహజంగానే పర్షన్ భాషా పండితుడు, రసికుడు, సహృదయుడు. సహృదయుడైన షాజహాన్ తన ఆస్థాన పండితులవద్ద సంస్కృత భాషాధ్యయనం చేసేవాడు. హైందవ ధర్మాలను వారివద్ద తెలుసుకొనేవాడు. జగన్నాథుని ప్రతిభా విశేషాలువిని, సగౌరవంగా తన ఆస్థానానికి రావించుకొన్నాడు.

ఒకనాడు, షాజహాన్, ఖురాన్‌లో ఒక వాక్యాన్నిచ్చి ఆభాషలోనే పూరించమంటే జగన్నాథుడు, అద్భుతంగా పూరించాడు. హిందూ ధార్మలను గూర్చి పార్శీ భాషలో జగన్నాథుని ప్రశ్నించి, అదేభాషలో అతడిచ్చిన సమాధానాలకి అబ్బురపడ్డాడు. జగన్నాథుని బహుభాషాపాండిత్యానికి ఆనందించి షాజహాన్ అతనిని పండితరాజ బిరుదుతో సత్కరించాడు.. ఆనాటి నుండి జగన్నాథునికి జగన్నాథపండితరాయలు అనే పేరు ప్రసిద్ధమయింది. షాజహాన్ తన పెద్దకొడుకు. "దారాశాహ్" కి జగన్నాథుని గురువుగా నియమించాడు. తన దర్బార్‌లో సర్వాధ్యక్ష పదవినిచ్చాడు. సర్వ సౌకర్యాలు, సర్వైశ్వర్యాలు సమకూర్చాడు. ఈ సమాచారాన్నంతటినీ ప్రసిద్ధ ఫ్రెంచివైద్యుడు షాజహాన్ ఆస్థానవైద్యుడు ఫ్రాంచెన్ బర్నిఫోరో తన ట్రావెల్ ఇన్‌ది మొగల్ ఎంపైర్ అనే గ్రంధంలో స్పష్టంగా వ్రాసాడు. స్వతః హైందవ ధర్మాభిమాని, సాహిత్యోపాసకుడు తత్వవేత్త, సహృదయుడు అయిన దారా జగన్నాథుని వద్ద దీక్షగా సంస్కృతభాషనభ్యసించి ఆ భాషలో "సాగర సంగమం" అనే కావ్యాన్ని రచించాడు. షాజహాన్ చక్రవర్తి ఆ స్థానంలో ఉన్నకాలం జగన్నాథపండితరాయల జీవితంలో ఉచ్ఛదశ అనవచ్చు. ఆ సమయంలోనే ఎన్నో ఉత్తమ గ్రంధాలను రచించాడు. వాటిలో ఉత్తమోత్తమ గ్రంధరాజం, జగన్నాథుని విశ్వవిఖ్యాతుని చేసిన గ్రంథం రసంగంగాధరం అనే అలంకారశాస్త్ర గ్రంధం.

చివరగా-జగన్నాథుని స్వతంత్రశక్తి, శాస్త్రీయ విమర్శనాశక్తి, ఆత్మవిశ్వాసం, కొనియాడదగినవి, సర్వశాస్త్ర పండితుడు సర్వకళానిధి, మహాకవి, విశ్వ విఖ్యాత అలంకారుడు అయిన జగన్నాథ పండితరాయలు నిర్వ్యాజంగా చిరస్మరణీయుడు. సర్వులకూ ముఖ్యంగా కోనసీమ వాసులకు ప్రాతఃస్మరణీయుడు. వీరి పంచలహరి, చిత్ర మీమాంసా ఖండనం, మనోరమాఖండనం, జగదాభరణం, భామినీ విలాసాది గ్రంథాలు వారి శాస్త్ర పాండిత్యాల్ని కవితా వైదుష్యాల్ని దశదిశలా పరిమళిస్తూనే ఉన్నాయి.

జయన్తి తేసుకృతినో - రససిద్ధాః కవీశ్వరా ॥!



Scanned with OKEN Scanner

# మా కోనసీమ ఒక మణిహారం

నల్ల సుబ్బారెడ్డి (చిన్ని)
పూర్వ విద్యార్థి

ఈ నూతన సహస్రాబ్దిలో గడిచిన సహస్రాబ్దిలో కోనసీమకు చెందిన కొందరు ముఖ్యవ్యక్తులను, కొన్ని ముఖ్య సంఘటనలను ఒక సారి పరిశీలిద్దాం.

గోదావరి నదీపాయలు దాటుకొంటూ రోజుల తరబడి ప్రయాణించి కాలినడకనే గమ్యస్థానాలకు చేరుకునే రోజులవి. అటువంటి బాటసారులకు ఆమె ఇల్లు ఒక ధర్మసత్రం. ఎవరైనా ఆకలికేక వేస్తే గోదావరి ఒడ్డున నివసిస్తోన్న ఆమెకే వినిపించేది. అర్ధరాత్రి అయినా, వరద పొంగుకొస్తున్నా లెక్క చేయక నావపై వెళ్ళి వారి ఆకలి తీర్చేది. అందుకే నిరతాన్న దాత్రి, అపర అన్నపూర్ణగా దేశ, విదేశాలతో ఖ్యాతి పొందిన ఆమె చరిత్ర మరువలేనిది. ఆమె కోనసీమకు చెందిన లంకలగన్నవరంకు చెందిన డొక్కా సీతమ్మ.

వైనతేయనదిపై గన్నవరం వద్ద అక్విడక్ట్ కట్టక పూర్వం నగరం దీవిలో దుర్భిక్షం విలయ తాండవం చేసేది. ఈ దీవిలో ప్రజలు బయటి ప్రపంచంలోకి పోవాలంటే పడవలే శరణ్యం. నీరులేక ఈ దీవిలో భూములు బీడులుగా ఉండేవి. ఇటువంటి భూములలో ప్రజలు జొన్నలు పండించుకొని జొన్నకూడునే భుజించేవారు. కేవలం అతి స్వల్పంగా ఉన్న సంపన్నులు వర్షాధారంపై వరి పండించేవారు. అప్పట్లో అతి కష్టంమీద ఎకరాకు రెండు నుండి మూడు బస్తాలు ధాన్యం దిగుబడి వచ్చేది. ఆరోజులలో ఈ ప్రాంత ప్రజలు వరి అన్నాన్ని అమృతం కన్నా మిన్నగా భావించేవారు. వర్షాకాలపు రోజులలో పేదప్రజానీకం తాటిపండ్లు తిని పూటలు గడిపేవారు. ఇలా ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న నగరం దీవిలోని ప్రజానీకానికి డెల్టారూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు 1852లో గన్నవరం వద్ద నిర్మించిన అక్విడెక్ట్ ద్వారా నగరం దీవిలోనికి నీరుతీసుకు వెళ్ళడంతో నగరం దీవిలో 45,700 ఎకరాలు భూమి సస్యశ్యామలం కావడంతో అక్కడ ప్రజల జీవన స్థితిగతులలో నూతన శకం ఆరంభమైనది. ఈ సీమ పచ్చదనానికి కారకుడైన సర్ ఆర్థర్ కాటన్ విదేశీయుడైనా ఈ సీమకు ఆప్తబంధువై ప్రాతఃస్మరణీయుడయ్యారు. అడుగడుగునా అందాలు ఆరవిరిసిన కోనసీమలో నేలమాత్రమేకాదు 'ఆకాశం' కూడా పండుతుందని సందర్శకులు భ్రమపడతారు. నిలువెత్తు కొబ్బరి చెట్లపై నిండుగా కాయలు సాక్షాత్కరించడమే అందుకు కారణం. ఒక వైపు గౌతమి, మరోవైపు వశిష్ట, మధ్యలో వైనతేయ సజీవ నదులై సెంట్రల్ డెల్టా భూముల్లో సిరులు పండిస్తున్నాయి.

గోదావరి నదిపై సిద్ధాంతం, ఆలమూరుల వద్ద వంతెన నిర్మాణం తర్వాత సెంట్రల్ డెల్టాకు సరాసరి రోడ్డు మార్గం ఏర్పడి అభివృద్ధికి అవకాశం కలిగింది. కోనసీమ అభివృద్ధికి నిచ్చెనలు వేస్తున్న ఆవంతెనల నిర్మాణానికి కారకులు కీర్తిశేషులు కళావెంకట్రావు. రైతుగా జన్మించి, రైతుజన బాంధవునిగా పేరొందిన వెంకటరావు స్వాతంత్రోద్యమంలోను, దేశ రాజకీయ చరిత్రలోను స్వయం ప్రతిభతో ప్రకాశించిన మేధావి. 1929 మే 5వ తారీఖున నడింపల్లి సుబ్బరాజు, కళావెంకట్రావులు గాంధీజీని కలుసుకొని తాటిపూడి క్రాసింగ్ నుంచి లంక భూముల్లో గాంధీజీ పర్యటన జరిపించారు. అనంతరం గాంధీజీ అమలాపురాన్ని సందర్శించారు. రాత్రి 8 గంటలకు రాజోలు వెళ్ళారు. ఆ పర్యటనలో మద్యపాన నిషేధం, అస్పృశ్యతా నివారణలు గురించి గాంధీజీ ప్రసంగించారు. 1930-33 ఉప్పు సత్యాగ్రహోద్యమంలో కోనసీమ నుంచి పెక్కుమంది జైళ్ళకు వెళ్ళారు. నేటి కొత్తపేట మండలం వాడపల్లి పుణ్యక్షేత్రంలో 1931 మార్చి 30వ తేదీ ఏకాదశినాడు రథయాత్ర ప్రారంభమైనది. సుమారు 400 మంది ఆ రథం లాగే తాడుపై కూర్చొని గాంధీ చిత్ర పటాన్ని రథం మీద నిలపనిదే రథాన్ని ముందుకు వెళ్ళనివ్వమని హెచ్చరించారు. ఆపోరులో పోలీసు కాల్పుల్లో వాడపల్లి గంగాచలం, కరటూరి సత్యనారాయణ, పాతపాటి వెంకటరాజులు కన్నుమూసారు. 1942 జూన్ 18న రాజోలు తాలుకా గుడిమెళ్ళంకలో వ్యవసాయ కూలీ మహాసభ జరిగింది. ఇలా ఒక్క చోటేమిటి కోనసీమ అంతటా ఉద్యమాలు ఉవ్వెత్తున సాగాయి.. "భారత స్వాతంత్ర్య సమరాంగణంలో గోదావరి తీరం" అనే చరిత్ర గ్రంధాన్ని పి.ఎస్. శర్మ ఎంతో శ్రమకోర్చి సమగ్రమైన వివరాలతో సంకలనం చేశారు. అపర చాణక్యుడు 'కళా' తర్వాత కోనసీమలో పేరెన్నికగన్న వ్యక్తి వాడ్రేవు జగ్గరాజు. తన కుటుంబ సంక్షేమం కూడా పట్టించుకోకుండా తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేసిన మహామనిషి, అపరగాంధేయవాది. ఇంకా శ్రీ నడింపల్లి రామభద్రరాజు, శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి, శ్రీమంతెన సుబ్బరాజు వంటివారు నేటికీ మన మధ్య కనిపిస్తూ స్వాతంత్ర్య సమరాంగణం నాటి రోజులను జ్ఞప్తికి తెస్తున్నారు.



Scanned with OKEN Scanner

బాస్కెట్ బాల్ క్రీడ కోనసీమలో 1949లో ప్రారంభమైంది. అమలాపురంకు చెందిన విత్తనాల వెంకటేశ్వరరావు, కుడుపూడి సూర్యనారాయణ, నల్లా వీరాస్వామినాయుడు, జి. మల్లికార్జునరావు, అబ్బులు నాయుడు, కుడుపూడి గోపాలకృష్ణగోఖలే, కోడూరి కృష్ణమూర్తి ఈ క్రీడలో కోనసీమ ప్రతిభను దశదిశలా వ్యాపింపచేసారు. 1942లో అథ్లెటిక్స్ పోటీలను జి. మల్లిఖార్జునరావు ప్రారంభించారు. ఈయన 1978లో ఇండియా 1980లో ఇండియా, యు.ఎస్.ఎస్.ఆర్ జట్ల మధ్య జరిగిన అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు రిఫరీగా పనిచేసారు. వెటరన్ అథ్లెటిక్స్ 1983 ఏషియాడ్‌లో పాల్గొన్నారు. అథ్లెటిక్స్ పోటీల్లో నల్లా మల్లేశ్వరరావు, నల్లా స్వామినాయుడు, ఖో-ఖో క్రీడలో కొత్తపేటకు చెందిన ఎస్.వెంకటస్వామి, అంబాజీపేటకు చెందిన ఎమ్. సత్యనారాయణ పుల్లేటికుర్రుకు చెందిన ఎస్. రామన్న పేరొందారు.

కోనసీమ ఇంకా అనేక ప్రాచీన దేవాలయాలను కూడా తన చరిత్ర ఒడిలో నింపుకొంది. దక్షిణ కాశీగా విలసిల్లుతున్న అంతర్వేది, కోరిన కోర్కెలు తీర్చే అప్పనపల్లి బాలాజీ, శని దోష నివారణకు ఏకైక క్షేత్రం మందపల్లి శనీశ్వరాలయం, బౌద్ధానికి ఊపిరిపోసిన ఆదిక్షేత్రం నేటి ఆదుర్రు, బాలయోగీశ్వరుల, భాబాల విశిష్టత కలిగిన ముమ్మిడివరం, ఇతిహాస చరిత్ర గల అయినవిల్లి సిద్ధివినాయకుడు, ప్రాచీన చరిత్రకు దర్పణమైన నేదునూరు శివాలయం, ముక్తినిచ్చే ముక్తీశ్వరంలోని క్షణముక్తీశ్వరస్వామి, దక్షిణకాశీ బ్రహ్మసమేధ్యం, మనోహర శిల్ప సౌందర్యానికి నిలయమైన ర్యాలి జగన్మోహినీ ఆలయం, సఖినేటిపల్లిలోని కొంగుబంగారం హయగ్రీవాలయం, నిత్య కళ్యాణం పచ్చతోరణంతో విరాజిల్లే మురమళ్ళ వీరేశ్వరస్వామి గుడి. ఈ విధంగా అనేక పుణ్యక్షేత్రాలతో కోనసీమ కళకళలాడూతూంటుంది.

ఇటువంటి కోనసీమలో ఇంకా కొబ్బరి పంట అభివృద్ధి కోసం రాష్ట్రంలోనే ఏకైక పరిశోధనా స్థానంగా అంబాజీపేట వ్యవసాయ పరిశోధన కేంద్రం విశేష కృషి చేస్తోంది. ఓ.ఎన్.జి.సి కృష్ణా గోదావరి బేసిన్‌కి ఆయువుపట్టు కోనసీమలో ఉన్న అపార చమురు సహజవాయువుల నిక్షేపాలు చమురు, సహజ వాయువుల సంస్థ అవిరళ కృషి ఫలితంగా అపార చమురు నిక్షేపాలు వెలుగు చూస్తున్నాయి. ప్రపంచ చమురు చిత్ర పటంలో కె.జి. బేసిన్ ఒక ఉన్నత స్థానాన్ని ఆక్రమిస్తే అందులో కోనసీమ అధిక ప్రాధాన్యాన్ని సంతరించుకొంది. ప్రస్తుతం వీటితోపాటు కోనసీమలో నీలి విప్లవం ఆరంభమై ఆక్వారొయ్యల సాగుకూడా ఎక్కువ జరుగుతోంది.

1986లో సంభవించిన భారీ వరద ప్రమాదాలను, 1995లో సంభవించిన గ్యాస్ బ్లో-అవుట్, 1996 నవంబర్ 6వ తేదీన సంభవించిన పెనుతుఫాను సృష్టించిన ప్రకృతి బీభత్సాన్ని తట్టుకొని కోనసీమ పుణ్యస్త్రీలా నిలిచింది.

కోనసీమలో సాహిత్య సంస్థలకు కొదవలేదు, కళా సంస్థలకు వెలితిలేదు. కోనసీమలో అతి ప్రాచీనమైన సాహిత్య సంస్థలకు సాహితీ సమితి ఇంకా విజ్ఞాన సమితి, నవశంఖ ఫలకం, త్రివేణి, సాహితీ మిత్ర మండలి, స.ర.సం, రాజోలు అఖిలాంధ్ర కళాకారుల సంఘం, లలిత కళాసమితి మొదలైన కళాసంస్థలు, శ్రీ నల్లా సత్యనారాయణ వ్యవస్థాపకులుగా ప్రారంభించబడి రజతోత్సవ వేడుకలు అత్యంతవైభవంగా జరుపుకున్న అమలాపురం శ్రీ చెన్న మల్లేశ్వరా కళాపరిషత్ కళారంగాన్ని సుసంపన్నం చేస్తున్నాయి. పండిత కవులు కీ॥శే॥ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి కోనసీమ పుత్రులే. బోయిభీమన్న, కావ్యశ్రీ, డా॥ వక్కలంక లక్ష్మీపతిరావు, డా॥ మార్గశీర్ష, డా॥ పైడిపాల, డా॥ ద్వా.నా. శాస్త్రి, కొల్లూరి, ఆసురాజేంద్ర, ఎల్.బి. శ్రీరాం మొదలైన ఎందరో కవులు అక్షరాలను కవిత్వమయం చేస్తూనే ఉన్నారు. రసగంగాధర కర్త జగన్నాధ పండితరాయలు కోనసీమలోని ముంగండ అగ్రహారీకుడు కావడం గర్వకారణం. మంగళంపల్లి బాలమురళీకృష్ణదీ కోనసీమే! జాతీయ స్థాయి చిత్రకారులను తీర్చిదిద్దుతున్న 'కోనసీమ చిత్ర కళాపరిషత్' అమలాపురంలో ఉంది. కీ॥శే॥ లంక వెంకటరామసోమయాజులు, ఈమని రామకృష్ణ ఘనాపాటి, కొంపెల్ల లక్ష్మణ శాస్త్రి, శృంగేరి ఆస్థాన పండితుడు శ్రీపాద శ్రీరామనృసింహఘనాపాఠి వంటి వేద పండితులు కోనసీమకు చెందిన వారే. ప్రముఖ నాడీ జ్యోతిశ్శాస్త్రవేత్త బంధకవి రామజోగేశ్వరరావుగారు, వాస్తు జ్యోతిష్య మంత్రాగమ శాస్త్రవేత్త డా॥కస్తూరి హనుమంతరావుగారు మన కళాశాల కీర్తికారకులే !

కోనసీమ ముఖ్య పట్టణ పరిసరాల నుండి లోక్‌సభ, శాసన సభలకు ప్రప్రథమ సభ్యులుగా ప్రముఖ న్యాయవాది కీ॥శే॥ నల్లా రెడ్డినాయుడు, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ నడింపల్లి రామభద్రరాజు ఎన్నికలు ప్రాధాన్యతను సంతరించుకోగా ప్రస్తుత లోక్‌సభ సభ్యులు శ్రీ గంటి మోహన చంద్రబాలయోగి వరుసగా రెండుసార్లు లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయి కోనసీమ కీర్తి ప్రతిష్ఠలను దేశ విదేశాలకు వ్యాపింపచేశారు. అంతేగాక ప్రస్తుత అమలాపురం శాసన సభ్యులు శ్రీ డా॥ మెట్ల సత్యనారాయణరావు కోనసీమలోని ఏకైక పురపాలక సంఘం కలిగిన అమలాపురం నియోజక వర్గాన్ని వివిధ రంగాలలో అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారు.

కోనసీమ వాసుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొని స్వర్ణోత్సవం జరుపుకొంటున్న శ్రీ కోనసీమ భానోజీరామర్సు కళాశాలను స్థాపించడానికి ప్రధాన విరాళాన్ని అందించిన కీ॥శే॥ జిల్లెళ్ళ వెంకటభానోజీరామర్సు ఎంతయినా ధన్యులు.



Scanned with OKEN Scanner

ఇప్పటి లెక్చరర్లు వాళ్ల పాండిత్యం ఇప్పటి సంస్కారంతో అంచనా వెయ్యలేం - అబ్బురపడాల్సిందే !

ఎస్.కె.బి.ఆర్. కాలేజి మొదటి ప్రిన్సిపాల్ పెద్దాడ రామచంద్రరావుగారు. ఆయన ఇంగ్లీషు ఎలా చెప్పేవారో నేనెరగను. బి.ఎస్సార్ గార్నో, పాపయ్యగార్నో అడిగితే చెప్పారు. ఆడిటోరియంలో అన్ని సెక్షన్లనీ కంబైన్ చేసి కూర్చోపెట్టి. రెండు వందలమందికి షేక్స్పియర్ డ్రామా పాఠం చెప్పేవారట ! ఆ టాలెంట్ మన బుర్రల కందదన్నాను కదా ! పెద్దాడ రామచంద్రరావుగారు ఒక వెజెండరీఫిగర్ ... అంతే !

ఇప్పుడు అక్కడక్కడ వింటూంటానులె.... ఇదిగో ఈయన మేథ్స్ లెక్చరర్ చాలా బాగా చెప్తారు. అని పరిచయం చేస్తూంటారు.

కాని నామటుకు నాకు ఇప్పటికైనా సరే ఎస్.కె.బి.ఆర్.లో మా మేథ్స్ లెక్చరర్లు రమేశంగారిలాగో - కె.ఎస్.బి.గారిలాగో, ఎమ్మెస్స్ గారిలాగో, పీవిఎస్గారిలాగో పద్మనాభంగారిలాగో, కె.సీ.ఆర్ గారిలాగో లెక్కలు ఎవరైనా చెప్తారంటే చచ్చినా ఒప్పుకోను. నమ్మబుద్ధిఅవదంతే!

చాలా కాలేజీల్లో చూడండి. పాఠం చాలా బాగా చెప్పే లెక్చరరు ప్రిన్సిపాల్ అయ్యారంటే ఎడ్మినిస్ట్రేషన్లో ఫ్లాప్ అయిపోతారు. గొప్ప ప్రిన్సిపాల్గా పేరు తెచ్చుకొన్న చాలామంది మంచి టీచర్లుకారు.

కాని ఎస్.కె.బి.ఆర్. కాలేజికి దాదాపు ముప్పై సంవత్సరాలు ప్రిన్సిపాల్గా వున్న రామేశంగారు నాలుగువేల మంది స్టూడెంట్లు, రెండు వందలయాభై మందికి పైగా లెక్చరర్లు వుండే రాష్ట్రంలోని పెద్ద కాలేజికి అధిపతే కాదు. అనుబంధకళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులుకూడా !

ప్రిన్సిపాల్ అంటే ఆయనే ప్రిన్సిపాల్. లెక్చరర్ అంటే ఆయనే లెక్చరర్.

అప్పటి లెక్చరర్లు - స్టూడెంట్సుని ఇంటికి (ట్యూషన్కి) రమ్మని పీడించడం తెలీదు పాపం ! వాళ్లలోనూ కొందరు ట్యూషన్లు చెప్పేవారు కాని - ట్యూషన్లో పాఠం ఓలాగ క్లాసులో పాఠం ఓలాగా చెప్పేవారు కాదు. ట్యూషన్లో చేరకపోయినా ఏదైనా డౌట్ వస్తే డిపార్ట్మెంట్లో అడిగినా ఇంటికెళ్లి అడిగినా ప్రేమగా చెప్పేవారు. కేసిఆర్గారైతే ఇంటికెళ్తే ఫేను కింద కూర్చోబెట్టి కాఫీయిచ్చి మరీ చెప్పేవారు.

క్లాసులో కొన్ని పాఠాలు, ట్యూషన్లోకొన్ని పాఠాలు చెప్పి మొత్తం సిలబస్ అయిందనిపించడం ఓ టెక్నిక్. అప్పుడీ టెక్నిక్ తెలీదువాళ్ళకి. అంచేత సిలబస్ పూర్తిగా చెప్పాలంటే కాలేజీలో అవర్స్ సరిపోక జూలై నెలనుంచి ఫిబ్రవరి వరకు ప్రతి ఆదివారం ఉదయం ఎనిమిది నుంచి పదకొండు వరకు రెగ్యులర్గా కెసిఆర్గారు, డీఆర్కేగారు, డిఆరార్గారు ప్రైవేటు క్లాసులు పెట్టేవారు. ఇప్పుడు మాస్టర్లెవరూ ఆదివారం విలువైన మూడు గంటలు ఇలా వెచ్చించరు. స్టూడెంట్లు రారు. ఎందుకంటే ఆదివారం బస్పాస్లు చెల్లవు. ట్యూషను ఎలాగూ వుంది.

అప్పట్లో ఆంధ్రాయూనివర్సిటీలో రిజిస్ట్రార్ కె. వీ. గోపాలస్వామి గారి మార్గదర్శకత్వంలో "ఆంధ్ర అభ్యుదయోత్సవాలు" అని కల్చరల్ ప్రోగ్రామ్స్ జరిగేవి. అదే మోడల్లో ఎస్.కె.బి.ఆర్. లోనూ అదే పేరుతో అయిదు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేవి. నేరెళ్ళ వేణూమాధవ్, ఎస్వీరంగారావు, వి. నాగయ్య, గొల్లపూడి మారుతీరావు, ఇంకా ఆతరువాత విశ్వనాధ సత్యనారాయణగారు మన కాలేజీకొచ్చారు. ఉదయం అష్టావధానం వక్తృత్వపు పోటీలు లాంటివి జరిగేవి.

అప్పుడు లెక్చరర్లెవరూ రోడ్లమీద పచ్చిమిరపకాయ బజ్జీలు తింటూ, కాఫీ హోటేళ్లలోను, సెకెండ్ షో సినీమాలలోను ఎప్పుడూ కనబడేవారు కాదు. ఎప్పుడూ నాకంటపడలేదు.

ఇలా ఈ లౌడ్ థింకింగ్ ప్రోసెస్లో ఏభైయేళ్ల నాటి ధనవంతుల్లో ఔదార్యం, లెక్చరర్లలో ఓ రకమైన అరిస్టోక్రసీ, స్టూడెంట్లంటే కొద్దిపాటి ఎఫెక్షను, వాళ్ల సబ్జక్టులలో గొప్ప పాండిత్యం... ఇవన్నీ జ్ఞాపకం చేసుకుంటూంటే ... ఇప్పుడు నాకూ అనిపిస్తోంది, సుమా ... ప్చ్ ... ఏవిటో ... ఆరోజులే వేరు " అని !

(పూర్వ విద్యార్థి - 1965-68)



Scanned with OKEN Scanner

22 కేరట్ వారంటి బంగారు నగలు, నూరు శాతం వెండి వస్తువులు
మీ ఆర్డరు మీద సకాలంలో తయారు చేసి యివ్వగలము.

దండుమేను సూర్యనారాయణ & సన్స్
అమలాపురం.

# డి. సూర్యనారాయణ

## జ్యూయలర్స్ & ఫైనాన్స్

వెండి, బంగారు నగల వ్యాపారం - తాకట్టు, వడ్డీవ్యాపారం

దేవాంగుల వీధి, అమలాపురం.

ఫోన్. 31249, మెయిన్ రోడ్ ఫోన్. 33732, ఇంటి నం. 33132

# With Best Compliments from...



# కోనసీమ

కురీస్ ప్రైవేట్ లిమిటెడ్.

ఈదరపల్లి పంతొమ్మిది పద్ధ,
అమలాపురం. ఫోన్. 33976

మంగెన వెంకట నరసింహారావు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

కోనసీమలో భారతకంపెనీల చట్టము 1951 ననుసరించి
బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆధ్వర్యంలో నడిచే స్థానికుల సంస్థ
- మీ సంస్థ

With best wishes on the eve of
golden jubilee celebrations



# NIIT

Asia s No.1 IT Training Institute

a place to become computer literate
Computer professional


Bavva Complex, K.Agraharam,
Amalapuram. Pin: 533 201, 533 202

With Best Compliments from...




## Ch. Bala Krishna, D.S.P.

Chintalapudi.
Alumnus, S.K.B.R.College



With Best Compliments from...



## Yedidi. Chakrapani Rao

Surpanch, PCC Member, Kandikuppa.

Yedidi. China lakshmana Rao (Peda babu)
Yedidi. Veerabhadra Rao (Kanna)
Yedidi. Lakshmana Rao (Babu)
Yedidi. Nani
Dr. Yedidi. Venkateswara Rao M.S.(Ortho)
Yedidi. Srimannarayana

Scanned with OKEN Scanner

# Miriam & Paramjyoti Educational Institutions

AMALAPURAM - 533 201, A.P.

Our Institutions :

**Miriam Primary School - Miriam High School**

*(Recognised by the Govt. of A.P. - Telugu Medium)*

**Paramjyoti Public School**

*(Affiliated to Council for ISCE, New Delhi - English Medium)*

**JYOTHI I.T.C.**

*(Approved by N.C.V.T. & Govt. of A.P.)*

Trades: Fitter, Electrical and Diesel Mechanic

**Paramjyoti Junior College**

*(Recognised by the Govt. of A.P. -English & Telugu Media)*

Groups: M.P.C., Bi.P.C., C.E.C. & M.E.C.

**Miriam College (Degree)**


*(Affiliated to Andhra University)*

**Groups:** B.A. : H.E.P.
B.Com. : Revised Scheme
B.Com. : Computer Applications (Vocational)
B.Sc. : Maths, Physics, Chemistry
Maths, Electronics, Computer Science.
B.C.A. :


**Miriam College of Education**

A Co-educational Christian Minority Institution

*(Recognised by NCTE, Affiliated to Andhra University)*



Bishop Ernest & Rachel Komanapalli
Founder - President



Rev. Carl David Komanapalli
Secretary & Correspondent

## With Best Compliments from...

Ph. 31783

# BHC BOMBAY HOME COMFORTS

Muslim Street, AMALAPURAM - 533 201. (A.P.)

**AUTHORISED DEALERS :**

**B.P.L. Sony, Videocon, Thomson T.Vs, Kelvinator, Allwyn, B.P.L., Videocon Refrigerators, Sumeet Mixies, Butterfly Mixies, Wet Grinders, Symphony Air Coolers & V.I.P. Luggage.**

**J.V.V.S.S.S. Varma** M.Com
Managing Partner
(Alumnus, S.K.B.R. College 1975-1979)

Scanned with OKEN Scanner

**With Best Compliments from...**

Phone: (o) 59432, (R)59431



## Dr. Basava Varahalu,

*Past District Governor, Rotary International.*

Smt. B. Venkata Mahalakshmi

B.V.V. Subrahmanyeswara Rao,

Smt. Madhavi & Hrishika

B.Sreeramachandra Murthy

*Allavaram...*



Sri. I.V. Swamy

Smt. Alivelu Mangatayaru

Chi. Sri Vinay Durga Shanmukh

*Milpitas*, USA

Scanned with OKEN Scanner

శుభాకాంక్షలతో ...

# నల్లా శ్రీధర్

అమలాపురం - 533 201

ఫోన్: 30328

---

శుభాకాంక్షలతో ...

మీ అభిరుచికి అనుగుణంగా మీరు కోరిన పసందైన వంటకాల కోసం

సాదరంగా స్వాగతిస్తున్నాం !!

# N.S. బార్ & రెస్టారెంట్

ఎర్రవంతెన వద్ద, అమలాపురం, ఫోన్: 33507

మావద్ద:

ధమ్ బిరియాని, పీత ఫ్రై మరియు ఇండియన్, చైనీస్, తండూరీ వంటకాలు

లభించును.

---

శుభాకాంక్షలతో ...

# శ్రీదేవి ఆక్వానీడ్స్

నల్లా శ్రీధర్

ఫోన్: 30328

ఉద్దిశపు నరశింహమూర్తి

ఫోన్: 33504

పిన్నమరాజు వెంకటదుర్గ రాజు

ఫోన్: 32252

ఎర్రవంతెన వద్ద, అమలాపురం

Scanned with OKEN Scanner

**With Best Compliments:**

**Dr. M.V. Suryanarayana,** M.B.B.S.

# Murthy Nursing Home

Main Road, Amalapuram

&

Chairman, Cooperative Town Bank,

Amalapuram. Ph: 32139

**With Best Compliments:**

**K.V.R.K. Bhagawantha Rao,**

Asst. General Manager, N.F.C.L,

Kakinada

&

**Smt. K. Lakshmi**

**K. Anil**

**K. Arpitha**

**With Best Compliments:**

**Er. A.B. Naidu**

Engineering Consultant for all Types of Constructions

# VIDYANIDHI JUNIOR COLLEGE

K. Agraharam,

Amalapuram, Ph: 34243

**Moturi Bhairava Swamy**

**&**

**Akkala Malleswara Swamy**

Retired Techers

Nallacheruvu

**Chandra Livingstone,** M.B.A.

Amalapuram

Scanned with OKEN Scanner

*With Best Compliments:*

**Turaga Rama Rao Memorial Charity Trust**
303, Lotus Road, 33-A, New Marine Lines, Mumbai - 20.

**M/s J.C.S. Exports**
Solaris-II, 2nd Floor, Sakhi Vihar Road, Powai,
Andheri (E), Mumbai - 400 072.

**Urmila S. Dubey,**
Nehru Nagar, Kurla East, Mumbai - 400 024.

**Shri Uttamchand P. Jain**
21/558, Nehru Nagar, Kurla (E), Mumbai - 400 024.

**Nawab Corporation**
Mumbai - 20.

**M/s Paco Pack**
H-18, Nandajot Industrial Estate, Safed Pool, Kurla,
Andheri Road, Mumbai - 400 072.

Scanned with OKEN Scanner

*With Best Compliments:*

# Chalasani Ramesh

Plot No. 55, Phase-I, Kamalapuri Colony,
Srinagar Colony Extention,
Hyderabad - 500 073.
Phones : 3544156, 3544977.

**R. Maheswara Rao Naidu**

**Spectrum Power Generation Limited**

**Kamineni Hospitals**

**L & T Impocity Ltd.**

**My Home Cement Ltd.**

**Moldtek Technologies Ltd.**

**Nellore District Bullion & Diamond Merchants Association**

**Everest (E.M.) High School,**
Nellore - 1

Scanned with OKEN Scanner

# శ్రీ కోనసీమ భానోజీ రామర్స్ కళాశాల, అమలాపురం
# స్వర్ణోత్సవ సంబరాల నివేదిక

2002వ సంవత్సరం జూన్, 13, 14, 15 తేదీలు- ఆ మూడు రోజులూ కోనసీమ పులకించిపోయింది. సంబరాలు అంబరాన్ని తాకాయి. విద్యావేత్తల, రాజకీయవేత్తల, కళాకారుల పూర్వ విద్యార్థుల ఉపన్యాసవిన్యాసాలతో అనుభవాల ఆర్ద్రతతో భానోజీరామర్స్ కళాశాల ఆవరణం పరవశించిపోయింది. కోనసీమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా స్వర్ణోత్సవాలు విజయవంతం జరిగాయి.

నాటి పేరూరు జమీందార్, విద్యాదాత మాన్యశ్రీ శ్రీ జిల్లేళ్ల వెంకట భానోజీరామర్స్ గారి భూరి విరాళంతో 1951లో ప్రారంభించబడిన శ్రీ కోనసీమ భానోజీ రామర్స్ కళాశాల పసిడి పండుగ జూన్ 13వ తేదీ ఉదయం 10-30 గం. లకు ప్రారంభమయింది.

ఈ స్వర్ణోత్సవాలు డాక్టర్ పైడిపాల రచించిన "స్వాగతం పలుకుతోంది కోనసీమ కోయిల.... స్వాగత గీతాలాపనతో శుభారంభ మయ్యాయి. శ్రీ నండింపల్లి రామభద్రరాజుగారు అధ్యక్షత వహించిన స్వర్ణోత్సవ ప్రారంభ సభ పూర్వ విద్యార్థి, విద్యావేత్త, ఆంధ్రవిశ్వ విద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య వై.సి. సింహాద్రి గారి జ్యోతి ప్రకాశనంతో ప్రారంభించబడినది. ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ డి.వి.ఎస్.రాజు స్వర్ణోత్సవ ప్రత్యేక సంచిక (సావనీర్)ను ఆవిష్కరించారు. కళాశాల కార్యదర్శి & కరస్పాండెంట్ మరియు స్వర్ణోత్సవ సంఘం అధ్యక్షులు, లయన్ శ్రీ జె.వి.జి.ఆర్. భానోగారు స్వాగత వచనాలు పలికారు. వేదికపై శ్రీయుతులు ఎస్.బి.పి.బి.కె. సత్యనారాయణరావు, డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు, శ్రీమతి చిల్లా జగదీశ్వరి, మానేపల్లి అయ్యాజీవేమా, నిమ్మకాయల చినరాజప్ప, కుడుపూడి సూర్యనారాయణ, పెచ్చెట్టి చంద్రమౌళి, పాలకవర్గ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వీరభద్రరావు ప్రభృతులు ఆసీనులయ్యారు.

తొలిరోజు నటసమ్రాట్, పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని అమూల్యమైన సందేశం ఇచ్చారు. "చదువులేక పోతే మనిషి ముందుకు సాగలేడు. నేను పెద్దగా చదువుకోలేదు. కాని సినీ జీవితంలో అడుగిడిన తర్వాత చదువు అవసరం నాకు తెలిసొచ్చింది. జీవితానుభవం నుంచి అనేక పాఠాలు నేర్చుకొన్నాను. ఈ రోజు విద్యకి, క్రమశిక్షణకి ప్రాముఖ్యం ఇచ్చే కళాశాలలు తగ్గిపోయాయి. ఎస్.కె.బి.ఆర్. కళాశాల విద్యా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రంలో మంచి కళాశాలగా గుర్తింపు పొందింది. అయితే దానిని నిలబెట్టుకొనే కార్యక్రమాలు జరగాలి" అంటూ అక్కినేని సూక్తులతో పద్యాలతో, శ్లోకాలతో శ్రోతల్ని తన్మయుల్ని చేశారు.

అదే సభలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి, సినీనటులు శ్రీ యు.వి. కృష్ణంరాజు పాల్గొనడంతో సభకి మరింత వన్నె చేకూరింది. కళాశాల ప్రారంభం నుండి నేటి వరకూ పాలక వర్గ అధ్యక్షులుగా కొనసాగుతూ క్రమశిక్షణకి, నిజాయితీకి మారుపేరుగా వున్న స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారి కాంస్య విగ్రహాన్ని అందరి హర్షధ్వానాల మధ్య కృష్ణంరాజుగారు ఆవిష్కరించారు. "ఈ స్వర్ణోత్సవాలను రామభద్రరాజు స్వర్ణోత్సవాలు అనవచ్చును" అంటూ చమత్కరిస్తూ కృష్ణంరాజుగారు "ఈ కళాశాల పేరు నాకు చిన్నప్పటి నుంచి పరిచయమే ఇన్నాళ్ళు క్రమపద్ధతిలో శిక్షణ ఇస్తూ ప్రతిభావంతుల్ని తయారు చేయటం ప్రశంసనీయం. బాలయోగిలేని కోనసీమను ఊహించటం బాధగా వుంది. ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాను అంటూ "గంభీరోపన్యాసం" చేశారు.

తొలిరోజు రెండవ సమావేశంలో శ్రీ వసూనా రచించిన "మహామానుషం" గ్రంథావిష్కరణ సభ జరిగింది. కళాశాల పాలక వర్గ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారి జీవిత వ్యక్తిత్వ విశేషాలను వెల్లడించే "మహామానుషం" గ్రంథాన్ని సహస్రావధాని డాక్టర్ గరికిపాటి నరసింహారావుగారు సమీక్షించగా, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ సి.హెచ్.వి.పి. మూర్తిరాజు ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వీరభద్రరావు అధ్యక్షత వహించిన ఈ సభలో పలువురు స్వాతంత్ర్య సమరయోధులను శ్రీరామభద్రరాజు సత్కరించారు. అనంతరం డాక్టర్ మంతెన సూర్యనారాయణరాజు రచించిన 'సంచలనమ్' నాటికను పూర్వ విద్యార్థులు ప్రదర్శించారు.

రెండోరోజు సభ 14వ తేదీన 'మార్గశీర్ష' రచించిన స్వాగత గీతంతో ప్రారంభమైంది. ఈ సమావేశంలో పాలక వర్గ వ్యవస్థాపక అధ్యక్షులు నడింపల్లి రామభద్రరాజుగార్కి రాష్ట్ర సహకార శాఖా మాత్యులు శ్రీ చిక్కాల రామచంద్రరావుగారిచే ఘనంగా సత్కారం జరిగింది. వెండి కిరీటంతో, అభిమానుల పూల మాలలతో ఆనందం అర్ణవం కాగా కన్నుల పండుగగా జరిగిన ఈ సత్కారసభ కి శ్రీ జె.వి.జి.ఆర్. భానో అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి చిక్కాల ప్రసంగిస్తూ "విద్య విజ్ఞానం కోసమే, ఉపాధి కోసం మాత్రం కాదు. ఉద్యోగం కోసం చదువు అన్న భావన సరికాదు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, అంతర్జాతీయ అవకాశాలకు అనుసంధానంగా విద్యావిధానం ఉండాలి." అని సందేశమిచ్చారు. ఈ సభలో కోనసీమకి చెందిన ప్రస్తుతం విశాఖ పార్లమెంట్ సభ్యులు డా. ఎం.వి.వి.ఎస్.మూర్తిగారు, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి వంగా గీతా విశ్వనాధ్, రాజోలు ఎమ్మెల్యే శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు,



Scanned with OKEN Scanner

అల్లవరం శాసన సభ్యురాలు శ్రీమతి చిల్లా జగదీశ్వరి, కెనరాబ్యాంకు డైరెక్టర్ శ్రీ నిమ్మకాయల చినరాజప్ప ప్రభృతులు పాల్గొన్నారు.

సాయం సమావేశంలో ఆచార్య చంద్రశేఖర శర్మ (రిటైర్డ్ ప్రొఫెసర్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్) "విలువలతో కూడిన విద్య" అనే అంశం పై ఇంగ్లీషులో అనర్గళంగా ప్రసంగిస్తూ – ఎస్.కె.బి.ఆర్. కళాశాల రాష్ట్ర విద్యా సంస్థలలో ఒక మైలు రాయి వంటిది. జి.పి.రమేశం వంటి సమర్థులైన ప్రిన్సిపాల్స్ మార్గదర్శకత్వంలో తన కంటూ ప్రత్యేకతను సంతరించుకొన్న ఆదర్శ విద్యా సంస్థ ఇది. ఆరోజుల్లో "Less Freedom More Discipline" అయితే ఈ రోజుల్లో More Freedom Less Discipline గా మారటం శోచనీయం. దానికి కారణం నైతిక విలువలకు ప్రాధాన్యం లేని విద్య. "Man is a Spirit" అన్న సర్వేపల్లి రాధాకృష్ణన్ సూక్తి మనకి శిరోధార్యం. గతంలో చాలా గొప్పవుంది. గతాన్ని కాదని పురోగమించలేం. తాత్కాలిక ప్రయోజనాలకు విలువిచ్చే విద్య విద్యకాదు" అన్నారు. ఇదే సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కల్నల్ ఇజాక్ (ఎన్.సి.సి. గ్రూప్ కమాండర్, కాకినాడ) ప్రసంగిస్తూ "ఎన్.సి.సి. వ్యక్తిత్వాన్ని ప్రసాదించే అద్భుత శక్తి. జీవిత భవితవ్యానికి ఎన్.సి.సి. పునాది వేస్తుంది. సాంఘిక సేవలో తీవ్రవాదాన్ని ఎదుర్కొనడంలో, ఆదర్శవంతమైన పౌరుల్ని తయారు చేయటంలో ఎన్.సి.సి. ప్రముఖ పాత్ర వహిస్తోంది." అని వెల్లడిస్తూ ప్రసిద్ధనటి జయబాధురి ఎన్.సి.సి. క్యాడెట్‌గా "How to stand Strait" అన్నది నేర్చుకొన్నానని చెప్పిన సంఘటనను ఉదాహరించి సభ్యుల్ని ఆకట్టుకొన్నారు. కాలుష్యాలకు అతీతంగా జీవించడానికి యువత ముందుకు రావాలని శ్రీ ఇజాక్ ఉద్బోధించారు. ఈ సమావేశంలో కళాశాల మాజీ ప్రిన్సిపాల్స్ సర్వశ్రీ కె.వి.వి. సుబ్బరాజు, వి. వేణుగోపాల్, డాక్టర్ బి. శ్యామలరావు, ఎం. సాంబశివశాస్త్రి, ఎం.ఎస్.ఎస్. మూర్తి, డాక్టర్. ఆర్. రామంలను పాలక వర్గం సత్కరించింది.

"ఇవ్వాళ మిడియా అత్యంత శక్తి మంతమైనది. కానీ మీడియా గూండాల్ని, వంచకుల్ని, అవినీతి పరుల్ని ఫోకస్ చేస్తోంది. సినిమా వినోదం తప్ప తరగతి గదికాదు. వినోదం కళ అయినప్పుడే స్థిరత్వం పొందుతుంది. మీడియా నేటి యువతకి ఒక సవాల్‌గా మారింది. మీడియా నుంచి ఏది గ్రహించాలో తెలుసుకోవాలి" అంటూ సాయంత్రం జరిగిన సభలో ఆలోచనాత్మకమైన, సందేశాత్మకమైన ఉపన్యాసం చేశారు ప్రముఖ సాహితీ వేత్త, సినీనటులు శ్రీ గొల్లపూడి మారుతీరావుగారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా మార్గశీర్ష రచించిన "జీహాద్" నాటిక పూర్వ విద్యార్థి శ్రీ షహెన్‌షా దర్శకత్వంలో ప్రదర్శించబడి ప్రేక్షకుల మన్ననలను పొందింది.

15వ తేదీనాటి స్వర్ణోత్సవ సమావేశంలో కళాశాల పూర్వ విద్యార్థులకు ప్రత్యేక స్థానం కల్పించబడింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్. శ్రీ బి.ఎస్.ఎ.స్వామి, జస్టిస్ శ్రీ ఎలిపే ధర్మారావు, నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య సి.వి. రాఘవులు, సేల్స్‌టాక్స్ జాయింట్ కమిషనర్ శ్రీ కె. నాగేశ్వరావు (హైదరాబాద్), శ్రీ కుసుమ కృష్ణమూర్తి (మాజీ ఎం.పి.) శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (మాజీ ఎం.పి.) శ్రీ పరమట వీరరాఘవులు (మాజీమంత్రి) మొదలైన పూర్వ విద్యార్థులు నాటి సభావేదికను అలంకరించారు. రాష్ట్రం నుంచే కాక, రాష్ట్రేతర ప్రాంతాల నుండి పూర్వ విద్యార్థులెందరో ఈ స్వర్ణోత్సవ సంబరాలలో పాల్గొనటం మరపురాని అనుభూతి. ఇక్కడే పుట్టి.. ఇక్కడే చదివి... ఎక్కడో వుంటున్న వీరందరూ "బాగున్నారా" అంటూ సమావేశ ప్రాంగణంలో కుశల ప్రశ్నలు వేసుకుంటూ కరచాలనం చేసుకుంటూన్న దృశ్యాలు నేత్ర పర్వం చేశాయి.

ఈ కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థిని వేదికపై వెండికిరీటంతో సత్కరించిన కమనీయ దృశ్యం మరువరానిది – మరపురానిది. ఆయన ఎవరో కాదు – విద్యాదాత కుమారులు, కళాశాల పాలక వర్గ కార్యదర్శి, కరస్పాండెంట్ జె.వి.జి.ఆర్. భానో గారు !

శ్రీ కోనసీమ భానోజీ రామర్స్ కళాశాల స్వర్ణోత్సవాల ముగింపు సభకి చైతన్యాన్ని దీప్తిని కలిగించిన ముఖ్య అతిథి లోకసత్తా, జాతీయ సమన్వయకర్త డాక్టర్ ఎన్. జయప్రకాష్‌నారాయణ్, ఐ.ఎ.ఎస్. గంటకి పైగా చేసిన కీలకోపన్యాసం ఆద్యంతం అశేష జనవాహినిని కదిలించింది. "కోనసీమ మన సంస్కృతికి, నాగరకతకి ప్రతీక. ఈ దేశ జనాభాలో 30 సం॥ల వయస్సులోపు ఉన్నవారి సంఖ్య 71 శాతం. దేశ భవిష్యత్తు వీరిపైనే ఆధారపడి వుంది. ఇటు వంటి యువతను ఎవరూ పట్టించుకోకపోవడం మన దురదృష్టం" అంటూ జయప్రకాష్ నిర్భయంగా కొన్ని వాస్తవాలను బట్టబయలు చేశారు. సోదాహరణంగా, స్వచ్ఛమైన తెలుగులో, సందర్భోచితమైన విశ్లేషణతో జయప్రకాష్ నారాయణ్ గారి ప్రసంగం గంగా ప్రవాహంలా కొనసాగింది.

అనంతరం ప్రముఖ హాస్యనటుడు, సినీరచయిత కళాశాల పూర్వ విద్యార్థి శ్రీ ఎల్.బి. శ్రీరాం తమ సహజ ధోరణిలో ప్రసంగించి సభ్యుల్ని కడుపుబ్బ నవ్వించారు. తమ జ్ఞాపకాలను వివరిస్తూనే విజయం సాధించాలంటే ఎంత తపన పడాలో, ఎంత కృషి చెయ్యాలో యువతకి వివరించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల్ని, పూర్వ అధ్యాపకుల్ని జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం ప్రస్తుత విద్యార్థులు డా॥ అయోమయం అనే నాటికను ప్రదర్శించారు.

ప్రతి సమావేశం వేదస్వస్తితో,స్వాగత గీతంతో ప్రారంభం కావటం, సుదీర్ఘమైన ఉపన్యాసాలు లేకపోవటం, ప్రేక్షకులు క్రమశిక్షణతో మెలగటం – ముఖ్య విశేషాలు. పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వీరభద్రరావు సారథ్యంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సమైక్యతకృషితో, విద్యార్థినీ విద్యార్థుల తోడ్పాటుతో స్వర్ణోత్సవాలకు వివిధ రకాలుగా విరాళాలిచ్చిన వదాన్యుల చేయుతతో, పత్రికావిలేకర్ల సహకారంతో ఈ మూన్నాళ్ళ పండుగలు కళాశాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా ఒక మహత్తర సన్నివేశంగా జరిగాయనడం స్తవం కాదు– వాస్తవం !!

–డా. ద్వా.నా.శాస్త్రి



Scanned with OKEN Scanner

# INAUGURAL ADDRESS BY Prof. Y.C. SIMHADRI
## VICE - CHANCELLOR, ANDHRA UNIVERSITY
## ON THE EVE OF S.K.B.R.COLLEGE GOLDEN JUBILEE CELEBRATIONS
## ON 13th JUNE, 2002

గురుబ్రహ్మ గురుర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవేనమః

*I deem it a privilege to present inaugural address on the eve of the Golden Jubilee Celebrations of Sree Konaseema Bhanoji Ramars College, Amalapuram. I feel extraordinarily privileged to inaugurate the Golden Jubilee Celebrations of the College, from which I was graduated. It is indeed a rare occasion in the history of any College, where its old student, having occupied the position of a Vice-Chancellor of the same University to which the college is affiliated, inaugurates the Golden Jubilee Celebrations. It is really a great honour to me.*

*Sree Konaseema Bhanoji Ramars College was established in 1951 in Konaseema, Konaseema, the tail-end of East Godavari District. Till the inception of this College, the higher education was not within the reach of the youth of Konaseema because there was no College in this area. The People used to content with high school level education either because of lack of finances to get their educated by going over to Rajahmundry or Kakinada or because of lack of drive on the part of parents to send their wards outside. To be very frank with you all, I am afraid many people would not have been graduated, had this College not been established in 1951. So let us express sincere gratitude to the founders this College and all other contributors to its inception and growth. Had not the Zamindar of Peruru, late Sri J.V.B. Ramars, donated 1 lakh rupees in those days to the establishment of this College, many people would not have been graduated. Let us express our sincere gratitude to late Sri J.V.B. Ramars, Chief Donor of this College who made the dreams of Konaseema, a reality. Sri Nadimpalli Ramabhadra Raju, the founder President of the Governing Body along with his team of Governing Body Members have given a good shape to this College, for whom the people of Konaseema should be indebted.*

*Having started with Intermediate Courses in 1951, this Institution converted itself into a composite College in 1953, with the introduction of undergraduate courses like B.A., B.Sc., B.Com., in a phased manner. With an intial strength of around 200 students in those days, it has grown to gigantic heights with a total student strength of around 3,500 and with a teaching faculty of about 145 and Non-Teaching 107.*

*I came to know, alongwith traditional courses like B.A., B.Sc., and B.Com., the College has started restructured courses in Electronics, Computers and Management Studies also. I am extremely happy to know that the College has introuduced M.Sc. (Computer) besides BCA and MCA., B.Sc., (Bio-Technology) and B.Sc., (Microbiology) and contemplating to start a course in Petro-Chemicals too. I am sure this College will also introduce B.Ed. Course soon.*

*Konaseema is blessed with all natural resources, like fertile soil, plenty of water, good coconut groves, and dynamism in the people. The plenty of natural resources blended with Scientific and technical knowledge being imparted by this Institution through the introduction of the new courses will further improve the economy of Konaseema in the times*



Scanned with OKEN Scanner

to come. This institution should also develop Industry-Institution link - up to serve the community further.

By observing the performance of this College, it can be understood that the College has been making rapid strides of progress since its inception in 1951 and every year is a stepping stone of progress in the history of this College. The tempo of development is maintained all these years with a thrust on academic excellence blended with discipline. I am extremely happy to learn that this College has been maintaining the academic excellence coupled with discipline. During these five decades, it might have produced nearly one lack graduates who settled in various walks of life. It has produced a large number of people of eminence who settled in India and abroad. It shows that this College had made rich contribution to the people of Konaseema, for which the management, staff and students deserve all praise.

On the eve of the Golden Jubilee of this College, I congratulate the Management, Staff and Students of this College and request them to rededicate themselves in imparting quality education. The College authorities and staff should concentrate more on imparting Quality Education. Only through Quality Education we can achieve self-reliance and peaceful co-existence which is necessary in the present scenario at the national and global level. At the national level we should think of introducing Quality-Education through Man-Making and Character-Building Education besides imparting scientific and technical knowledge. Let us analyse the present Educational scenario in this context.

Our Country can be proud of its huge educational edifice with a large net work of educational institutions, serving as vehicles of knowledge and skills and constantly making their best efforts to develop the manpower required for the country.

Of course we can not deny the fact that literacy rate has substantially been increased; Graduates have become multiplied; a sizeable number of engineers, doctors, Scientists and managers are made. But we see in the youth Kaleidoscopic anomie (normlessness), discontentment, disrespect, disbelief, conflict, corruption, degradation of mind and morals everywhere. Is this that we have achieved through our education system ? Could we make the dreams of our sages like Sri Ramakrishna Paramahamsa, Swamy Vivekananda and architects of India, Mahatma Gandhi and Jawaharlal Nehru true in our Society.

In our race for improving our materialistic life through education, we have neglected the finer part of education, the study of mind and heart and the inner side of man. Unfortunately, our education today is subserving the limited purpose of preparing one to fit for a job; leaving the most important component of education i.e., teaching human values. Education in true sense, must have two facets just like a coin has two sides. On one side, education refers to worldly education in which the student is made to learn various faculties and skills and a lot of information useful for earning one's livelihood. On the other side, education refers to character-building with ethical and spiritual values which imparts tolerance, equanimity, sense control and universal brotherhood which directs man towards 'Right Thinking' and 'Right living'. Unfortunately our educational institutions have concentrated more on the former side of educating the materialistic life, leaving almost the other side ie., imparting the basic values of human life. To quote Mahatma Gandhiji, "unless the development of the mind and body goes hand in hand with a corresponding awakening of the soul, the former alone would prove to



Scanned with OKEN Scanner

be a poor, lopsided affair".

Realising the significance of the value orientation in the educational process, the Education Commission said "While a combination of ignorance with goodness may be futile, that of knowledge with lack of essential values may be dangerous".

Swamy Vivekanada, the Master of "Religion of Universality" while expressing his views on education said "Education is not the amount of information that is put into your brain and runs riot there; undigested all your life. We must have life-bilding. Man-making, character making, assimilation of ideas If you have assimilated fine ideas, made them your life and character, you have more education than any man who has got by heart a whole library". Swamy is of the view whatever little good has been learnt from books and teachings, it should be put in practice Swamy advocates practice rather than preachings in moulding the character and behaviour of the youth.

The Education Commission while analysing the educational process, has also stated "Education process is a search for knowledge of the self, of the meaning of life, of the realtionship of man to other human being and to the ultimate reality". This was accepted by the Government while formulating its educational policy in 1968 and reiterated the same in 1986. But to our dismay, very little has been done except incorporating the same in the document. Time has come for us to redefine the objectives and scope of our Education in the Vivekanananda way; the way in which more emphasis is given to the study of mind and soul; the finer facets of the man; the way by which the youth can achieve "Infinite energy, infinite zeal, infinite courage, infinite patience to achieve great things in this world". The educational system should cover the qualities of head and heart and an appreciation of basic human values in their application in day to day life leading to the overall personality development, The Programmes of value orientation of education should form an integral part of the curriculum.

The curriculum should also cover such courses on man-making and character - building besides imparting scientific and technical knowledge; so that youth can be directed on the right perspective.

The teachers, educators, students and the parents should come out with their ideas on the desirable educational system for the coming century so that we can evolve a right educational policy suited to our nation. The teachers have a very important role to play in formulating the educational policy and shaping the youth of this country. They are the architects of future India. Teaching is an auspicious the most noble and highly respected profession. A teacher with high quality of life and dedication can very well influence the minds of the students. I am happy to learn that this College has rich faculty and I advise the student community to make best use of the teachers and come out as the disciplined and the most useful citizens of the Society.

On the eve of the Golden Jubilee Celebrations of this College, I once again congratulate the President of the Governing Body Sri N. Ramabhadra Raju Garu, Sri J.V.G.R. Bhano, Secretary & Correspondent of the Governing Body and other members of the Governing Body, the teaching staff, Non Teaching staff and the past and the present students and request them to rededicate themselves to strengthen this educational institution and become partners in the sucess and glory of this College.

ఆనోభద్రాः క్రతవోయంతు విశ్వతः

"అన్ని వైపులనుండి మంగళవాక్యములు మనలను చేరుగాక"

"LET NOBLE THOUGHTS COME TO US FROM EVERY SIDE"

**- Rigveda**



Scanned with OKEN Scanner

# చదువేరా అన్నిటికీ మూలం ....!

## డా॥ అక్కినేని ప్రసంగం

నేను విద్యలకు సంబంధించిన సంస్థలు పిలిస్తే రాను అని చెప్పను. అనేక విషయాలు నేర్చుకోవచ్చు అనే ఉద్దేశంతో వెళ్తుంటాను. నన్ను విద్యాసంస్థలకు ముఖ్య అతిథిగా పిలుస్తుంటే – నేననుకొంటూ వుంటాను... అనేక మంది చదువుకొన్న వాళ్లమధ్య ఒక చదువుకోని వాడు కూడా వుంటే వెరైటీగా వుంటుందని పిలుస్తుంటారేమోనని ! నేనిక్కడికి రాకుండా వుంటే నామనస్సెంత బాధపడేదో ఈ శుభసందర్భాన్ని, సంతోషాన్ని చూసిన నాకర్థమవుతోంది.

చదువులు చాలా ముఖ్యమైనవి. చదువు లేకపోతే తొందరగా ముందుకు వెళ్లలేం. అలాంటి అనుభవాలు నాజీవితంలో ఎన్నో చూశాను. 1952లో ఒకసారి నేను రామకృష్ణ మిషన్ స్కూలుకి ఛీఫ్ గెస్ట్‌గా పిలిస్తే వెళ్లాను. నేను నా తెలుగు ప్రసంగాన్ని ఇంగ్లీషులోకి ట్రాన్స్‌లేట్ చేయించుకొని చక్కగా... యాక్టర్‌ని గనుక మాట్లాడేశాను. నన్ను తమిళంలో మాట్లాడమని ప్రేక్షకులు కోరారు. నేను తమిళంలో మాట్లాడితే వాళ్లు తప్పుపడతారు. తెలుగులో చెపితే వాళ్లకి అర్థం కాదు. నాకు వచ్చీరాని ఇంగ్లీషులో మాట్లాడుతుంటే వాళ్లంతా నవ్వుతున్నారు. వెంటనే బాత్‌రూంకి వెళ్లి ఏడ్చాను. నాకింత పాపులారిటీ ఎందుకొచ్చింది ? వచ్చినపుడు నాకున్న భావాల్ని వ్యక్త పరచలేకపోయాననే కాంప్లెక్స్ నాలో కల్గింది. అప్పుడు ఆంధ్రాయూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ వి.యస్. కృష్ణాగారు. ఆయనకు నా ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌ను చెప్పుకొన్నాను. నిన్ను సెనేటర్ని చేస్తాం, యూనివర్సిటీకి 25 వేలు విరాళ మివ్వమన్నారు. ఇచ్చాను. దానితో పాటు ఇండియాలో ముఖ్యమైన మరో 7 యూనివర్సిటీలకు కూడా విరాళం ఇచ్చాను.

చదువు మూలంగానే మనిషి మనిషిగా తయారవుతాడా అని ఆలోచించినపుడు చదువే అక్కరలేదు. రామాయణం లాంటి ఉత్తృష్టమై గ్రంథాన్ని రాసిన వాల్మీకి ఏం చదువుకొన్నాడు ? అనేకమైన గొప్ప గ్రంథాలు రాసిన కాళిదాసు ఏంచదువుకొన్నాడు ? కామరాజ్ నాడార్ కంటె గొప్పరాజకీయ నాయకుడెవరున్నారు ? ఆయనేం చదువుకొన్నాడు ? ఇలా మనం ఆలోచిస్తే చదువు అవసరం లేదు.

ప్రాపంచిక విషయాల అవగాహనకి, ప్రగతికి చదువు చాలా అవసరం. అందువల్లనే నేను గుడివాడ కళాశాలకు ప్రధానదాతగా వున్నాను. రామర్స్‌గారిలాగే నేనుకూడా ఆ కాలేజికి ఆరోజుల్లో లక్షరూపాయలు విరాళమిచ్చాను. రామర్స్‌గార్కి ఎంత డబ్బుండి లక్షరూపాయలు విరాళమిచ్చారోగాని లక్షకు 97.5 వేలు టాక్స్ వున్న ఆరోజుల్లో $9\frac{1}{2}$ సంవత్సరాల కష్టపడి సినిమాల్లో సంపాదించిన సొమ్మును ఆ కాలేజ్‌కి విరాళంగా యిచ్చాను. ఎంత డబ్బు యిచ్చానని కాదు. నా మనసుని ఎంత తృప్తి పరచుకొన్నాననేది ముఖ్యం.

నా పద్ధతి ఏమిటంటే తెలుసుకోవడం. 'దేవుడెక్కడున్నాడండీ వాడుంటే ఈ దేశం ఇలా వుంటుందా ?! అని ఎదుటి వాడిచేత అనేక విషయాలు చెప్పించి అవి తెలుసుకొంటాను. ఏమీ తెలియని వారికి తెలుసుకోవాలని ఎంతో వుంటుంది. నాకంతా తెలుసు అనుకోవడానికి కాస్త మూర్ఖత్వం చాలు. నాకేమీ తెలియదు అనుకోవడానికి కాస్త తెలివి కావాలి మనిషికి. ఆ తెలివి వుండబట్టే నటుణ్ణి అయ్యాను. ప్రాపంచిక విషయాలు తెలుసుకొన్నాను.

ఒక మనిషి ఎదగడానికి ఎంతో మంది తోడ్పాటు అవసరం. నేను దేవాలయాలకు వెళ్లిపూజలు చెయ్యను. నా కవసరం లేదు. ఎవరైతే నన్ను అభిమానిస్తారో ఆశీర్వదిస్తున్నారో వాళ్లంతా నా దేవుళ్లే. మన స్ఫూర్తిగా కృతజ్ఞతాభావంతో చెపుతున్నాను: ఇవాళ యిక్కడికి రావడానికి అది కూడా కారణం. నా పురోభివృద్ధికి మీరూ, మీ తల్లిదండ్రులూ మీ తాతలూ కూడా కారకులే. చదువుకొన్న వారిద్వారా వారిలో నన్ను నేను చూసుకొంటున్నాను. 'దసరాబుల్లోడు' షూటింగ్‌కి చాలా కాలం నేనిక్కడున్నాను.

నేను సినిమాల్లో చేరిన కాలంలో మమ్మల్ని పనికి రాని వాళ్లగా పంక్తి బాహ్యులుగా చూసేవారు. నేను చదువుకోలేదని సినిమాలో ఆడవేషాలేస్తానని మా మేనమావ పిల్లని కూడా ఇవ్వలేదు. నేను చాలా కష్టపడి పైకొచ్చాను. నేను మొదటిసారి హీరోగా వేసినపుడు 250 రూపాయలు యిచ్చి భోజనం పెట్టారు. 250 రూపాయలలో 200 రూపాయలు బ్యాంకులో వేసేవాణ్ణి. నా బడ్జెట్ 50 రూపాయలు మాత్రమే. అలా పైకొచ్చాను.

ఈ రోజు మీరంతా నన్ను మనిషిని చేశారు. నన్ను సన్మానించి నందుకు సంతోషం. సన్మానం బాధ్యతను మరింత పెంచుతూ వుంటుంది. సామాన్యుడు ఒక్క తప్పు చేస్తే ఎవరికీ తెలియదు. పదిమందిలో వున్నవారు తప్పు చేస్తే కోటి మంది చూస్తారు.



Scanned with OKEN Scanner

**'ప్రతిది సులభముగా సాధ్యపడదు లెమ్ము'**
**నరుడు నరుడౌట ఎంత దుష్కరము సుమ్ము**

అని ఏనాడో మీర్జాగాలిబ్ అన్నాడు. అంచేత మనుషులు మనుషులుగా తీర్చబడానికి సమాజం దోహదం చేస్తుంది. కొంత మంది నరరూపరాక్షసులుంటారు. పైకి తీయగా మాట్లాడతారు. కొంతమంది పైకి కఠినంగా కనిపిస్తారు. కాని మనసు వెన్నలా వుంటుంది. మనస్తత్వాన్ని పరిశీలించడం అంత తేలిక కాదు.

చదువు ముఖ్యమనుకొనే వాళ్లలో నేనొకణ్ణి. నేను చదువు లేకుండా అవస్థలు పడ్డవాణ్ణి కనుక - ఆ బాధేమిటో నాకు తెలుసు. 50 సం॥ చరిత్రలో ఈ కాలేజ్ అనేక మంది మేధావులను ఉత్పత్తి చేసి వుంటుంది. ఒక మామిడిచెట్టు ఎంత పూసిందని కాదు, ఎన్ని పిందెలు వేసిందని కాదు ఎన్ని పళ్లు యిచ్చిందని కాదు, ఆ పళ్లలో ఎన్ని రసవత్తరమైనవనేది ప్రధాన విషయమని నేను మనవి చేస్తున్నాను.

నేను 1957లో 60 సినిమాలు పూర్తి చేసిన సందర్భంగా ఒక పెద్ద పందుగ చేసుకొన్నాను. ఇప్పుడు నా కంటె అందరు హీరోలు ఎక్కువ సినిమాలు చేసి వుంటారు. అందుకు నేను బాధపడను. క్వాలిటీ ముఖ్యం. ఒక పనిచేసినా శుభ్రంగా చేయాలి. పది పనికిమాలిన పనుల వలన ప్రయోజనం ఏమిటి ? చదువు ఉద్యోగం కోసమా ? జ్ఞానం కోసమా ? నేను ఆఆ లు లో రాసుకొన్నాను -

**'జ్ఞాన సముపార్జన కోసం బిడ్డల్ని పాఠశాలకు పంపేవాడొకప్పుడు మానవుడు.**
**కట్నాల వ్యాపారం కోసం కళాశాలకు పంపిస్తున్నాడిప్పుడు**
**దీనికి విముక్తి ఎప్పుడు ? మన మనసు మారినప్పుడు**
**మనకు మరో ప్రపంచం వచ్చినపుడు !.**

**త్యాగ బుద్ధితో దేశానికి సేవ చేసే వారొకప్పుడు**
**బుద్ధినే త్యాగం చేసి దేశాన్ని దోచుకుతింటున్నారిప్పుడు**
**దీనికి విముక్తి ఎప్పుడు ?**
**మనకు మరో ప్రపంచం వచ్చినపుడు**

నేను కవిని కాను, దాదాపు 35 మంది కవులు తమ పాండిత్యాన్ని నానోటిద్వారా పలికించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ అంటాడు. గొడ్డలి గంధపు చెట్టుని నరికిన గొడ్డలికి కొంత సువాసన అంటుతుందట! అలాగే ఈ మాటలన్నీ నావి కావు. నేనేం చెప్పినా పరిశ్రమలో నేర్చుకొన్నవే. సినిమాల్లో చేరితే చెడిపోతారు, వ్యసన పరులవుతారు అంటారు. కాని దాన్ని రెండో వైపు నుంచి చూడాలి. దేవదాసు పాదాల దగ్గర చోటిమ్మన్న పార్వతిని కాదని పొరపాటు చేశాడు. అందువల్ల మనిషి అలాంటి పొరపాటు చేయకూడదని గ్రహించాలి. పార్వతిని మర్చిపోడానికి దేవదాసు తాగాడు కాని ఆమెను మర్చిపోలేక పోయాడు. అందువల్ల తాగుడు వల్ల మరుపు రాదని మనం అర్థం చేసుకోవాలి. అలాగే తప్పుచేస్తే ఎంత నిష్కాగరిష్ముడైనా పాతాళంలో పడతాడని విప్రనారాయణ పాత్ర హెచ్చరిస్తుంది. ధర్మదాత పాత్ర వలన పొగడ్తలు ఎంత అనర్థదాయకమో తెలుస్తుంది. ఈ పాత్రల అనుభవాలన్నీ పి.హెచ్.డీల వంటివే. నేను విశ్వవిద్యాలయాల్లో చదువు కోకపోయినా, ఈ అనంత విశ్వవిద్యాలయంలో అనేక పాత్రల్ని పోషించడం వల్ల పరిశ్రమ నాకు కొంత జ్ఞానాన్ని ప్రసాదించింది. నేను చనిపోయిన తర్వాత మళ్లీ జన్మంటూవుంటే సినిమానటుడిగానే పుట్టాలని నన్ను మీరు ఆశీర్వదించండి.

అతి సర్వత్రా వర్జయేత్. ఏది ఎక్కువ తిన్నా విషమైనట్టే సినిమాల వల్ల చెడు వుండవచ్చు. కాళిదాసు అంటాడు ఓచోట

**పురాణమిత్యేవనసాధు సర్వం**
**నచాపికావ్యం నవమిత్యవద్యం**

పాతదైనందువల్ల ప్రతిది మంచిది కాదు. ఒక కావ్యం కొత్తదైన మాత్రాన దాన్నిత్యజించ కూడదు. పాతదనంలోని మంచితనాన్ని కొత్త దనంలోని అభ్యుదయాన్ని జోడి స్తేనే ప్రపంచం ముందుకు వెళ్లేది. నేనా పాత్రలను నటించి ఆశ్లోకాల అర్థాలు తెలుసుకోవడం వల్లనే మీ ముందు ఇన్ని చెప్పగలుగుతున్నాను.

రామర్సుగారు ఈ రోజు మన మధ్య లేకపోయినా ఆయన విరాళ మిచ్చిన కాలేజి 50 సంవత్సరాల పండుగ జరుపుకుంటుంటే అంతా ఆనంది స్తుంటుంటే ఆ ఆత్మ ఎంత తృప్తి పడుతుందో! ఆయనకు నివాళులర్పి స్తున్నాను.

ఒక కాలేజ్ వృద్ధిలోకి రావాలంటే పరిపాలన బావుండాలి. అధ్యాపకులు బావుండాలి. విద్యార్థులు బావుండాలి.

**'నీరముతప్తలోహమున నిల్చియానామకమై నశించు ఆ నీరమె..'**
అన్నట్టుగా నీటి బిందువు ముత్యపు చిప్పలో పడితేనే ముత్యమవుతుంది. విద్యార్థులు ముత్యాల్లాంటివారు. అధ్యాపకులు ముత్యపు చిప్పల్లాంటివారు. ఈ కాలేజీలో చదివి ఇంత మంది వృద్ధిలోకి వచ్చారంటే ఆ ఘనత అధ్యాపక వర్గానికి చెందుతుంది. అందుకు ఈ కళాశాలను అభినందిస్తున్నాను.

(డా॥ అక్కినేని నాగేశ్వరరావు గారి ప్రసంగానికి డా. పి.ఎస్.రెడ్డి, శ్రీ డి.వి. సుబ్రహ్మణ్య శర్మ - యిచ్చిన అక్షరరూపం)



Scanned with OKEN Scanner

# 'మీడియాలోని మంచిని మాత్రమే గ్రహించండి'

- శ్రీ గొల్లభూడి మారుతీరావు

నేను అదృష్టవశాత్తు అన్ని మీడియాల్లోను పనిచేశాను. నేను న్యూస్ పేపర్‌కి రాశా, కథ రాశా. నాటిక రాశా స్టేజిమీద ఏక్ట్ చేశా, సినిమాకి రాశా, టి.విలో ఏక్ట్ చేశా. సినిమాలో ఏక్ట్ చేశా రేడియోలో ఏక్ట్ చేశా. ఇవన్నీ చూసినప్పుడు ఒక 40-45 ఏళ్ళయిన తర్వాత ఈ మీడియా గురించి ఈ మీడియా ఇప్పుడు చేస్తున్న పని గురించి ఆలోచిస్తే భయం వెయ్యడం తప్పిస్తే నాలాంటి వాళ్ళకి అబ్బ ! ఎంత అభివృద్ధి సాధించామని అనిపించడం లేదు. అది కుర్రాళ్ళతో చెబుదామనుకుంటున్నాను. ఒక ఏభై ఏళ్ళపాటు దక్షతతో నిలదొక్కుకున్న ఒక సంస్థలో విద్యార్హతలు సంపాదించుకుంటున్న విద్యార్థులకు ఇవాళ వాళ్ళు కూడా ఊహించనంతగా వాళ్ళను కూడా ముంచి వేస్తున్న ఒక మీడియా ఉప్పెన ఎన్ని ఛాలెంజెస్ ఇస్తోందో ఎన్ని ప్రివిలైజేస్ ఇస్తోందో చెప్పాలనుకుంటున్నా. నా జేబులో ఒక సెల్ ఫోన్ ఉంది. అమలాపురం ఎంటర్ అవుతూనే నడుస్తున్న కారులోంచి లండన్‌లోని సఫెక్స్‌లో ఉన్న నా కొడుకుతో, అప్పుడే లేచిన నా కొడుకుతో, మాట్లాడాను, This is the Power of Communication. 1965లో నేను ఆలిండియా రేడియోలో పనిచేస్తున్నపుడు AIR లో పనిచేస్తున్ననాకే జవహర్‌లాల్ నెహ్రూ చనిపోయారన్న విషయం నాలుగు గంటల తర్వాత తెలిసింది. ఈ దేశంలో చాలామందికి ఆ విషయం బి.బి.సి. వినడం ద్వారా తెలిసింది. ఆ రోజున జవహర్ లాల్‌నెహ్రూ చనిపోయిన సమయానికి ఎ.ఐ.ఆర్.లో ఏ ప్రసారం గాలిలోకి ఎగరకపోగా ఒక్క వివిధ భారతి మాత్రమే ప్రసారం అవుతోంది. It was entertaining a selective audience. ఆ కార్యక్రమాన్ని ఆపి మన ప్రియతమ ప్రధాని జవహర్‌లాల్ చనిపోయారని చెప్పారు. జవహర్‌లాల్ నెహ్రూ చనిపోవడం అనేది ప్రోగ్రామ్‌లో భాగం అని చాలామంది అనుకున్నా రేమో గాని మాకు తెలియలేదు. That was the limtation of the media. కాని డల్లాస్‌లో జాన్ ఎఫ్ కెన్‌డీని చంపుతూ ఉంటే పేలుతున్న బుల్లెట్ కూడా ఏ డైరెక్షన్‌లో వెళుతోందో ప్రపంచం అంతా చూసింది. '0 God' అని క్రింద పడ్డం గుర్తుంది. ఆయన్ను జాక్విలిన్ కెనెడీ పట్టుకోవడం గుర్తుంది. ఆకారు పక్కనున్న గుట్టను గుద్దుకోవడం గుర్తుంది. ఇదంతా ఎందుకు చెప్పగలుగుతున్నానంటే ఆయన్ను ఎక్కడైతే షూట్ చేశారో ఆ డల్లాస్‌కు వెళ్ళి ఆ Footage ని చూశాను కనుక. ఆ Footage ని ప్రపంచం అంతా చూస్తోంది. ఎందుకంటే ఆ మీడియా అంత పవర్‌ఫుల్‌గా ఆయన్ను చూపింది కనుక.

మోనికాలెవ్నెస్కీ మీరంతా చదివే ఉంటారు. నేనూరాశాను బిల్ క్లింటన్ ఈ ప్రపంచం అంతా తెలుసుకోగల మహానుభావుడయితే; ఈ ప్రపంచం అంతా సిగ్గు పడాల్సిన దౌర్భాగ్యపు పనిచేస్తే ఇలాంటి దౌర్భాగ్యపు పని చెయ్యడం తన అదృష్టంగా భావించిన వ్యక్తి ఒకరున్నారు. ఆమె పేరు మోనికాలెవ్నెస్కీ. ఆమెకి బిల్ క్లింటన్ కన్నా ఎక్కువ పాపులారిటీవచ్చి ఆవిడ సగం బట్టల్ని సగం అండర్‌వేర్‌ని వేసుకోవడం వల్ల ఒక Paris Show తో ఆవిడికి 1.5 మిలియన్ డాలర్‌లు వచ్చింది. She was popular because of her scandal. Sane Pepole గా ఆలోచిస్తే, given a chance, I am sure, a few people would like to be that lucky to get half the money. It is the Power of the media. రామాలయంలో రాముల వారంత మహానుభావులం దాకపోతే ఒక రావణాసురుడు ఆయన ముందు నిలబడలేకపోతే, it is very easy to glamourise the God man and he can always dominate Rama with the result a great theme will be dead. This is the Power of the media.

ఒక మీడియా ఒక Wrong కి emphasis ఇచ్చిన కారణంగా Complete Text మారిపోయే ప్రమాదం ఉంది. It is only possible for media. ఒక అమ్మాయి అమెరికాలో చదువుతోందిట. వాళ్ళ తాతగారు ఇండియాలో చచ్చిపోయాడు. ఈ విషయం ఆ అమ్మాయికి చెప్పారుట your grand Pa is dead.

"Is it ? Who killed him ? who shot him ?" అని అడిగిందట. A girl who is going to school is exposed to a curriculum for 5 hrs but she is exposed to T.V. for more then 7-8 hrs. For her death means through violence. Death means somebody terminates a man's life. ఇవాళ ఇక్కడ ఎగ్జిబిషన్‌లోనే శ్యాం మోహన్‌గారు వేసిన కార్టూన్ చూశాను. చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంది. Text book is away from the child while the child is animist in a cell. we have been thrown away. నేను ఒకసారి డిపార్ట్‌మెంటల్ స్టోర్‌కి వెళితే, నేను మా ఆవిడ చూస్తుంటే, మా ఆవిడ చేతిలో ఉన్న మామనుమరాలు వీడియోకాన్ వాషింగ్ మెషిన్ అంది. నాకు నిజంగా తెలియదు, అదేమిటో అని మా ఆవిడవైపు ఆశ్చర్యంగా చూస్తే ఆవిడ వాషింగ్ మెషీన్‌ను చూపించింది, A 3 Year Old girl could identify the washing machine, a videocon Washing machine and the girl could operate the washing machine. కోదార్డ్ అనే ఆయన సినిమా అనే మీడియాలో 24 Frames per second move అవుతాయన్నాడు. ఒక truth ని సినిమా 24 ఫ్రేముల్లో చెబుతుంది అన్నాడాయన. మహాత్మాగాంధీ ఆయన జీవితంలో ఒక హరిశ్చంద్రుణ్ణి చూశాడు. He was inspired. Another man very near to yourplace, was inspired by a cinema called pothana



Scanned with OKEN Scanner

అయనే బాలయోగి అయ్యాడు. ఇంకొక వ్యక్తి ఆరు మర్డర్‌లు మాత్రమే చేశాడు. ఇంకా జైలులో ఉన్నాడు It is very easy this can happen and that also can happen.

పెద్దవాళ్ళ జనరేషన్‌లో ఉన్న రోల్ మోడల్స్ అన్నీ destroy అయిపోయిన జనరేషన్‌లో ఈ నాటి కుర్రకారు ఉన్నారు. ఒక గొప్ప రచయిత ఎలా ఉండాలి అని అడిగితే అక్కడ నా మిత్రుడు విశ్వనాధ సత్యనారాయణగారి ముఖం కేసి చూపించవచ్చు. ఇవాళ denomination సాహిత్యాన్ని చూపిస్తూ ఇరవై పేపర్లలో 16 కాలమ్స్ రాస్తున్న ఒక రచయిత పాపులర్ రచయితో గొప్ప రచయితో తేల్చుకోలేని అవ్యవస్థలో రచయిత పడుతున్నాడు. Brute force ఫలితంగా బాలెట్ బాక్స్ ఎత్తుకు పోయిన కారణంగా 16 సార్లు మొదటి పేజీలో కన్పించిన ఒక third rate man మనకు leader అయి కూర్చున్న కారణంగా అతని గొంతుక వింటూ వింటూ పేపర్లలో చూస్తున్నాం. ఒకాయన అరణియార్ దగ్గర ఎక్కడో ఒక రైలు ప్రమాదం జరిగితే ఆయనకు ఢిల్లీలో ఆఫీస్‌కి వచ్చిన తర్వాత తెల్సిందట. తెలిస్తే ఆయన ఒక తెల్లకాగితం ఇవ్వమని అడిగాడట. తెల్ల కాగితం పుచ్చుకుని రైల్వేమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన పేరు లాల్ బహదూర్ శాస్త్రి. ఆయన రిజైన్ చేసి తలుపు తీసుకుని బయటకు వస్తుంటే బంటు నమస్కారం పెట్టి కారు పంపించనా సర్ అన్నాడు. నేను వచ్చినప్పుడు యూనియన్ కేబినెట్ మంత్రిని నేనిప్పుడు లాల్‌బహదూర్ శాస్త్రిగా బయటకి వెళ్తున్నా అని రోడ్డెక్కి బస్‌లో వెళ్ళిపోయాడు. He was prime Minister for a very short time, (ప్రేక్షకుల చప్పట్లు) ఈ చప్పట్లు ఇంత మనస్ఫూర్తిగా కొట్టాలనిపించే నాయకత్వం కూడా మిగలని తరంలో మీరున్నారు. It is easy to focus a goonda, Prime Minister ని చంపిన వ్యక్తి పి.ఎమ్.ని చంపడం నా హక్కని మాట్లాడితే పి.ఎమ్. ఆఫీస్‌లోనే చచ్చిపోయిన ఓవ్యక్తి కన్నీళ్ళని మాత్రమే వాడుకుని ఆ అమ్మాయిని పార్లమెంటుకు పంపించిన దేశం మనది. ఎందుకు చచ్చిపోవాలో కూడా తెలియకుండా 18 మంది తనచుట్టూ మారణహోమం జరిగితే ఒక సంవత్సరం పాటు కొన్ని వందల మందిని చంపిన దౌర్భాగ్యపు హంతకుడు అలా బ్రతికే హక్కుందని ఒక పార్టీ పెట్టాలనుకున్న దేశం మనది. I am talking about Sivarasan. You don't know that in a place in Tamil Nadu some people took out a procession when Sivarasan was killed. It is a pity. Now it is very easy for media to melodramatise a death gtorgetting how much havoc that man has created to the society.

సినిమాలు కూడా మీరే చెప్పాలి. నేను నా జీవితంలో చాలా వెధవ వేషాలు వేశాను, నేను వేసిన వెధవ వేషాల వల్ల నా సినిమాలు బాగా పోతున్నప్పుడల్లా ఆ మేరకు ఎంతో కొంత నేను ఈ సమాజాన్ని పొల్యూట్ చేస్తున్నానేమోనని బాధపడుతూనే తీశాను. అనేక సందర్భాలలో ఒక రేడియో మీడియాలో ఉన్న కారణానికి ఒక స్టేజ్ మీద ఉన్న కారణానికి ఇంకా చాలా కారణాలకి నేను చాలా సులువుగా చాలామంది ముందు నటులకన్నా బాగా నటించాను. నన్ను ఎవరో అడిగారు. ఎందుకయ్యా సినామాలో బాగా చెయ్యగలు గుతున్నావని. ఒక sensory organ తో మాత్రమే వినగలిగిన నాటికను 20 సంవత్సరాలు ప్రసారం చేసిన రేడియో మీడియంలో ఉన్న నేను నాకొక ముఖాన్ని ఒక అందమైన కెమెరాని ఒక బ్యాక్ డ్రాప్‌ని ఒక ఫోకస్‌ని పైడిపాలగారు చెప్పినట్లు ఒక బెల్లంముక్కని ఇన్ని ఇస్తే now I have gained much more dimensions. I was reaching to all these. నాకు మాయాబజార్, మిస్సమ్మ మాస్టర్ పీసెస్‌లా కనిపించి నా కన్నా కొంచెం ముందున్న మీలాంటి వాళ్ళకి సంసారం ఒక చదరంగం, మనిషికోచరిత్ర బాగుంటున్నాయి. నాకు ఇప్పుడు ఇప్పుడొస్తున్న కధలన్నీ బాగోలేవే అని అనాలపిస్తోంది. It is very easy for me to say. It is not right. మీ కొడుకు మీలానే నడవడం లేదు. మీ అంత పొడుగ్గా లేడు. బుజాల మీద నిలబడి నడుస్తున్నాడు. ఒకాయన్ని నేను అడిగాను, ఏమండీ మీ కొడుకు చాలా గొప్పవాడు కదా అని. నేను ఆస్తి సంపాదించిన తర్వాతే మిగతా ఆస్తి వాడు సంపాదించాడు. వాడు నా భుజాలమీద నిలబడి ఉన్నాడు. He is taller than you. He gains length or tallness of you different. O.K. అతన్ని చూసే దృష్టి అతన్ని చూసే ఆనందం అంతవరకు మనం ఒప్పుకుంటాం. I am not criticising the pictures. ఇక్కడ ప్రెస్‌వాళ్ళు చాలా మంది ఉన్నారు. మారుతీరావుగారు దగుల్బాజీ సినిమా రంగం తగలబడి పోతోంది అన్నారు. అని రాస్తారేమోనని మళ్ళీ మళ్ళీ చెబుతున్నానీ పాయింట్. I am not questioning the Picures to day. It may be an entertainer. నేను మీడియా గురించి జనరల్‌గా మాట్లాడుతున్నాను. ఒక్క పిక్చర్స్ గురించే మాట్లాడ్డం లేదు. నిన్నటి సినిమాలో విశ్వజనీనంగా నిలబడే ఒక అందమైన విషయాన్ని పదేపదే రుబ్బడం ద్వారా Monotomy వచ్చిందేమోగాని ఇవాళ మీడియాలో పదేపదే ఎంటర్‌టెయిన్ చెయ్యాలని ఆబ మాత్రమే కన్పిస్తున్న కారణంగా ఎంటర్‌టెయిన్ కాబడుతున్న కుర్రవాళ్ళు చాలా మంది ఉండొచ్చు. ఎంటర్‌టెయిన్ చేస్తున్న ఒకటి రెండు సినిమాలు ఉండొచ్చు తప్పకుండా ఇక్కడ కూర్చున్న వీరందరికీ something is going wrong in this picture అని అనిపిస్తుంది. Don't forget onething. The Cinema is afterall an entertainment. It is not a class room. Any media unless it is a talk, any media unless its is an interview anything that happens in a media unless it isa news item must to an extent, provide entertainment మీకు జ్ఞాపకం ఉంటే శంకరాభరణం అనే ఒక గొప్పసినిమాకి నేషనల్ అవార్డు ఇస్తూ అది అద్భుతమైన చిత్రం అని పేర్కొనలేదు. If you remember they have called it a cinema with wholesome entertainment. అద్భుతమైన సంప్రదాయాన్ని అద్భుతమైన కల్చర్‌ని మంచి సంగీతాన్ని



Scanned with OKEN Scanner

మంచి కథని చెప్పగలిగిన శంకరాభరణం ఒక ఎంటర్‌టైన్‌మెంట్. సమాజంలో అవినీతిని చెప్పగలిగిన ఒక కథ 'ప్రతి ఘటన' లాంటిది ఒక ఎంటర్‌టైన్‌మెంట్. రెండున్నర గంటలు కళ్ళనీళ్ళు పెట్టుకుని ఏడుస్తూ మళ్ళీ మళ్ళీ చూడాలని ఎప్పుడు వేసినా చూడాలనిపించే హరిశ్చంద్ర నాటకం అత్యంత కరుణాత్మకంగా ఉన్నా అవకాశం దొరికినప్పుడు నీకళ్ళని ఆర్ద్రం చెయ్యగలిగిన కారణంగా, అది ఎంటర్‌టైన్‌మెంట్ గా పర్యవసించినప్పుడే అది కళ అవుతుంది. The art becomes eternal only when it makes you happy. If somebody is trying to make you happy he is trying to sell happiness it can never be there. It makes you suspect నువ్వు అతన్ని అనుమానించడానికి ప్రయత్నిస్తావ్ This is exactly what is happening .

ఇవాళ మీడియం నేను ఇందాకా చెప్పినట్లుగా general medium గా కుర్రాళ్ళకి చెప్పడానికొస్తే ఒక చిన్న అన్యాయం కుర్రాళ్ళకి జరుగుతోంది. పదేళ్ళు రాసిన తర్వాత నా మొదటి కథను పట్టుకుని ఒక విశ్వనాధ సత్యనారాయణగారికో చాగంటి సోమయాజులు గారిదగ్గరకో ఇంకెవరి దగ్గరికో వెళ్ళగలిగే ధైర్యం వచ్చింది. వస్తే ఓ రోజు రోడ్డు మీద చాగంటి సోమయాజులు గారు నిలబడి ఉన్నప్పుడు 'ఏమండీ నన్నెవరూ గుర్తించలేదు' అంటే 'ఓరి వెధవా నువ్వేమిరాశావని నిన్ను గుర్తించాలి. అన్నారాయన (చుట్ట ఇలా పట్టుకుని) నాకిప్పుడు అరవై ఏళ్ళు దాటాయి. నేనెప్పుడూ అలా నా జీవితంలో అనలేదు. ఎందుకంటే పెద్దవాళ్ళు తిడతారేమోనని. ఇవాళ మొదటి వాక్యం రాస్తే, మొదటి వాక్యం బాగులేదని చెప్పేలోపల పబ్లిష్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్న ఆరు పేపర్‌లు ఉన్నాయి. మా కుర్రాడు బాగా ఏదో చేస్తున్నాడంటే Child Prodigy అని వాణ్ణి వెనకేసుకురావడానికి 16 ఛానెల్స్ ఉన్నాయి. అవార్డ్స్ ఇవ్వడానికి 15 సంస్థలున్నాయి. ఆ కుర్రాడు చూస్తూ ఎనిమిదేళ్ళప్పుడు ఏమైతే వచ్చిందో దాన్నుంచెప్పుడూ బయటికిరాడు. వాడక్కడినుంచి బాగుపడడు. భమిడిపాటి కామేశ్వరరావుగారి దగ్గరకెళ్ళి ఆయన కొడుకు రాధాకృష్ణ "నాన్నా ఈ నాటక పరిషత్‌లోనా నాటకానికి ఉత్తమ రచన ఇచ్చార" ని అన్నాడట ఆయన ఒక్కసారి కొడుకు మొహం చూసి మిగతా నాటకాలు అంత దరిద్రంగా ఉన్నాయన్న మాట అన్నారట ఎంత గొప్ప జడ్జిమెంట్ అని ఆ సంస్థవారిని ఆయన కావలించుకోలా Now it is exactly what I am trying to tell the youngsters. It is very easy for a goonda to become popular. It is very easy for a media man to tell tales to become popular. It is inefficiency to become popular. వేదిక మీద చెబుతున్నాను. మళ్ళీ డిటైల్స్ చెప్పలేను ఒక వ్యక్తి యూనివర్సిటీలో గొడవలు జరిగితే పారిపోలేకపోయాడు. అతని కాలు కుంటి కాలు కారణంగా అతన్ని పదిమంది తొక్కుతూ పారిపోయారు. అతను పారిపోలేని కారణంగా పారిపోలేక నిలబడ్డ కారణంగా అతను యూనివర్సిటీకి లీడర్ అయ్యాడు. ఈ వేళ ఢిల్లీలో ఉన్నాడాయన నాయకుడిగా.

It is very easy thanks to you Channels. Thanks to you . They want to sell their pages. They want to focus everythings that is interesting there is yellow journelism. There is an anxiety to project youngmen. అతనిలోని ప్రతిభకి, ప్రతిభ. అద్భుతమైన స్థాయికిరావడానికి వ్యవధిని మీడియా ఇవ్వడంలేదు. ఈ అన్యాయం చాలా సులువుగా పాపులారిటీ సంపాదించుకోగలిగిన కుర్రాడికీ తెలియడం లేదు. చాలా సులువుగా పదిమందిలో పెరిగిన గూండాకి తెలియడంలేదు. గూండాకి తెలియదు-వాడు కుసంస్కారికనుక. వాడు తప్పకుండా రాజకీయ నాయకుడో ఇంకేదో అవుతాడు. మనఖర్మ ! చదువుకున్న వాడు "నాయనా నువ్వింకా చదువుకోవాలిరా నువ్వేం చేస్తున్నావ్ నాలుగు పేపర్లు నిన్ను గురించి రాయడం అనేది నువ్వింకా బాగా రాయడానికి స్ఫూర్తి మాత్రమే కావాలిగాని నువ్వు బాగా రాస్తున్నావని చెప్పడానికి కాదురా." అని చాలా తక్కువ మంది చెప్పగలుగుతారు. Now the leadership in this country is destroyed. The greatest ideals are not there నేను 18 నాటకాలు రాసిం తర్వాత అన్నీ చింపేసి 19వ నాటిక రాస్తే నాకు interuniversity best script award ఇచ్చారు. దానికి విరుద్ధంగా ఇప్పుడెవరైనా ఓ పుస్తకం రాస్తే దానికి ఆరు అవార్డులు వీలైతే పుస్తకానికి మన సి.ఎమ్.గారికి చేత ఆవిష్కరణ, 16 సమీక్షలు... ఇలా వుంది. The fellow will never look back. It is a bon fire. He will carry with him the mediocrity into focus. Before the society could identify that this man is dangerous he will become a celebrity. ఒక విశ్వనాధ సత్యనారాయణ తయారవడానికి, ఒక ఎమ్.ఎఫ్. హుస్సేన్ తయారు కావడానికి ఒక బాలమురళీకృష్ణ తయారుకావడానికి ఒక వావిలాల గోపాలకృష్ణయ్య తయారుకావడానికి ఎక్కడ మనకు వ్యవధి ఉంది ? you see in the streets somebody will become a man in the focus. 50 సంవత్సరాలు దక్షతతో ఒక విద్యా సంస్థను నడుపుతున్న వ్యక్తుల్ని ఎక్కడ నిలబెడతారు ? ఎక్కడో జరిగిన ఒక యాక్సిడెంట్‌లో తను బాధ్యతను తీసుకుని రోడ్డుకు అడ్డంగానడిచి వెళ్ళిన ఒక గొప్పత్యాగ పురుషుణ్ణి ఎక్కడ నిలబెడతారు. Where do you keep Lalooprasad in this pine ? This man talks about nationality and sacrifice and knowing fully well that he ate grass. Thank god ! I am not a politician. I write about these things. how do you expect a cop to be generous ? నేను చాలా మంది ప్రెస్‌వాళ్ళకు కూడా చెబుతుంటాను. It is very easy to Project him. మా కాలంలో ఎటుపక్క తలతిప్పినా ఒక గొప్ప రచయితో ఒక గొప్ప కళాకారుడో ఒక గొప్పనటుడో కన్పిస్తే,ఈ వేళ జనరేషన్‌లో తన discretions తో తన ఔచిత్యంతో తన చుట్టూ ఉన్న ప్రపంచంలో ఈ నెగటివ్ aspects అన్నింటిని



Scanned with OKEN Scanner

filter చేసుకుని తన ఆదర్శాలను select చేసుకోవాల్సిన అవసరం ఉంది. This is the challenge of the day. ఒక గొప్ప పనిచేస్తున్న వ్యక్తి యు.పి.లో ఉంటే నాకు తెలిస్తే అది గొప్పతనం. ఒక దరిద్రపుపని చేస్తున్న వ్యక్తి అక్కడనాయకుడైతే అది కుర్రవాడికి చెప్పలేకపోతే అది మన దౌర్భాగ్యం. It is easy to become a leader. మా అబ్బాయి అస్సాం వెళ్ళి కోహిమా నుంచి ట్రైన్‌లో తిరిగి వస్తుంటే మా వాడి ఒంటి మీదున్న ప్రతి విలువైన వస్తువుని లాక్కుంటే తన షూలో 100 రూ॥లు దాచుకున్నాట్ట. అది అదృష్టంగా భావించి కలకత్తా చేరాడు. అలా దోచుకున్న ఒక స్టూడెంట్ యూనియన్ లీడర్ అక్కడ ఒక పార్టీ పెట్టి సి.ఎమ్. అయ్యాడు It is a fact. Mydear friends, the media is a great thing. It narrates truth 24 times per second. కొరార్ట్ చెప్పాడు. He is alive in paris today. Narrates a lie also 24 times per second narrates a lie and degrade a lie 24 times per second. గొల్లపూడి మారుతీరావుకూడా ఉన్నాడీ విషయంలో I can easily decry a bad character. I can glamourise a bad Character. It is easy. ఈ నేపథ్యంలో మీరు అడక్కుండానే మీ drawing room లోకి gate crash అయిపచ్చిన ఈ మీడియా ప్రతి రోజు చూస్తున్న నేపథ్యంలో It is your bounden duty to filter what is right and what is not and you should organise your media and choose is best what otherwise the media is going to growup end and up thinking a manica levinsky as your leader. Beware. నమస్కారం

(ది. 14-6-2002 సాయంత్రం స్వర్ణోత్సవ సభలో శ్రీ గొల్లపూడి మారుతీరావు ప్రసంగానికి
శ్రీ ఇ.ఆర్. సుబ్రహ్మణ్యం అక్షరీకరణం)

## 'స్వర్ణోత్సవ గీతం'

ఓమ్ తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయత్

స్వాగతం .... స్వాగతం .... స్వాగతం !!!

స్వర్ణారుణ కిరణ వరణ భవ్యమకుటభామతీ !
సర్వకళాపూర్ణ హృదయ స్వర్ణోత్సవ భారతీ !
స్వాగతం స్వాగతం - సుమశీతల చందనం
స్వాగతం స్వాగతం - శత సహస్రవందనం
రస గంగా గెతఖాతరంగ శీకరార్చితా
రసహృదయాంతరంగ లాస్యరాజహంసికా
స్వాగతం...

రామర్కుత్యాగ జనిత రమ్యతపోవాటికా
రామభద్రరక్షిత విజ్ఞాన విమల పేటికా
అజరామర చరితా ! గురుశిష్యలోక సేవితా !
అమలాపుర కీర్తిసుధా పులకితగాత్రా !
చందనం ... వందనం
స్వాంతసుమసమర్పణం

వశమానయ ! వసుమానయ
విశ్వశాంతి కారిణీ !
అసతోమా సద్గమయ
అమృత వర్షిణీ !
శతసహస్రవందనం... స్వాంతసుమసమర్పణం
ఓమ్ హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితంముఖం
తత్త్వం పూషన్నపావృణు సత్యధర్మాయదృష్టయే ...
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

- మార్గశీర్ష



Scanned with OKEN Scanner

# మన మస్తిష్కాలకు పదును పెడదాం !

– డా॥ జయప్రకాష్ నారాయణ్

నేను మూడు కారణాలుగా ఇక్కడికొచ్చాను. మొట్టమొదటిది. నాకు మొహమాటం చాలా జాస్తి. పదహారేళ్ళకు పైగా ప్రభుత్వంలో పనిచేసినా ఈ దేశంలో ప్రభుత్వంలో పని చేయడమంటే 'కాదు, లేదు' అని చెప్పడమే ఆనవాయితీగా ఉన్నా నాకు కాదని చెప్పడం రాలేదు, అలవాటు కాలేదు !

రెండోది, కేవలం ఈ జిల్లాలో పని చేయడమే కాకుండా, ఆ అనుబంధమే కాకుండా, కోనసీమ ప్రాంతం మన రాష్ట్ర సంస్కృతికీ తెలుగుబాషకీ, సంస్కృతానికీ, ఒక రకంగా మనదేశంలో అత్యున్నత సంప్రదాయాలకీ నాగరికతకీ ప్రతీక ! అటు సాంస్కృతికంగా, ఇటు సామాజికంగా, ఆర్థికంగా ప్రధానంగా వ్యవసాయరంగంలో దేశంలో అందరూ గర్వించే విజయాల్ని సాధించిన ప్రాంతం. ఏదో ఒక రూపంలో అందునా ఇక్కడి ప్రధానమైన విద్యా సంస్థ యాభయ్యేళ్ళ సంబరాలు జరుపుకుంటున్న సందర్భంలో పాల్గొనడం ఒక బాధ్యతగా భావించి వచ్చాను.

అన్నిటికీ మించి మూడో కారణం ; ఈ దేశ జనాభాలో 71 శాతం 34 ఏళ్ళ వయస్సు లోపల ఉన్నది. ఈ దేశం బాగుపడాలీ అంటే, ఈ జాతి పునరుజ్జీవనం సాధ్యం కావాలీ అంటే, వచ్చేతరమైనా మేం భారతీయులమని గర్వించేలా చెప్పుకోవాలంటే, పూజ్యులు రామభద్రరాజుగారు ఎంతో ఆవేదనతో చెప్పినట్లుగా ; ఈ దేశం కుల, మత భాషా విభేదాల్ని విస్మరించి సమైక్యంగా నిలబడాలీ అంటే, ఈ యువత మనసుల్లోకి కొన్ని పదునైన భావాలు నాటుకోవాలి. నిరాశగా, నిస్తేజంగా, నిస్త్రాణంగా, కూలబడుతున్నటువంటి ఈ జాతికి భవిష్యత్ పట్ల మమకారం కావాలి. ఈ దేశ సమస్యలకి పరిష్కారం ఉందన్న విశ్వాసం కావాలి. దాని కోసం దృఢ చిత్తంతో పోరాడేటువంటి పటిమ కావాలి. అంచేత దేశాన్ని ఏమాత్రం ప్రేమించేవాళ్ళయినా, యువత సంప్రదింపుల కోసం సమయాన్ని కేటాయించకపోయినట్లయితే అది జాతికి అరిష్టం అవుతుంది. అందుచేత ఇవి సాకుగా తీసుకుని కొన్ని మాటలు నిర్ద్వందంగా .... నిష్కర్షగా.. చెప్పాలి. వేదిక మీద ఎవరున్నారు ? ఎంత మంది పెద్దలున్నారు, ఇవన్నీ మనకన వసరం ! నిజాన్ని నిర్భయంగా చెప్పడం అవసరం అని లోక్‌సత్తా నమ్ముతోంది. అన్నెప్పి నేను చెపుతున్నాను.

అంచేత మొదటగా ఈ చక్కటి సందర్భంలో, యాభయ్యేళ్ళు ఓ సంస్థకి ఈ దేశంలో నిండడం అనేది అపురూపమైన విషయం. విజయ వంతంగా నడవడం అనేది మరింత అపురూపమైన విషయం ! ఎంచేత నంటే తెలుగువాళ్ళకి ఓ అపప్రధ ఉన్నది. 'ఆంధ్రులు ఆరంభ శూరులు' అని ! ఎన్ని సంస్థలు పుబ్బలో పుట్టి మఖలో మాడిపోతున్నాయి! తెలుగునాట ఒక వేళ సంస్థ కొంత కాలం నడిస్తే ... ఒకాయన చెప్పాడు నాతో 'తెలుగు' వాళ్లిద్దరుంటే మూడు పార్టీలుంటాయని! అని 'ఎట్లాగండీ' అన్నాను. ఇద్దరు తలా ఒక పార్టీ, ఇద్దరూ కలిసి వేరే వాళ్ళమీద మూడో పార్టీ అన్నాడు !

తన్నులాటలు.. కీచులాటలు.. గందరగోళాలు, వీటికి గురికాకుండా మధ్యలో కొన్ని ఆటుపోట్లు వచ్చినా కూడా ఎంతో సమర్థంగా సంఘీభావంతో కోనసీమలో ఎవరూ వేలెత్తి చూపలేనటువంటి వ్యక్తిత్వం గల పాలకవర్గంతో, యాభయ్యేళ్ళు విజయవంతంగా పూర్తి చేసుకోవడం మనందరికీ గర్వకారణం. అందుకు ఈ కళాశాల పాలకవర్గాన్ని, విద్యార్థినీ విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని, పూర్వ విద్యార్థుల్ని మనసారా అభినందిస్తున్నాను.

ఈ జాతి ఏదారిన పోతోంది ? దిశానిర్దేశం చేయాలంటే ఈ జాతికి మార్గదర్శకత్వం కావాలంటే ఈ జాతికి ఏ లక్ష్యాల వైపు మనం వెళ్ళాలి ? ఏ మార్గాల ద్వారా పయనించాలి ? దానిలో మన పాత్ర ఏమిటి? యువతగా మనమేం చెయ్యగలం ? ఆ విషయాన్ని ప్రస్తావించకపోతే పొరపాటవుతుంది. అందునా ఓ సమాజం బతికి బట్టకట్టాలంటే అతి ప్రధానమైనటువంటి రంగం విద్యారంగం. ఈ జాతికేమైనా విముక్తి కావాలంటే, అది ఇక్కడి నుండీ ప్రారంభం కావాలి, ఈ సంస్థల నుంచి ! ఎందుచేతనంటే పేటికాంతర్గత రత్నాలైన ఈ పసిబిడ్డల్ని బయటకి తీసి వాళ్ళలో నిద్రాణంగా ఉన్న ప్రతిభా పాటవాల్ని సానబెట్టి.. దేదీప్యమానంగా ప్రకాశించేలా చేసి, ప్రపంచానికి పనికొచ్చే మణిదీపాల్లో వాళ్ళకి తీర్చిదిద్దేవి విద్యా సంస్థలు. ఇక్కడ మేమంతా కూర్చున్నాం అంటే మా అందరికీ ఈ సమాజం విద్యా గంధాన్నిచ్చింది. మాలో ఎక్కడో ఉన్న ప్రతిభాపాటవాల్ని సానబెట్టి వాటిని మరింత ప్రస్ఫుటించేలా అవకాశాల్నిచ్చింది. కానీ ఇవాళ్టి సమాజంలో ఈ విద్యాసంస్థలలో ఈ విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభా పాటవాలు వికసించడానికి తగిన అవకాశాలు లభిస్తున్నాయా అంటే నిజంగా మనకందరికీ సమాధానాలు తృప్తి కలిగించేలా లేవు. మరి దేశమేమో కోటానుకోట్ల రూపాయలు వెచ్చిస్తోంది. ఒక్క పవిత్ర భారతంలో మాత్రమే అక్షర జ్ఞానం లేని సామాన్యుడు చెమటోడ్చి కష్టించి తన పన్నుల డబ్బుని కాస్తో, కూస్తో డబ్బూ, పరపతీ ఉన్నవాళ్ళ పిల్లల ఉన్నత విద్య కోసం చెల్లిస్తున్నాడు. ఆ పన్నుల డబ్బు నుండి మనం ఇక్కడ పొందుతున్నాం. మరి ఈ సమాజానికి ఆశించే హక్కున్నది ! ఈ జాతి జవ జీవాల్ని కాపాడ్డం కోసం ఈ విద్యా సంస్థలు పనికొస్తున్నాయి. ! ఈ దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాన్ని ఈ ఉన్నత విద్యావ్యవస్థ సూచిస్తోందా ! ఈ సమాజానికి అది గుదిబండ అవుతోందా ! లేక ఎనలేనటువంటి పెట్టుబడవుతోందా ! ఈ ప్రశ్న అడిగే హక్కు ఈ జాతికి ఉన్నది. సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఈ విద్యా వ్యవస్థ మొత్తానికి ఉన్నది.

యువతలో తప్పులేదు. పాపం ! మనంమేం చేస్తే అది వాళ్ళు చేస్తున్నారు. చిన్నప్పుడు పుట్టగానే స్కూల్లో వేసి చదువుకోరా అంటే



Scanned with OKEN Scanner

చదువుకుంటున్నారు. యూనిఫాం వేసుకురా అంటే వేసుకుంటున్నారు. ఆటలు ఆపెయ్యరా అంటే ఆపేస్తున్నారు. బట్టీపట్టరా అంటే పట్టేస్తున్నారు పరీక్షల్లో ర్యాంకులు తెచ్చుకోరా అంటే తెచ్చేసుకుంటున్నారు. ఫలానా కోర్సులో చేరరా అంటే చేరుతున్నారు అంతకంటే వాళ్లేం చెయ్యలేరు ! కానీ ఓ సమాజంగా, విద్యావ్యవస్థలో అధ్యాపక వర్గంగా విద్యావేత్తలుగా నిజంగా మనమంతా ఈ బిడ్డల భవిష్యత్‌కు సోపానాలు వేస్తున్నామా ! లేకపోతే ఓ విషవలయంలో వాళ్ళని నెట్టేసి ఉత్తుత్తి చదువులు.. ఉత్తుత్తి డిగ్రీలు.. ఉత్తుత్తి జీవితం... ఉత్తుత్తి ఉద్యోగాలు, ఇలా ఓ విషవలయంలో నెట్టేస్తున్నామా! మీరనొచ్చు ఏవండీ ! సమస్యలుంటే విద్యే పరిష్కారం అంటారేమిటి ? మీదొక్కటే బాధ్యతా ? 100 కోట్ల మంది దేశాన్ని నాశనం చేస్తుంటే కొద్ది మంది అధ్యాపకులేం చేస్తారు విద్యార్థులేం చేస్తారు అని ?

విద్య అనేది సంక్లిష్టమైన సమస్యల పరిష్కారానికి సులువైన మార్గాన్ని సూచించే విధానం. నిజమైన విద్య అనేది సమాజంలో ప్రజల అవసరాల్ని తీర్చడం కోసం కావాల్సిన వస్తువుల్ని, సేవల్ని ఉత్పత్తి చేసే క్రమంలో ఈ యువతని తయారు చేసేది. సమర్థులైన సంపద సృష్టి కర్తలుగా యువతని తయారు చేసేది. సంపద అంటే డబ్బు కాదు. సంపద అంటే సమాజ అవసరాల్ని తీర్చే వస్తువులు, సేవలు. మరి అది విద్య చేయకపోతే ఇంక ఏమిటి పరిష్కారం ఈ సమాజానికి! సంక్లిష్టమైన సమస్యలకి సులువైన సమాధానాలు చెప్పడమెట్లా ? వాటిని సాధించడమెట్లా ? పరిమితమైన వనరులతో పరిమితమైన శ్రమతో అసాధారణమైన ఫలితాలను ఓ జాతికి సాధించటమెట్లా ? ఇది విద్య మాత్రమే నేర్పేది. ఇది ఆధునిక యుగంలో మాత్రమే మనకందరికీ అందుబాటులో ఉంది. అందుకే పరిష్కారాలు విద్య నుంచి రావాలి. మనకందరికీ దేశంలో ప్రధానమైన సమస్య ఏదీ అంటే బీదరికం ఉంది. దుర్భరమైన దారిద్ర్యం ఉంది. ఈ దేశంలో డబ్బులు లేవు. డబ్బులే ఉన్నట్లయితే, బీదరికమే పోయినట్లయితే ఇక మనకు సమస్యే లేదు. అందరు నాయకులు చెప్పేదదే! ఎన్ని ఎలక్షన్లలో ఎంత మంది గెలిచారో, బీదరికాన్ని ఆధారంగా చేసుకుని ! ఒకటే సమస్య బీదరికం పోతే .. వాళ్ళంతా ఎలా గెలుస్తారో నాకర్థం కాదు పాపం ! కాని ఒక్కసారి లోతుగా ఆలోచించండి ! నిజంగా బీదరికం మన సమస్యా ? లేకపోతే వేరే ఏ మైనా లోతైన కారణం ఉందా ? ఈ దేశంలో ప్రభుత్వాలు ఎంత ఖర్చుపెడుతున్నాయో మీరాలోచించండి !

మీలో చాలా మంది దీన్ని గూర్చి పెద్దగా ఆలోచించకపోవవచ్చు. ఆర్థిక నిపుణులు కూడా పెద్దగా దీన్ని గురించి ఆలోచించరు. లోకసత్తా దీన్ని మళ్ళీ మళ్ళీ దేశవ్యాప్తంగా జనం ముందుకు తీసుకువస్తోంది. అనునిత్యం ఈ దేశంలో శనివారం, ఆదివారం పండుగరోజు సెలవు రోజులతో కలిపి 365 రోజులూ అను నిత్యం ఈ దేశంలో ప్రభుత్వాలు పెట్టే ఖర్చు 1800 కోట్ల రూపాయలు రోజుకి, గంటకి 75 కోట్లరూపాయలు. ఈ డబ్బులే సద్వినియోగం చేసినట్లయితే ఈ జాతి బీదరికాన్ని నిర్మూలించడానికి ఏ పనులు చెయ్యొచ్చు అని! బీదరికం అంటే అవిద్య ! బీదరికం అంటే అనారోగ్యం ! బీదరికం అంటే దుర్భరమైన వేదన అనుభవించడం ! బీదరికం అంటే సామాన్యుడికి హుందాతనం లేకపోవడం. వాస్తవానికి ఇవాళ్టికి కూడా ఈ దేశంలో కనీసం ఏడెనిమిది కోట్ల పసిబిడ్డలు, చిదిమిన పాల్గారు బుగ్గల పసిపాపలు 5-15 ఏళ్ళ ప్రాయం మధ్య తమ చిట్టి చేతుల్తో పొట్ట నింపుకోవడం కోసం నానా కష్టాలు పడుతున్నారు. ఒళ్ళు హూనమయ్యేలా పనిచేస్తున్నారు. కేవలం కొన్ని కులాల్లో కొన్ని కుటుంబాలలో పుట్టిన కారణంగా, కేవలం ఈ సమాజంలో పుట్టిన ప్రతి బిడ్డకీ కనీస అవకాశాలు కల్పించాలన్న దుగ్ధ లేని సమాజంలో పుట్టిన కారణంగా, కోట్లమంది పసిబిడ్డలు ఈ దేశంలో వాళ్ళ శక్తి సామర్థ్యాలు బయట పడకుండా మొగ్గగా ఉండగానే రాలిపోతున్నారు. ఈ దేశ జన్యు సంపదలో చాలా శాతం వృధాగా పోతోంది. వాళ్ళందరికీ అక్షరజ్ఞానం కల్పించాలి అన్నెప్పి అంటే కేవలం డబ్బే సమస్య అనుకుందాం ! ఎందుకుంటే బీదరికం సమస్య అనుకుటున్నాం కాబట్టి ! డబ్బులేక వనరులు లేక ఈ దేశంలో అవిద్య లేదు, బీదరికం లేదు. డబ్బుల్ని తగలెయ్యడం వల్ల, డబ్బుని దోచుకోవడం వల్ల అవిద్య, బీదరికం కొనసాగుతున్నాయి. పాలన పేరుతో ఈ దేశంలో కొనసాగుతోంది రాజ్యాంగ బద్ధమైన దోపిడీ, చట్టబద్ధమైన చౌర్యం ! బీదరికం మన సమస్యకి కారణం కాదా? బీదరికానికి దుష్పరిపాలన కారణం ! సమస్యల వల్ల బీదరికం జన్మించింది కానీ బీదరికం వల్ల సమస్యలు జన్మించలేదు. హేతుబద్ధమైన ఆలోచన విద్యకి మూలం. కార్యాకారణ సంబంధాన్ని ఆలోచించండి. ప్రపంచంలో ఏ దేశంలో చూసినా కూడా, బాగా సంపన్న దేశాలను కున్న దేశాల్లో కూడా, ప్రయివేటీకరణ బ్రహ్మాండంగా జరిగిందనుకున్న దేశాల్లో కూడా విద్యకీ, ఆరోగ్యానికీ సాంఘిక భద్రతకీ జాతీయాదాయంలో పాతిక శాతాన్ని ప్రభుత్వాలు ఖర్చుపెడ్తున్నాయ్, అమెరికాతో సహా, ఎంత డబ్బు ఆ దేశాలు ఖర్చు పెడ్తున్నాయని చెప్పడం లేదు, ఎందుకంటే ఆ దేశాలు సంపన్నదేశాలు. మన కన్నా డబ్బు ఎప్పుడు ఎక్కువే ఉంటుంది. ఉన్న డబ్బులో ఎంత శాతాన్ని ఖర్చుపెడ్తున్నారో చెప్తున్నాను. ఈ దేశం మొత్తంలో విద్యకీ, ఆరోగ్యానికీ సాంఘిక భద్రతకీ మన ప్రభుత్వాలు పెట్టే ఖర్చు కేవలం 5 శాతం ! మళ్ళీ ఐదు శాతం ఎలా తగలెడ్తున్నారో మనకందరికీ తెలుసు. అది వేరే విషయం! వనరులు లేకపోవడం మన సమస్య కాదు. మళ్లీ చెప్తున్నాను. బీదరికం మన దుష్టరిపాలన పర్యవసానం.

ఇరవైరోజుల పాటు ప్రభుత్వం పెట్టే ఖర్చుని కనుక సద్వినియోగం చేస్తే ఈ దేశంలో 20 కోట్ల మందికి విముక్తి లభిస్తుంది. వాళ్ళకి హుందాతనం వస్తుంది. ఆరోగ్యం వస్తుంది. సౌకర్యం వస్తుంది. ఎంత హింస అనుభవిస్తున్నారీ దేశంలో? ఈ దారిద్ర్యానికి కారణం డబ్బు లేకపోవడమా ? డబ్బుల్ని తగలెయ్యడమా ? మీరనొచ్చు, నిజమేనండీ ! డబ్బుందని ఋజువు చేసారు మీరు. మరి డబ్బంతా తగలేస్తున్నారు కదా ! తినేస్తున్నారు కదా? ఎవరు తినేస్తున్నారు రాజకీయంలో ఉన్నవాళ్ళు తినేస్తున్నారు. రాజకీయమంటే మనందరికీ బోల్డంత అలుసు బోల్డంత కోపం. బోల్డంత కసి ! మనమంతా పవిత్రులం కనుక రాజకీయం బయట ఉన్నాం అనుకుంటే చాలా భ్రమ అదంతా ! ఒక్కసారి ఎన్నికలు చూడండి!



Scanned with OKEN Scanner

ఎక్కడికీ వెళ్ళక్కర్లా ఇటీవలనే పంచాయితీ, మున్సిపాలిటీ ఎన్నికలు జరిగినాయి మన రాష్ట్రంలో. అడపాతడపా అసెంబ్లీకో, పార్లమెంటుకో బై ఎలక్షన్స్ వస్తున్నాయి. సరే 99లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరిగినాయి. మన రాష్ట్రంలో కోనసీమ వాసులకి, పశ్చిమగోదావరి జిల్లా వాళ్ళకి చెప్పక్కర్లే. ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడ్తున్నారో ఎన్నికల్లో ! ఈ రాష్ట్రంలో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కోట్లాదిరూపాయలు ఖర్చుపెట్టిన సందర్భాలు ఉన్నాయి. గ్రామ పంచాయితీల పేర్లు చెప్పగలము. మునిసిపాలిటీ, నగరపాలక సంస్థలకి కోట్లరూపాయలు ఖర్చు పెట్టారు, మీ రాజమండ్రితో సహా ! ఇటీవల కర్ణాటకలో ఒక పార్లమెంట్ స్థానానికి మాజీ ప్రధాన మంత్రిగారు ఎన్నికయ్యారక్కడ, ఇరవైకోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు, కనకపురా నియోజకవర్గంలో. మొన్న సైదాపేట కేవలం అసెంబ్లీ నియోజకవర్గం తమిళనాడులో 7,8 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు.

దేశం మొత్తంలో స్థానిక సంస్థల ఎన్నికలను మినహాయించి కేవలం లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్ని మాత్రం లెక్కేస్తే అయిదేళ్ళ కాలంలో ఏడువేల కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి ఈ ఎన్నికలకోసమని చెప్పి. పెట్టుబడి ఏడువేల కోట్ల రూపాయలు, కోటికి పదికోట్లరూపాయల చొప్పున, వచ్చే ఐదేళ్ళలో 70,000 కోట్ల రూపాయలు ఆదాయం రావాలి. అయితే 5,000మంది శాసనసభ్యులు,పార్లమెంటు సభ్యులూ ఉంటే కోటి మంది ఈ డబ్బును వసూలు చేస్తున్నారు. అన్ని చోట్లా ప్రతి చిన్న పనికీ, పెద్ద పనికీ తలా ఒక్కళ్ళు రాజకీయనాయకుల దగ్గర ఉండే డబ్బులో ఒక్క శాతం నా దగ్గర ఉండాలనుకుంటే ఇరవైరెట్ల వసూలు చేయాల్సివస్తుంది. అంటే 70,000 కోట్లు రాజకీయాల్లోకి పోవాలంటే ఐదేళ్ళలో వాళ్ళు ఏడులక్షల కోట్లు వసూలు చెయ్యాలి. ఎన్నికల భాగోతంలో మనం పెడ్తున్న అక్రమ ఖర్చు నుంచి వందల రెట్లు అవినీతి ఈ దేశంలో విశ్వరూపాన్ని వహించింది. మూలాన్ని ఛేదించకుండా ఆ కొమ్మల్ని ఎంత ఛేదించినా మళ్ళీ మొలుస్తూనే ఉంటాయి, బ్రహ్మాండంగా. ఇది విషవృక్షం !

ఈ దేశంలో దాదాపు పదివేల ఆధునిక జమిందారులు 75% నియోజక వర్గాన్ని శాసిస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, ఎప్పుడు ఎన్నికలు జరిగినా 75% ఈ స్థానాలన్నీ కూడా కేవలసం ఈ 10,000 కుటుంబాల గుప్పిట్లో ఉన్నాయి. దీన్ని ఛేదించే శక్తి ఈ వ్యవస్థలో ఎవ్వరికీ లేదు. అవినీతిని అరికట్టే శక్తి ఎవ్వరికీ ఈ వ్యవస్థలో లేదు. ఎంత గొప్పవాళ్ళొచ్చినా అవినీతిని అరికట్టాలని చెప్పి ఎంతమంది మహనీయులొచ్చారు. లోక్‌నాయక్ జె.పి.వచ్చారు. ఆనాటి జనతాపార్టీ 77లో మార్చి 21న ఒక గాంధేయ విప్లవం తీసుకొచ్చాడని చెప్పి మాలాంటి యువతంతా కూడా కంటి వెంట ఆనంద బాష్పాలతో వీధుల వెంట వెర్రిగా నాట్యమాడాం! ఈ దేశానికి విముక్తి లభించిందని చెప్పి సంతోషించాం ! గర్వపడ్డాం ! కాని ఏం జరిగిందో మనం చూశాం. ఈ వ్యవస్థలో మరో రకంగా ఉండే అవకాశం లేదు. నిజాయితీకి అధికారానికి మధ్య సంబంధం ఈ దేశంలో తెగిపోయింది. అయితే అధికారం కోరుకో. లేకపోతే నిజాయితీ కోరుకో. రెండూ మాత్రం కోరుకోబోకు. అది సాధ్యం కాదు ఈ దేశంలో ! నిజాయితీగా రాజ్యవ్యవస్థ మనుగడ సాగాలీ అంటే మౌలికమైన మార్పులు ఎన్నికల్లో తీసుకురావాలి. ఈ వేళ ఓమహాత్మ గాంధీయో, ఓ బాబాసాహెబ్ అంబేద్కరో మీ కోసమీమకే వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తాం జాతిసేవ కోసం పరితపిస్తున్నాం అనుకుంటే ... వాళ్ళు నిజాయితీగానే పోటీ చేస్తారు కాబట్టి వాళ్ళు కనుక పోటీ చేసినట్లయితే ఓడిపోవడం ఖాయం ! మరి మీరనొచ్చు, జనం చెడిపోయారు కనుక ఇట్లా ఉందా అని ? జనం చెడిపోలేదు. ఇదే జనం ఇదే దేశంలో రామభద్ర రాజుగారిని గెలిపించారు. ఎంతో మంది స్వతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వాళ్ళకి మొదటి 2,3 ఎన్నికల్లో డబ్బు పైసా ఆశించకుండా కాంగ్రెస్ పేరుతో ఎవరొచ్చినా గెలిపించారు. 71లో ఇందిరమ్మొచ్చి బీదరికాన్ని నేను కూలగొడతాను, 'గరీబీ హటావో' అంటే ఆమెని బ్రహ్మాండంగా గెలిపించారు. మహ నాయకులంతా కాదన్నా కూడా ఆవిడెవరిని చెపితే వాళ్ళకి ఓట్లేసారు. 77లో జె.పి. వచ్చి 'ఇందిరా హటావో' అన్నెప్పుడంటే ఎమర్జెన్సీ వేడిలో ఢిల్లీ నగరానికి చుట్టుపక్కల వెయ్యి కిలోమీటర్ల పరిధిలో కాంగ్రెస్‌ను ప్రతి చోటా ఓడగొట్టారు ఆవిడతో సహా, ఆవిడ కొడుకుతో సహా! 83లో ఎన్టీ రామారావొచ్చి కాంగ్రెస్ హటావో అంటే యిదే జనం వేలమంది పిచ్చి జనంలాగ ఉన్మాదంతో పరిగెట్టి ఓట్లేసి ఎవర్ని పడితే వాళ్ళని గెలిపించారు.

ఎన్నిసార్లు ... ఎన్ని చోట్ల మళ్ళీ మళ్లీ మళ్ళీ ప్రజలిలా చేసారు. ఇన్నాళ్ళ అనుభవంతో జనానికి ఒక్క విషయం అర్థమైంది. ఈ దేశంలో ఎన్నికల్లో ఎవరు గెల్చినా కూడా నిరంతరం ఓడిపోయే జాతి ఒకటుంది. అదే భారత జాతి ! నిరంతరం నష్టపోయేవాళ్లు ఈదేశ ప్రజలు అని జనానికి అర్థమయి పోయింది. కాబట్టి తెలివి తెచ్చుకుని యిప్పుడొక ఆలోచన చేస్తున్నారు. చచ్చినవాడికి వచ్చిందే కట్నం అని ! కాబట్టి వీలున్నంత మనం తిందాం ! ఎలాగూ ఎన్నికల్లో ఎవరొచ్చినా ఒకటే, మనకి ఒరిగేదేం లేదు. అయిదొందల రూపాయిలిస్తే అదే ! తగలేస్తే అదే! రేపటి సంగతి రేపు చూసుకోవచ్చు రేపెట్లాగో లేదుగా మనకి ! వాళ్ళ తప్పుకాదు. ఓటుకి, ఈ దేశంలో మంచి చెడులకి మధ్య సంబంధమే తెగ్గట్టేశాం !

సామాన్య ప్రజలకే లేని ఓటుకీ వాళ్ళకి జరిగే మంచి చెడులకీ సంబంధం తెగిపోయేసరికి ఓటుదారి ఓటే దేశం దారి దేశమే ! డబ్బు తీసుకుని ఓటేస్తారు. దాన్ని ఛేదించాలని చెప్పి అంటే వేసే ఓటుకీ, వాళ్ళకి జరిగే మంచి చెడులకీ మధ్య సంబంధాన్ని మళ్ళీ బలపర్చాలి. అది జరగాలంటే అధికార వికేంద్రీకరణ కావాలి. రాజుగారు చెప్పిన గ్రామ స్వరాజ్యం కావాలి. ప్రతి సమస్యకీ ఈ దేశంలో నిర్దిష్టమైన ఆచరణసాధ్యమైన సులభమైన అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాలున్నాయి. మన సమస్యలేవీ పరిష్కారానికి అతీతం కావు. మనమెంత సేపూ సమస్యల్ని ఏకరువు పెడ్తున్నాం కానీ పరిష్కారాల్ని అన్వేషించడం లేదు. ఎంచేతనంటే నిజమైన విద్య ఈ జాతికి అందడం లేదు. విద్య నుంచి పరిష్కారాలు కావాలి. వీరి విద్య పరిస్థితి ఏమిటి ! ఏ విద్య అయితే సమాజంలో సమస్యల పరిష్కారాలు చూపెట్టాలో ఆ విద్య ఈసమాజంలో సమస్య అయి కూర్చున్నది.

ఈ దేశంలో ఎక్కడ చూసినా సమస్యలు కోటానుకోట్ల మనుషులు



Scanned with OKEN Scanner

ఎక్కడ చూసినా ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారు. ఇదే దేశంలో లక్షలాది మంది విద్యార్థులు యూనివర్సిటీలో డిగ్రీలు పుచ్చుకొని ఇలాంటి కళాశాలల్లో చదువుకుని దేశం మీద పడి ఉద్యోగం ఉద్యోగం అని అడుగుతున్నారు. ఏ పని చెప్పినా చేస్తాం మేం చదువుకున్నాం, ఫస్ట్‌క్లాస్ తెచ్చుకున్నాం అంటున్నారు. కానీ ఎంత మంది ఉన్నా కూడా మహాసముద్రంలో నీళ్ళున్నట్లు. ఇంత మంది సిద్ధపడ్తున్నప్పటికీ కూడా పనిచేసే చేవగలవాళ్ళు ఈ దేశంలో సమస్యలకీ పరిష్కారాలు చూపెట్టగలవాళ్ళు, సాధించగల వాళ్ళు చాలా తక్కువ మంది మాత్రమే ఉన్నారు. ఎక్కడో సమాజంలో ఉన్నా సమస్యలకీ, విద్యకీ ఉన్న సంబంధం తెగిపోయింది. ఈ మాటలు ఊరికే రావడం లేదు. నానోటినుండి ఎంతో ఆలోచనతో మరెంతో ఆవేదనతో వస్తున్నాయి.

ఒక్కసారి ఆత్మావలోకనం చేసుకోండి దయచేసి. లక్షల మంది విద్యార్థులు బి.ఎ.లు, బి.ఎస్.సి.లు, చేసి ఎమ్.ఎ.లు, ఎమ్.కాం.లు చదువుకున్న తర్వాత బి.ఇడి.లు ఎమ్.ఇడి.లు చేసి అధ్యాపకులు అవుదామనుకుంటున్నారు. ఎక్కడకీ వెళ్ళక్కర్లా ! ఎంతమందికి మీ పిల్లలకి 7వ తరగతి, 8వ తరగతి పిల్లలో పాఠాలు చెప్పగల శక్తి వాళ్ళలో ఉందో బేరీజు వేసుకోండి. డిగ్రీలున్నాయి. మార్కులున్నాయి. కానీ పనికొచ్చేవికాదు. వాళ్ళు నేర్చిన చదువేమిటో ఈ దేశ సమస్యలేమిటో దానికి సేవలందించే శక్తేమిటో మూడింటికీ మధ్య ఏ మాత్రం సంబంధం లేకుండా పోయింది.

కనీసం 10,15 వేల మంది పట్టభద్రుల్ని, స్నాతకోత్తర పట్టభద్రుల్ని పి.హెచ్.డిలు చేసిన వారిని గత 20 ఏళ్ళుగా పరిశీలించాను. నూటికి 95% మంది వారు చదివిన అంశంలో నేర్చుకున్నామనుకున్న అంశంలో కనీస పరిజ్ఞానం కరువైపోయింది. ఈ దేశంలో మిడిమిడి పరిజ్ఞానం తప్ప, బట్టీపడ్డడం తప్ప ముక్కుపెట్టి పరీక్షల్లో చెప్పడం తప్ప పనికొచ్చేటటువంటి సారాన్నీ, సమస్యల పరిష్కారానికి జ్ఞానాన్నీ వినియోగించే శక్తినీ వాళ్ళకి ఈ విద్యావ్యవస్థ అందించడం లేదు. ఇది బిడ్డల తప్పకాదు. తల్లిదండ్రుల తప్పు కూడా కాదు. ఎందుకంటే ఈ సమాజంలో విద్యకిచ్చిన విలువ అతికొద్ది బీద సమాజాలు ఇస్తాయి. విద్యావంతుడికీ, పండితుడికీ ఈదేశంలో ఉన్న గౌరవం అపారమైనటువంటిది. విద్యకోసం, బిడ్డలు బాగుపడతారని చెప్పి తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుని వేలు ఖర్చుపెడ్తున్నారు. ఇవాళ ఎవరూ కూడా ఉచితంగా కావాలని అనుకోవడం లేదు. పాపం. మీ యింట్లో పనిమనుషులుగా చేసేవాళ్ళు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేరిస్తే విద్య రాదేమోనని నెలకు 100 రూపాయలు పెట్టి కాన్వెంట్ స్కూల్లో చేర్చడానికి సిద్ధపడ్తున్నారు. పాపం ! వాళ్ళకి అక్షరజ్ఞానం లేకపోయినా సరే ! సమాజంలో తప్పులేదు. బిడ్డల తప్పులేదు. అమాయకులు మనం చెప్పింది వింటున్నారు. చచ్చేట్టు చదువుతున్నారు. పరీక్షలు ముక్కున పెట్టి రాస్తున్నాం కానీ ఎలాంటి పరీక్షలివి. నిరుడు ప్రశ్నాపత్రాల్ని పక్కనపెట్టేయ్! ఆ ప్రశ్నలు మళ్ళీ చస్తే ఎవడు ఇవ్వడు. అంతకుముందు మూడేళ్ళ పరీక్షల్లో ప్రశ్నలు బాగా బట్టీ పట్టేయ్. ఖచ్చితంగా అవే వస్తాయి. వాటిలో సగం రాస్తే నూటికి డెభై ్ళ మార్కులొస్తాయి. ఫస్ట్‌క్లాస్ వచ్చేస్తుంది. ఇదీ మన విద్య ! ఇవీ మన పరీక్షలు. ఉన్నత విద్య నుంచి సమాజానికి పరిష్కారాలు రావాలంటే ముందు ఉన్నత విద్య స్వయంగా ప్రక్షాళనకు ఉపక్రమించాలి.

విశ్వజనీనమైన విద్య రావాలంటే భావాల మధ్య సాంకర్యం రావాలి. క్రాస్ ఫెర్టిలైజేషన్ ఆఫ్ ఐడియాస్ కావాలి. అక్కడి వాళ్ళు ఇక్కడుండాలి. మనవాళ్ళు మన ప్రాంతం వాళ్ళు, మన కాలేజీవాళ్ళు మన యూనివర్సిటీవాళ్ళు, మన కులం వాళ్ళు, మన రంగువాళ్ళు అనుకుంటే మన బిడ్డలుఎదగరు ఇక్కడి ఇక్కడే రిసెర్చి చేస్తాడు. ఇక్కడే లెక్చరర్ అవుతాడు. ఇక్కడే రీడర్. ఇక్కడే హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్, ఇక్కడే వైస్ చాన్స్‌లర్. ఇక్కడే పుట్టాలి. ఇక్కడే చావాలి. ఈ కులం వాడే కావాలి. ఇంకేం లేదు. కూపస్థ మండూకాల్ని పెట్టి విశ్వ విద్యాలయాల్ని నాశనం చేస్తున్నారు. దీనికి డబ్బు పైసా అక్కరలేదే ! ప్రపంచంలో పేరెన్నికగన్న విద్యావ్యవస్థల్లో ఎక్కడా కూడా కూపస్థ మండూకాల్ని ప్రోత్సహించడం లేదే! ప్రపంచమంటే ఏంటో తెలీక పుస్తకాల బట్టీ తప్ప పరిజ్ఞానం లేక వీళ్ళు పిల్లలకి నేర్పించేదేమిటి?

ఇక్కడ బట్టీ పట్టడానికి తప్ప విషయపరిజ్ఞానానికి పరీక్షలేదు. అసలు విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించడమే తప్పు. మనక్కావలసింది ఉన్నత స్థాయిలో విషయ పరిజ్ఞానాన్ని ఎలా సమస్యల పరిష్కారానికి వినియోగిస్తావు అనేదే పైసా ఖర్చు పెట్టకుండా ప్రస్తుతం పెడుతున్న ఖర్చుతోనే కొంచెం కనుక బుద్ధిని ఉపయోగించి మస్తిష్కానికి పట్టిన మకిలిని తొలగించినట్టయితే ఉన్నత విద్యలో చాలా ప్రక్షాళన సాధించవచ్చు. అయితే ఒక్కసారి మనం కళ్ళు తెరవాలి. ఆత్మవంచన మానాలి. మన బిడ్డల భవిష్యత్ పట్ల నిజమైన మమకారం ఉండాలి. మన బిడ్డల భవిష్యత్ పట్ల నిజమైన మమకారం ఉండాలి. వ్యక్తిహితం, జాతి భవితవ్యం రెండూ పెనగూడి ఉన్నాయన్న విషయాన్ని అర్థం చేసుకోవాలి.

మొదటితరంలో స్వాతంత్ర్యం వచ్చాక కొంతమేరకు ఈ సమాజం లో ఉన్నత విద్యని సమాజంలో సమస్యల పరిష్కారానికి వినియోగంచే ప్రయత్నం చేసాం. ఎందరో ఆలోచనాపరులు, అన్నిరంగాల్లో ఈదేశానికి దక్కారు. గత పాతికేళ్ళుగా ఒక్కసారి గుండెమీద చేయి వేసుకుని పరిశీలించండి. విద్యా సంస్థల్లో ఏమవుతుందో? రాశి పెరుగుతోంది. కష్టం ఎక్కువ పడుతున్నారు. ర్యాంకులు ఎక్కువ తెచ్చుకుంటున్నారు. బుర్రమాత్రం వికసించడం లేదు. సమాజానికి మాత్రం పనికిరావడం లేదు. భావ ప్రకటన కానీ, హేతుబద్ధమైన ఆలోచన కానీ సమస్యలకు పరిష్కారం అన్వేషించే శక్తి గానీ మూడు కూడా కొరవడ్డాయి. ప్రపంచంలో ఎవరూ కూడా మీ డిగ్రీలు చూసి ఉద్యోగం ఇవ్వడం లేదు.

ఈ పాటికే మీ కర్థమయిపోయి ఉంటుంది. మీరు పనికొస్తారనుకుంటే మీకెవరైనా ఉద్యోగమిస్తారు. లేదంటే లేదు. మీకిష్టం ఉన్నా లేకపోయినా ఈ వేళ డిగ్రీలు చూసి ఉద్యోగాలిచ్చే రోజులు పోయినయ్! ప్రభుత్వాలు మాత్రమే ఆపని చేసేవి. ఇంక ఉన్నవాళ్ళు మాత్రం అందులో తిష్ఠ వేసుక్కూచున్నారు, రెండో క్లాసు కంపార్టుమెంటులాగ కొత్తవాళ్ళకి ఛాన్సులేదు. పాత వాళ్ళు బయటకు పోయినా ఛాన్సులేదు. డబ్బంతా దివాలా



Scanned with OKEN Scanner

తీసి పారేశారు. ప్రభుత్వం తప్ప యింకెవ్వరూ పని చేయకుండా జీతాలిచ్చే మనుషులు లేరు. మిగతావాళ్ళంతా కూడా పని చెయ్యాల్సిందే, సంపద సృష్టించాల్సిందే, సామర్థ్యం చూపాల్సిందే, మేధస్సు వికసించాల్సిందే. కాబట్టి ఎవరిపట్లా దయాదాక్షిణ్యాలతో కాదు. మనం బాగుపడాలి. సమాజం బాగుపడాలి అంటే సమాజ అవసరాల కోసం విద్య ఉపయోగపడాలి. ఈ దేశంలో సంపద సృష్టికి మన నైపుణ్యం వినియోగించాలి. వేరే మార్గం లేదు. అది విద్యార్థినీ, విద్యార్థులకీ అర్థం అయింది. గత దశాబ్దంగా ఈ దేశంలో ఈ కాలేజీ పిల్లలెవరూ కూడా పాపం ప్రభుత్వోద్యోగాలు వస్తాయని వెర్రిచూపులు చూట్టంలేదు. సిద్ధపడుతున్నారు. ఏదో ఒక ఉద్యోగం చేస్తామంటున్నారు. కానీ దేనికీ పనికిరాని వాజెమ్మల్ని అధిక సంఖ్యాకుల్ని మనం తయారు చేసాం ఈ దేశంలో. అన్ని రంగాల్లో కావాలి. చరిత్రలో కావాలి ! విజ్ఞానశాస్త్రంలో కావాలి ! సాహిత్యంలో కావాలి ! సామాజిక శాస్త్రాల్లో కావాలి ! అన్నిట్లో కావాలి. విద్య అంటే ఇంజనీరింగో, మెడిసనో కాదు. అందరూ డాక్టర్లు ఇంజనీర్లు అయితే అడుక్కుతిని పోతాం. ఎన్నోసార్లు నేను చెప్తూ ఉంటాను. ఓ కలక్టర్ కంటే మన యింట్లో బాత్రూం కనుక బ్లాక్ అయితే దాన్ని శుభ్రం చేసే ప్లంబర్ చాలా ముఖ్యం అని చెప్తాను. కలక్టర్ లేకపోతే నష్టమేం లేదు. ప్లంబర్ లేకపోతే ముక్కు మూసుకు పోతుంది. ఎన్నో అవసరాలున్నాయి సమాజానికి వెర్రితనంతో, ముఖ్యంగా ఆంధ్రులకి అలవాటైన ఈ వెర్రితనంతో చేపల చెరువులు ఒకడు పెడితే అందరూ అవే పెట్టాలి. గ్రానైట్ ఒకడు పెడితే అందరూ పెట్టాలి. ఎమ్.సెట్ కి ఒకరు వెళ్తే అందరూ దానికే వెళ్ళాలి. వెర్రితనంతో యిది తప్ప యింకేదీ లేదనుకునే మూర్ఖత్వం ఉంది. అది కాదు కావాల్సింది. పనికొచ్చే పరిజ్ఞానం ఉంటే, ప్రపంచంలో సమస్త పరిజ్ఞానాన్ని వినియోగించే మేధా సంపత్తి ఉంటే, ఏం చదువుకున్నా సరే దేశానికి అవసరమైన వాళ్ళు కోకొల్లలుగా ఉన్నారు. ఈ దేశంలో ఎప్పుడూ ఊహించనంత అద్భుతమైన స్థితిలో ఈ వేళ మనమున్నాం ! అదృష్టవంతులం. యాభయేళ్ళ కంటే, పాతికేళ్ళ కంటే పదేళ్ళ కంటే, ఐదేళ్ళ కంటే నిన్నటి కంటే ఈ వేళ అద్భుతమైన రోజు. అద్భుతమైన దేశం ఇది. సమస్యలున్నా దేశం బాగుపడుతుంది. కానీ మనకున్న అవకాశాలతో పోలిస్తే, మన అవసరాలతో పోలిస్తే, మనం చేయగలిగిన వాటితో పోలిస్తే మనం చేస్తోంది చాలా తక్కువన్న బాధ ఉంది కానీ నిన్నటితోపోలిస్తే ఇవ్వాళ తక్కువ కాదు. ఈ సమస్యల పరిష్కారం మన ఉపాధి రెండూ ముడి పడి ఉన్నాయి. ఈ సమస్యలకి పరిష్కారాలున్నాయి. ఈ బీదరికం, అవినీతి దేశంలో ఉండనక్కరలేదు. అధికార కేంద్రీకరణ ఉండనక్కరలేదు. దుర్మార్గపు సమాజం ఉండక్కరలేదు. అన్నిటికీ నిర్దిష్టమైన ఆచరణ సాధ్యమైన సులభసాధ్యమైన, అంగీకారయోగ్యమైన పరిష్కారాలు ఉన్నాయి. కళ్ళు తెరిచి మస్తిష్కం మకిలి తొలగించాలి. రవీంద్రనాథ్ టాగూర్ చెప్పాడు. Where clear stream of reason Has not last its way into the dreary desert sand of dead habit.

